తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

RNI NO.APTEL / 2013 /50370

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 08.01.2024 | సంపుటి : 10 సంచిక : 179 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ — Simultaneously Published from Hyderabad & Karimnagar — ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



ప్రకటనల కోసం సంప్రదించండి 9848328698







# ఉజ్వల భవిష్యత్తుకు కట్టుబడి ఉన్నాం



## నేడు సచివాలయంలో ఆరుగ్యారెంటీలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

పలు కీలక అంశాలపైనా మంత్రి వర్గ భేటిలో చర్చించే అవకాశం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులు పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో నేడు తెలంగాణ క్యాబినెట్ భేటీ కానున్నది. ముఖ్యంగా నెల రోజుల కాంగ్రెస్ పరిపాలన, ఆరు గ్యారంటీల అమలుపై ఈ సమావేశంలో చర్చ జరుగనుంది. అదేవిధంగా పలు కీలక అంశాలు కూడా ఈ భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, మల్లు భట్టివిక్రమార్క ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత తొలి నెల రోజుల పాలన పూర్తయ్యింది. ఈ నెల రోజుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్ సర్కారు రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని ఆరోపిస్తున్నది. ఈ ఆరోపణలను బీఆర్‌ఎస్ తిప్పికొట్టింది. ఆరు గ్యారంటీల అమలు నుంచి తప్పించుకునేందుకే కాంగ్రెస్ ఈ కుటిల ఆరోపణలు చేస్తోందని మండిపడింది.

### ప్రజాపాలనకు ప్రత్యేక వెబ్‌సైట్

**నేడు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్(జనంసాక్షి):డిసెంబర్ 26 నుంచి ఈ నెల 6 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు వివిధశాఖలకు చెందిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, నోడల్ అధికారులు,

మిగతా 2లో..



### ఈ ప్రయాణం ఓ కొత్త అనుభూతి

**నెలరోజుల పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో నెల రోజుల కాంగ్రెస్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ప్రజల ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన ఈ ప్రస్థానం తనకు తృప్తినిచ్చిందని పేర్కొన్నారు. "సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తూ.. సేవకులమే తప్ప పాలకులం కాదన్న మాటను నిలబెట్టుకుంటూ.. పాలనను ప్రజలకు చేరువ చేస్తూ.. అన్నగా నేనున్నానని హామీ

మిగతా 2లో..

# భాజపా,బీఆర్‌ఎస్ చీకటి ఒప్పందం

## కాళేశ్వరంపై చర్యలెందుకు తీసుకోలేదు?:ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

### రాష్ట్రంలో సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని వెల్లడి

ఖమ్మం(జనంసాక్షి): కాళేశ్వరం.. భారాసకు ఏటీఎంగా మారిందని విమర్శించిన భాజపా.. చర్యలు ఎందుకు తీసుకోలేదని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ప్రశ్నించారు.భారాస, భాజపా మధ్య ఒప్పందం ఇంకా ఉందని, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిగితే ఫలితం ఉండదని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్న ఆయన వివిధ అంశాలపై మీడియాతో మాట్లాడారు. 'నియంతృత్వ పాలకుల మీదే తిరుగుబాటు ఉంటుంది. మాది ప్రజాస్వామ్య పాలన..మాపై తిరుగుబాటు ఉండదు. ఇప్పుడే ప్రజలు, అధికారులు స్వాతంత్ర్యం వచ్చినట్లు భావిస్తున్నారు. ఈ ప్రభుత్వం పూర్తిగా ప్రజలకే జవాబుదారీగా ఉంటుంది. ఎవరిపైనా ఒత్తిడి లేని పాలన కొనసాగిస్తాం"అని భట్టి తెలిపారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ యూనివర్సిటీలను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ప్రపంచీకరణకు అనుగుణంగా వర్సిటీలో కోర్సులు పెడతామని వివరించారు. సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం:



భట్టి తెలంగాణ ప్రజల కలలను నిజం చేయడంతో పాటు వారికిచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తామని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని.. అప్పుల ఊబి

మిగతా 10లో..

# కేసీఆర్‌కు నరసింహన్ దంపతుల పరామర్శ



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావును రాష్ట్ర మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న నరసింహన్ దంపతులకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్‌ను పరామర్శించిన నరసింహన్ దంపతులు.. ఆ తర్వాత బీఆర్‌ఎస్ అధినేత కుటుంబంతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్

మిగతా 10లో..

# ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

## మహబూబ్‌నగర్, చేవెళ్ల స్థానాల బాధ్యతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి

## డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కకు హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాలు

హైదరాబాద్(జనంసాక్షి): సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం చర్యలు వేగవంతం చేసింది. 28 రాష్ట్రాల్లోని ఎంపీ స్థానాలకు సమన్వయకర్తలను నియమించింది .తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల బాధ్యతలను పలువురు మంత్రులు, ముఖ్యనేతలకు అప్పగించింది. మహబూబ్‌నగర్, చేవెళ్ల స్థానాల బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇచ్చింది. హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాలను ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సమన్వయం చేయనున్నారు. మిగతా స్థానాల సమన్వయకర్తల వివరాలను పరిశీలిస్తే.. మల్కాజ్‌గిరి - తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం, మహబూబాబాద్ - పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వరంగల్- కొండా సురేఖ ఆదిలాబాద్ - సీతక్క నల్గొండ - ఉత్తమ్‌కు



మార్‌రెడ్డి, భువనగిరి - కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాగర్ కర్నూల్ - జూపల్లి కృష్ణారావు మెదక్ - దామోదర రాజ నర్సింహ నిజామాబాద్ - జీవన్‌రెడ్డి జహీరాబాద్ - సుదర్శన్‌రెడ్డి పెద్దపల్లి - శ్రీధర్‌బాబు, కరీంనగర్ - పొన్నం ప్రభాకర్‌లు నియామకమయ్యారు.



# అభ్యర్థులను మార్చి ఉంటే గెలిచేవాళ్లం

## లోక్‌సభలో ఆ తప్పులు జరగనివ్వం: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసిన వాళ్లు ఇప్పుడు పునరాలోచనలో పడ్డారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జహీరాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశం జరిగింది. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు."అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట ఒకవంతు సీట్లు గెలిచాం. అప్పులు చూపించి హామీల నుంచి తప్పించుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. నెల రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అప్రతిష్ఠ మూటగట్టుకుంది.

మిగతా 10లో..

# 'పాలేరు'పై మంత్రి ఉత్తమ్ సమీక్ష

## సీతారామ ప్రాజెక్టు పెండింగ్ పనులను చేపట్టాలి • ఉత్తమ్‌ను కోరిన తుమ్మల



హైదరాబాద్(జనంసాక్షి): నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.ప్రధానంగా పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి విడుదలపై సమీక్షించారు. సీతారామ ప్రాజెక్టు పెండింగ్ పనులను చేపట్టాలని మంత్రి ఉత్తమ్‌ను తుమ్మల కోరారు.కాగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నెల రోజుల పాలనపై మంత్రి ఉత్తమ్ సంతృప్తి వ్యక్తం చేశారు. పారదర్శకత, జవాబుదా రీతనం, సమంర్థవంతమైన పాలనకు ప్రభుత్వ నిబద్ధత ఇదే నిదర్శనమన్నారు. ప్రజలతో బలమైన అను బంధాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పౌరుల సమస్యలను పరిష్కరించేందుకు మంత్రులు, అధికారులు నిరంతరం అందుబాటులో ఉన్నారన్నారు. ప్ర జా పాలన ఎలా ఉండాలో ఒక నెల లోనే తాము ప్రదర్శించామన్నారు. తెలంగాణ ప్రజలు కొత్త స్వాతంత్ర్య భావాన్ని గ్రహిస్తున్నారన్నారు. గత నెల రోజులుగా నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల పనితీరును అంచనా వేసేందుకు పలు సమీక్షా సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.

మిగతా 2లో..

# నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం



లారీని ఢీ కొట్టిన తెలంగాణ ఆర్టీసీ బస్సు..

ఇద్దరి మృతి

గుడ్లూరు(జనంసాక్షి): తెలంగాణకు చెందిన ఆర్టీసీ బస్సు లారీని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టడంతో ఇద్దరు మృతి చెందారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం మోచర్ల వద్ద ఈ ప్రమాదం జరిగింది.ఘటనలో బస్సు ముందు భాగం

మిగతా 10లో..

# జార్ఖండ్ సీఎంకు ఏడోసారి ఈడీ నోటీసులు



భువనేశ్వర్(జనంసాక్షి): జార్ఖండ్ సీఎం హేమంత్ సోరేన్‌కు వరుసగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్( ఈడీ) నోటీసులు పంపడంపై ఆయన సోదరి అంజలి సోరేన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.తన సోదరుడు ఎస్టీ అయినందునే కేంద్ర ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు. ఆదివారం ఈ విషయమై భువనేశ్వర్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు.'ద్రౌపది ముర్మును రాష్ట్రపతి చేసి ట్రైబల్స్‌ను

మిగతా 2లో..

# ప్రధానినే విమర్శిస్తారా!

**మాల్దీవుల ముగ్గురు మంత్రులపై వేటు**

న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రధాని నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముగ్గురు మంత్రులను మాల్దీవుల ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మాల్దీవుల యువత సాధికారత డిప్యూటీ మంత్రి మరియం షియునా,మంత్రులు మల్షా షరీఫ్, మహ్జూం మజీద్ ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. ఈ ఉదంతాన్ని మాల్దీవుల ప్రభుత్వ దృష్టికి భారత్ తీసుకువచ్చింది. ప్రధాని మోదీని ఉద్దేశించి మాల్దీవుల మంత్రులు



చేసిన వ్యాఖ్యలను మాల్దీవుల ప్రభుత్వం ఖండించింది. వారి వ్యాఖ్యలతో ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం

మిగతా 2లో..

# ఢిల్లీలో గజగజ

**దేశరాజధానిని వణికిస్తున్న చలి**

**స్కూళ్లకు ఐదురోజులపాటు సెలవులు**



న్యూఢిల్లీ (జనంసాక్షి): ఉత్తరాదిన ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీని చలిగాలులు వణికిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జనం ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్న పరిస్థితి. ఇక చల్లటి వాతావరణం కారణంగా నర్సరీ నుంచి 5వ తరగతి వరకూ రానున్న అయిదురోజులు స్కూల్స్‌ను

మిగతా 10లో..

# ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరి

## రాత్రికి రాత్రే డ్రోన్‌లు, క్షిపణులతో విరుచుకుపడిన రష్యా

కీవ్(జనంసాక్షి): రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండేళ్లవుతున్నా పరిస్థితులు సద్దుమణగడం లేదు. కొన్నాళ్లపాటు స్తబ్దుగా ఉన్న రష్యా.. ఇటీవల కాలంలో మళ్లీ దాడులను తీవ్రం చేసింది. శనివారం రాత్రే 28 డ్రోన్‌లు, మూడు క్రూజ్ క్షిపణులతో విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. అందులో 21 డ్రోన్లను విజయవంతంగా కూల్చేసినట్లు ఆ దేశ వైమానిక దళం అధికారిక టెలిగ్రామ్ ఛానల్‌లో పోస్టు చేసింది. క్రూజ్ క్షిపణుల గురించి ప్రస్తావించలేదు. రష్యా ప్రధానంగా తూర్పు, దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపింది. "శత్రువులు దాడి వ్యూహాన్ని మార్చారు. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్, నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు" అని ఉక్రెయిన్ వైమానిక



దళ అధికార ప్రతినిధి యురీ ఇహ్నాట్ తెలిపారు. శత్రు డ్రోన్లను చిన్నపాటి ఆయుధాలతోనే కీవ్ సేనలు ధ్వంసం చేశాయని.. ఎయిర్ డిఫెన్స్ క్షిపణులను ఆదా చేశాయని ఆయన పేర్కొన్నారు. రష్యా తాజా దాడుల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని కీవ్ తెలిపింది. ఉక్రెయిన్ వ్యాఖ్యలపై రష్యా ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇటీవల కాలంలో రష్యా దాదాపు 300 క్షిపణులు, 200కి పైగా డ్రోన్లను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి, 2022 నుంచి రష్యా-ఉక్రెయిన్

మిగతా 2లో..

# ఘర్షణల మధ్యే బంగ్లాదేశ్‌లో ముగిసిన పోలింగ్

**భారత్‌కు ప్రధాని హసీనా ధన్యవాదాలు**

ఢాకా(జనంసాక్షి): ఘర్షణల మధ్యే బంగ్లాదేశ్‌లో 12వ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓటింగ్.. సాయంత్రం 4 గంటలకు పరిసమాప్తమైంది.మధ్యాహ్నం 3 గంటల సమయానికి దేశవ్యాప్తంగా కేవలం 27.15 పోలింగ్ శాతం నమోదైంది. ఖుల్నా డివిజన్‌లో అత్యధికంగా 32 శాతం, సిల్హట్‌లో అత్యల్పంగా 22 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. అవకతవకల నేపథ్యంలో ఏడు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్‌ను తాత్కాలికంగా నిలిపేశారు. మూడు కేంద్రాల్లో మొత్తానికే రద్దు చేశారు.ప్రధాన విపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఈ ఎన్నికలను బహిష్కరించిన విషయం తెలిసిందే. పోలింగ్ రోజు ఘర్షణలు, కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నాయి. ఛత్తోగ్రామ్ స్థానంలో ఇద్దరు అభ్యర్థుల మద్దతుదారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకుని, కాల్పులకు దారితీశాయి. ఈ ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. జమాల్‌పుర్‌లోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన గొడవలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఢాకాలోని హజారీబాగ్‌లో ఓ పోలింగ్ కేంద్రం సమీపంలో రెండు

మిగతా 2లో..





## రెండు పులుల మధ్య ఘర్షణ..

**– కొట్లాటలో ఒకటి మృతి**



**కుమురం భీం(జనంసాక్షి)** రెండు పులుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకటి మర ణించింది. ఈ ఘటన కుము రం భీం జిల్లా అటవీప్రాం తంలో చోటు చేసుకుంది. సుమారు రెండేళ్ల వయసున్న 2 పులులు ఆవాసం కోసం కొట్లాడగా..ఓ ఆడపులి తీవ్రగాయాలపాలై మృతి చెందినట్లు అధికారులు నిర్ధరించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అటవీశాఖ ఉన్నతాధికారులు పంచనామా నిర్వహించి, నమూనాలను ప్రయోగశాలకు పంపించారు. ఈ ఘటన జరిగి మూడునాలుగు రోజులు అవుతున్నట్లు తెలిపారు. పశువైద్యాధికారుల సమక్షంలో పులి మృతదేహాన్ని ఖననం చేసినట్లు తెలిపారు.

## చెట్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు..

**– 26 మందికి గాయాలు**

**హసన్‌పర్తి(జనంసాక్షి):**జాతీయ రహదారిపై ఆగి ఉన్న బస్సు నుంచి తప్పించే క్రమంలో ఓ ఆర్టీసీ బస్సు చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో 26 మంది ప్రయాణికులు గాయపడ్డారు.వీరిలో ఓ గర్భిణి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయ సమీపంలో ఆదివారం రాత్రి జరిగింది. ఘటనాస్థలానికి పోలీసులు చేరుకున్నారు. అనంతరం క్షతగాత్రులను సీఐ గోపీ, పోలీసు సిబ్బంది సమీప ఆసుపత్రికి తరలించారు. గర్భిణి పరిస్థితి విషమంగా ఉండటంతో హనుమకొండలోని ఓ ఆసుపత్రికి తరలించారు.

# ప్రజాపాలనకు ప్రత్యేక వెబ్‌సైట్

సీజీజీ డైరెక్టర్ జనరల్, జీహెచ్ఎంసీ కమిషనర్ సహా ఉన్నతాధికారులు సమావేశానికి హాజరుకానున్నారు. సమావేశంలో ప్రజాపాలనపై ప్రత్యేకంగా రూపొం దించిన వెబ్‌సైట్ ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. పది రోజుల పాటు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్ర మంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,25,84,383 దర ఖాస్తులు అందాయి. ఇందులో ఐదు గ్యారం టీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు కాగా.. ఇతర అభ్యర్థలనకు సంబంధించి 19 ,92 ,747 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రంలోని 16,392 గ్రామ పంచాయితీలు, 710 మున్సిపల్ వార్డుల్లో ప్రజా పాలన గ్రామసభలను నిర్వహించగా.. ఇందు లో 1,11,46,293 మంది పాల్గొన్నారు. మొత్తం 3,71 4 అధికారుల బృందాలు దరఖాస్తులు స్వీకరిం చారు. ఇందు కోసం 44 ,568 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ప్రజాపాలన సజావుగా జరిగేందుకు పది ఉ మ్మడి జిల్లాలు, జీహెచ్ఎంసీలోని ఐదు జోన్లకు ఒక్కొక్క సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక పర్య వేక్షణాధికారులుగా ప్రభుత్వం నియమించింది. ఈ దరఖాస్తులన్నింటిని జనవరి 17లోగా డేటా ఎంట్రీ చేయాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.

## జార్ఖండ్ సీఎంకు ఏడోసారి ఈడీ నోటీసులు

బాగు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ఓ వైపు మాట్లా డుతోంది. మరో వైపు ట్రైబల్స్ అయిన మమ్మల్ని వేధిస్తున్నారు. నా సోదరుని ప్రభుత్వం ట్రైబల్ ప్రభుత్వం. జార్ఖండ్‌లో ఈ ప్రభుత్వం కొనసాగితే ట్రైబల్ ఓట్లు తమకు రావని బీజేపీ భయప డుతున్నట్లుంది.ఇందుకే నా సోదురుడికి చెడ్డపేరు వచ్చేలా బీజేపీ ప్రయత్నిస్తోంది. ట్రైబల్ వర్గానికి చెందిన ఆయనను వేధిస్తున్నారు'అని అంజలి అన్నారు. మీ సోదరుడికి ఈడీ సమన్లు ఎందుకు పంపిదో తెలుసా అని మీడియా అడగ్గా ఆ విషయం తనకు తెలియదని, కేంద్రం మాత్రం తన సోదరుడిని వేధిస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ ఈడీ హేమంత్ సోరేన్‌ను అరెస్ట్ చేస్తే సోరేన్ భార్య సీఎం అవుతారా అని ప్రశ్నించగా అది పార్టీ ఎమ్మెల్యేలు నిర్ణయిస్తారని సమాధానమిచ్చారు.కాగా, ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ చట్టం? కింద ఈడీ సోరేన్‌కు ఇప్పటికే ఆరు సార్లు సమన్లు పంపింది. అయితే ఆరుసార్లు ఆయన ఈడీ ముందు హాజరు కాలేదు. దీంతో ఈడీ తాజాగా ఆయనకు ఏడోసారి సమన్లు పంపింది. ఇది మీకు చివరి అవకాశం. మీ స్టేట్‌మెంట్ రికార్డు చేయాలి. ప్లేస్, టైమ్ మీరే చెప్పండి. మీరు రాకపోవడం వల్ల విచారణకు అడ్డంకులు ఎదురవుతున్నాయి' అని నోటీసుల్లో ఈడీ సోరేన్‌కు తెలపడం గమనార్హం.

## 'పాలేరు'పై మంత్రి ఉత్తమ్ సమీక్ష

కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజీ నష్టం తదితర అంశాలపై సమీక్షించామని, కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నతాధికారులతో పాటు మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ సంస్థలకు పవర్‌పాయింట్ ప్రజెం టేషన్ ఇవ్వడంతో పాటు విషయాన్ని ప్రజలకు, మీడియాకు వివరించామన్నారు. ప్రాజెక్టు అవకతవకలపై విచారణకు సిట్టింగ్ జడ్జిని నియ మించాలని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యా యమూర్తిని కోరామన్నారు. 'పాలమూరు రం గారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర జలవనరుల మంత్రిని సీఎంతో కలిసి ఢిల్లీలో కలిశామన్నారు. రాష్ట్రంలోని రైతులకు సాగునీరు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని వివరించారు.

## ఈ ప్రయాణం ఓ కొత్త అనుభూతి

ఇస్తూ జరిగిన నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చింది.పేదల గొంతుక వింటూ.. యువత భవితకు దారులు వేస్తూ.. మహాలక్ష్ములు మన ఆడబిడ్డల ముఖంలో ఆనందాలు చూస్తూ.. రైతుకు భరోసా ఇస్తూ..సాగిన ఈ నడక ఉజ్వల భవిత వైపునకు అడుగులు వేస్తోంది. పెట్టుబడులకు కట్టుబడి ఉన్నామంటూ.. పారిశ్రామిక వృద్ధికి పెద్దపీట వేస్తూ.. నగరాల అభివృద్ధికి నగిషీలు చెక్కుతూ.. మత్తులేని చైతన్య తెలంగాణ కోసం గట్టి పట్టుదలతో ఈ పాలన బాధ్యతగా సాగింది. తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇక ముందు కూడా నా బాధ్యత నిర్వర్తిస్తా" అని రేవంత్ వెల్లడించారు.

## ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరి

మధ్య యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. ప్రపంచ దేశాల ఒత్తిడి, రక్షణ శాఖ అధికారుల సూచన మేరకు రష్యా కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చినప్పటికీ.. యుద్ధం కొనసాగుతూనే ఉంది.

## ఛత్తీస్‌గఢ్‌లో పెరుగున్న కరోనా కేసులు



**జనంసాక్షి:**ఛత్తీస్‌గఢ్‌లో కరోనా కేసుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. గత 24 గంటల్లో రాష్ట్రంలో కొత్తగా 24 మందికి కరోనా సోకింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కరోనా బాధితులు రాష్ట్రంలోని ఏడు జిల్లాలకు చెందిన వారని సమాచారం.ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో గత 24 గంటల్లో కొత్తగా 11 మందికి కరోనా సోకింది. దీంతో రాజధానిలో కరోనా బాధితుల సంఖ్య 51కి చేరింది. ఇక్కడ ఇప్పటికే 40 మంది కరోనా బాధితులు ఉండగా, ఇప్పుడు ఈ సంఖ్య 51కి పెరగడం ఆందోళనకు దారితీస్తోంది. రాష్ట్రంలోని పారిశ్రామిక నగరం రాయ్‌ఘర్ కరోనా కేసులలో రెండవ స్థానంలో ఉంది. గడచిన 24 గంటల్లో కొత్తగా ఐదుగురికి కరోనా సోకింది. మొత్తంగా రాష్ట్రంలో కరోనా బాధితుల సంఖ్య 131కి చేరింది. కాగా 31 మంది కరోనా బాధితులు హోమ్ ఐసోలేషన్ నుండి డిశ్చార్జ్ అయ్యారు. గడచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా 4182 శాంపిల్స్‌ను పరీక్షించారు.

## కొత్త వేరియంట్ కలవరం !

కరోనా ముప్పు తొలగిపోలేదని తాజా ఘటనలతో మరోమారు రుజువు అవుతోంది. కొత్త వైరస్ వణికి స్తోంది. దీంతో మనదేశం కూడా అప్రమత్తం కాక తప్పలేదు. ప్రజలకు మళ్లీ హెచ్చరికలు చేయకా తప్పడంలేదు. కేరళలో ఇప్పటికే వైరస్ తీవ్రత మొదలయ్యింది. తమిళనాడులో కూడా కొన్ని కేసులు వచ్చాయి. హైదరాబాద్ నీలోఫర్‌లో చిన్నారికి, భూపాలపల్లి జిల్లాలో ఓ మహిళకు కరోనా ఉన్నట్లు గుర్తించారు. భారత్‌లో కరోనా వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి శనివారం ఉదయం 8 గంటల వరకూ 24 గంటల వ్యవధిలో కొత్తగా 756 కేసులు బయటపడ్డాయి. తాజా కేసులతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 3,420కి పెరిగింది. గత ఏడు నెలల్లో కేసుల సంఖ్య ఇంత చేరడం ఇదే తొలిసారి. ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరగడానికి కొత్త వేరియంట్ జేఎన్.1 కారణమని తెలుస్తోంది. ఇక గత 24 గంటల వ్యవధిలో మహమ్మారి కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. కేరళలో ఇద్దరు కాగా, రాజస్థాన్, కర్ణాటకలో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు. దీంతో వైరస్ కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,332కి ఎగబాకింది. ఇప్పటి వరకూ దేశంలో కరోనా వైరస్ బారిన పడిన వారి సంఖ్య 4.50 కోట్లకు చేరింది. మహమ్మారి నుంచి 4,44,71,212 మంది కోలుకున్నారు. ఇక మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసుల సంఖ్య 0.01 శాతం మాత్రమేనని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. అదేవిధంగా రికవరీ రేటు 98.81 శాతం, మరణాలు 1.18 శాతంగా ఉన్నాయని తెలిపింది. ఇప్పటి వరకూ 220.67 కోట్ల (220,67,79,081) కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది. అయితే కొత్త వేరియంట్ ప్రభావం చూపుతున్న క్రమంలో జాగ్రత్తలు అవసరమని హెచ్చరించింది. పండగలతో పాటు, చలి పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఇప్పటికే పలు రాష్ట్రాలను హెచ్చరించింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా జెఎన్–1 కొత్త వేరియంట్ లక్షణాలున్న వారిని గుర్తించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం, జాగ్రత్తలు పాటించడం మళ్లీ అలవాటు చేసుకోవాల్సిన అసవరం పెరిగింది. చలి పెరగడంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులు కూడా హెచ్చరిస్తు న్నారు. వాతావరణ మార్పుల కారణంగా కూడా అనేక రుగ్మతలు వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర మార్గదర్శకాల నేపథ్యంలో మళ్లీ ఆంక్షల్లోకి వెళ్లాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే అనేక రాష్ట్రాలు ఆంక్షలు విధించడం మొదలు పెట్టాయి. దీంతో వరుసగా వస్తున్న క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండగల సందర్భంగా ఒకేచోట వేలమంది గుమి గూడే పరిస్థితి ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరాన్ని ప్రస్తుత పరిస్థితులు సూచిస్తున్నాయి. ఈ మేరకు కేంద్రం కూడా ఆయా రాష్ట్రాలకు సూచించింది. ఈ క్రమంలో ఇక పండగల వేళ మళ్లీ సందడి లేకుండా పోయే రోజులు వచ్చాయన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది. అయితే మన జాగ్రత్తలో మనం ఉంటూ ముందుకు సాగడం ద్వారా కొత్త వైరస్ వ్యాప్తిని అరికట్టాల్సి ఉంటుం ది. తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతిపైనా దీని ప్రభావం పడనుంది. అంతకు ముందే న్యూ ఇయర్ వేడుకలపైనా ప్రభావం చూప నుంది. మొత్తంగా న్యూ ఇయర్ వేడుకల నిర్వహ ణలో పలు జాగ్రత్తలు పాటించాలి. అయ్యప్ప భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం హెచ్చరిం చింది. రెండేళ్లక్రిం కూడా ఇలాంటి పరిస్థితే వచ్చింది. దీంతో క్రిస్మస్, న్యూఇయర్ వేడుకలపై తీవ్ర ప్రభావం పడింది. ఆంక్షలే విధిస్తే..కరోనా మళ్లీ విజృంభిస్తే ఇది ఓ రకంగా చిన్న వ్యాపారులకు తీరని దెబ్బ కాగలదు. ఇప్పటికే కరోనా నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ ఆదేశించింది. మరోవైపు కోవిడ్ మార్గదర్శకాలను ఎప్పటి కప్పుడు పాటించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కేంద్ర మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించడం తో వైరస్ వ్యాప్తిని గుర్తించి ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలి. కొత్త వేరియంట్ విజృంభిస్తున్నసం దున ప్రభుత్వాలు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా హెచ్చరిం చాయి. పండుగలకు పెద్ద ఎత్తున జనం గ్రామాలకు వెళ్లే అవకాశం ఉన్నందున ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని ఆదేశించింది.

# ఘర్షణల మధ్యే బంగ్లాదేశ్‌లో ముగిసిన పోలింగ్

పెట్రోల్ బాంబులు పేలి.. చిన్నారి సహా నలుగురు గాయపడ్డారు.బంగ్లాదేశ్‌లో మొత్తం 300 నియోజకవర్గాలకుగానూ 299 స్థానాల్లో పోలింగ్ నిర్వహించారు. అభ్యర్థి మృతితో ఒక స్థానానికి తర్వాత ఎన్నికలు నిర్వహించనున్నారు. 436 మంది స్వతంత్ర అభ్యర్థులతో పాటు 27 రాజకీయ పార్టీల నుంచి 1,500 మందికిపైగా పోటీ చేశారు. జనవరి 8న ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉందని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రధాన విపక్షం ఎన్నికలకు దూరంగా ఉన్న నేపథ్యంలో నాలుగోసారి కూడా షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీదే గెలుపని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**భారత్‌కు ప్రధాని హసీనా ధన్యవాదాలు!**

బంగ్లాదేశ్‌లో 12వ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. ప్రధాన మంత్రి షేక్ హసీనా ఢాకాలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి ప్రజాస్వామ్యం కీల కమని వ్యాఖ్యానించారు."బంగ్లాదేశ్ సార్వభౌమ, స్వాతంత్ర్య దేశం. జనాభా చాలా ఎక్కువ. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను వ్యవస్థాపితం చేశాం. ఆ ప్రజాస్వామ్య వ్యవస్థ సజావుగా కొనసాగాలని నేను కోరుకుంటున్నాను. లేదంటే దేశ అభివృద్ధి సాధ్యం కాదు. సుదీర్ఘంగా 2009- 2023 వరకు మేం అధికారంలో ఉండటం వల్లే బంగ్లాదేశ్ ఈ స్థాయికి చేరుకుంది" అని షేక్ హసీనా (ర్హష్టవతినిప్త్ర ఊజీబతినిజీ) అన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటేసే వాతావరణాన్ని కల్పించామన్నారు. ప్రధాన విపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (ఃఔఖ) ఎన్నికలను బహిష్కరించిన నేపథ్యంలో.. ఆమె ఆ పార్టీని 'ఉగ్రవాద సంస్థ'గా అభివర్ణించారు.ఈ సందర్భంగా హసీనా భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు. "భారత్ వంటి నమ్మకమైన మిత్రదేశం ఉండడం మా అదృష్టం. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో వారు మాకు అండగా ఉన్నారు. 1975 తర్వాత మా కుటుంబం మొత్తాన్ని కోల్పోయినప్పుడు ఆశ్రయమిచ్చారు. ఈ సందర్భంగా భారత ప్రజలకు నా శుభాకాంక్షలు" అని హసీనా వ్యాఖ్యానించారు.దాదాపు 17 కోట్ల జనాభా ఉన్న బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలను బహిష్కరిస్తూ ఃఔఖ బంద్‌కు పిలుపునివ్వటంతో పలు హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రధాన విపక్షం ఎన్నికలకు దూరంగా ఉంటున్న నేపథ్యంలో నాలుగోసారీ షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీదే గెలుపని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆటోమొబైల్ పరిశ్రమలో గణనీయ వృద్ధి

### కేంద్రమంత్రి పియూష్ గోయల్



**జనంసాక్షి:**భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమ రోజు రోజుకి అభివృద్ధి చెందుతోంది. కొత్త ఉత్పత్తులు పుట్టుకొస్తున్నాయి, అమ్మకాలు కూడా పెరుగుతున్నాయి. 2030 నాటికి మన దేశం నుంచి ఎగుమతయ్యే వాహనాల శాతాన్ని పెంచాలని వాణిజ్య & పరిశ్రమల మంత్రి 'పి యూష్ గోయల్' అన్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుం దాం.ఆటోమొబైల్ పరిశ్రమ గత ఆర్థిక సంవత్సరంలో ఎగుమతి చేసిన వాహనాలు 14 శాతమని తెలుస్తోంది. ఇది 2030 నాటికి 50 శాతానికి చేరుకోవాలని మెగా మొబిలిటీ షో 'భారత్ మొబిలిటీ' కోసం లోగో అండ్ బుక్ లెట్‌ను ఆవిష్కరించే కార్యక్రమంలో గోయల్ అన్నారు.2024 గ్లోబల్ ఎక్స్‌పో వచ్చే నెల ప్రారంభంలో మొదలయ్యే అవకాశం ఉంది. మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ప్రపంచ దేశాల్లోని చాలా వాహన తయారీ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తాయి. ఇందులో భవిష్యత్తులో రానున్న వాహనాలు, ఆటోమోటివ్ భాగాలలో అత్యాధునిక సాంకేతిక తలు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ అండ్ ఛార్జింగ్ టెక్నాలజీలు, అర్బన్ మొబిలిటీ సొల్యూషన్, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, అటానమస్ వంటి వినూ త్నమైన సాంకేతికతలు దర్శనమివ్వబో తున్నాయి. సుమారు 50కి పైగా దేశాల నుంచి 600 మందికి పైగా ఎగ్జిబిటర్‌లతో, ఎక్స్‌పో అత్యా ధునిక సాంకేతికతలతో కనిపించనుంది. 27కంటే కంపెనీలు కొత్త మోడల్స్, ఎలక్ట్రిక్ వాహనాలను ఆవిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాయి. అంతే కాకుండా ఇందులో హైబ్రిడ్, అఔఉ వాహనాలను ప్రదర్శిస్తారని ప్రభుత్వం తెలిపింది.2024 ఎక్స్‌పోలో జపాన్, జర్మనీ, కొరియా, తైవాన్, థాయ్‌లాండ్ వంటి దేశాల పెవిలియన్‌లను ఉంటాయి. అయితే యుఎస్, స్పెయిన్, యుఎఇ, రష్యా, ఇటలీ, టర్కీ, సింగపూర్, బెల్జియం నుంచి అంతర్జాతీయ భాగస్వామ్యం ఉంటుందని చెబుతున్నారు. ఈ ఎక్స్‌పోకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

# విద్యార్థులు కాలంతో పోటీపడాలి

**భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలి ● పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ● ఘనంగా వార్షికోత్సవ వేడుకలు**





**కరీంనగర్ బ్యూరో, జనవరి 07 (జనంసాక్షి)** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో సత్యోత్సవం అనే పేరుతో ఘనం గా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. సత్యమేవ జయతే అనే అంశం ఆధారంగా జరిగిన సత్యోత్సవం అనే ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యా లు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మానవ జీవితంలో విద్యారంగం, వైద్యరంగం, రక్షణ రంగాల యొక్క గొప్పతనం గురించి ప్రదర్శింపబడిన నృత్యాలు వార్షికో త్సవ అనుభవాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. ఈ విద్యాసంవత్సరంలో స్కాలర్‌షి ప్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 నుండి 9వ తరగతుల విద్యార్థులకు మొదటి బహుమతి రూ.50వేలు , ద్వితీయ రూ.వేలు , తృతీయ రూ.25వేలు , 4, 5 స్థానాలలో నిలిచిన విద్యా ర్థులకు ఒక్కొక్కరికి రూ.10,000 మొత్తం రూ.5,20,000 నగదు బహుమతులను అంద జేశారు. ఈ విద్యాసం వత్సరం లో విద్య , ఇతర కళలలో జాతీయ, అంతర్జా తీయ స్థాయి లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులను డా.ఇ.ప్రసాదరా వు నగదు, జ్ఞాపికలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందిం చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగు ణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులలో ఉన్న ప్రతి భను వెలికి తీసేందుకు పారమిత స్కాలర్‌షిప్ పరీక్షను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యా ర్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రాము, రబీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థు లు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎంపి ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు అనుకూలంగా పరిస్థితి

**అడ్రస్ లేకుండా పోయిన బిఆర్ఎస్**

**ఖమ్మం(జనంసాక్షి):**ఖమ్మం రాజకీయాల్లో ఇప్పుడు అంతా కాంగ్రెస్ హవా అని తేలిపోయింది.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పావులు కదుపుతోంది. జిల్లాలో గతంలో మాజీమంత్రి పువ్వాడ హవా కొనసాగించారు. తనకు తిరుగులేదని ధిక్కరించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను పక్కన పెట్టారు. ఇప్పుడు ఇక పువ్వాడకు రాజకీయంగా ఎలాంటి పరపతి లేదనే చెప్పాలి. ఉమమడి జిల్లాలో ఇప్పుడు ముగ్గురు మంత్రులు ఉన్నారు. కాంగ్రెస్ బలంగా ఎదిగింది. ఇదంతా పువ్వాడ నిరంకుశ విధానాల కారణంగా జరిగిందన్నది అక్షరసత్యం.పార్లమెంటరీ పార్టీనేత నామా నాగేశ్వర రావు కూడా పెద్దగా ప్రభావం చూపే అవకాశం లేదు. గత ఎన్నికల్లో అన్నింటా బిఆర్ఎస్ విజయంతో పువ్వాడ బలం పెంచుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం ఎమ్మెల్యేగా పువ్వాడ అజయ్‌కుమార్ ఒక్కరే గెలుపొందినప్పటికీ.. ఆ తర్వాత నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, వైరా స్వతంత్ర ఎమ్మెల్యే, సత్తుపల్లి టీడీపీ ఎమ్మెల్యే టీఆర్ఎస్ లో చేరడంతో జిల్లాలో బిఆర్ఎస్ బలం ఏడుకు చేరింది. దీంతో ఇక అన్ని ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులు లేరన్న ధోరణిలో పట్టు సాధించారు. అయితే మొన్నటి ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్క సీటును కూడా బిఆర్ఎస్ గెలుచుకోలేదు. దీంతో పార్లమెంట ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి అడ్రస్ గల్లంతు కానుంది. దీని ప్రభావం పక్కనున్న మానుకోటపైనా పడనుంది. కాంగ్రెస్ నుంచి మరోమాఉ రేణుకాచౌదరి రంగంలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో బీజేపీ ప్రభావం చూపక పోయినప్పటికీ.. బలపడేందుకు ప్రయత్నాలు వేగిరం చేసింది. గతంలో అనేక పర్యాయాలు ప్రయత్నించినా ఆశించిన రీతిలో ఆ పార్టీ బలం పుంజుకోలేక పోయింది. దీంతో వచ్చే ఎన్నికల్లో అయినా సత్తా చాటాలని చూస్తున్నారు.మొన్నటి ఎన్నికల్లో టీడీపీ పరోక్షంగా, ప్రత్యక్షంగా కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో బిఆర్ఎస్ పార్టీ మరింత దెబ్బతిన్నది. కమ్యూనిస్టులు పార్టీ కార్యక్రమాలు చురుగ్గా చేపట్టినా.. అనుకున్న విధంగా రాణించలేక పోయాయి. అయితే కొత్తగూడెంలో సిపిఐ నేత కూనంనేని గెలవడంతో ఆశలు చిగురించాయి. భవిష్యత్‌పై ఆశలు పెంచుకుంటూ బలం పెంచుకునే దిశగా సిపిఐ అడుగులు వేస్తోంది.

# ప్రధానినే విమర్శిస్తారా!

చేసింది. కాగా, మరియం షియునా ప్రధాని లక్షద్వీప్ సందర్శించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన మోదీపై వ్యంగ్యోక్తులకు తెగబడింది. మోదీని విదూషకుడని, తోలుబొమ్మ అంటూ ఎక్స్ వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యాఖ్యలు పెనుదుమారం రేపడంతో ఆపై సదరు పోస్ట్‌ను డిలీట్ చేసింది.ప్రధాని లక్షద్వీప్‌లో టూరిజాన్ని ప్రోత్సహించేందుకు సోషల్ మీడియా వేదికగా పలు ఫొటోలు షేర్ చేసిన అనంతరం మరియం షియునా మోదీ ల క్ష్యంగా ఈ వ్యాఖ్యలు చేసి ఆపై సోషల్ మీ డియాలో తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆయా ట్వీట్‌లను డిలీట్ చేసింది. దీంతో మాల్దీవుల్లో భారత హై కమిషనర్ ఈ అంశాన్ని మహ్మద్ మిజు నేతృత్వంలోని మాలే సర్కార్ దృష్టికి తీసుకు వెళ్లారు. మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మహ్మద్ నషీద్ సైతం ప్రధాని మోదీపై మరియం షియు నా అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిం చారు. ఆమె అసహ్యమైన పదజాలం వాడారని అన్నారు. మాల్దీవులకు కీలక భాగ స్వామ్య దేశాధినేత పట్ల మంత్రి మరియం షియునా తీరు మాల్దీవుల భద్రత, సౌభాగ్యానికి గొడ్డలిపెట్టు వం టిదని అన్నారు.. మంత్రి వ్యాఖ్యల పట్ల మహ్మద్ మిజు ప్రభుత్వం దూరం పాటించాలని, ఆమె వ్యాఖ్యలు ప్రభుత్వ విధానాన్ని ప్రతిబింబించేవి కాదని భారత్ సర్కార్‌కు స్పష్టం చేయాలని ఎక్స్ వేదికగా ఆయన రాసుకొచ్చారు. అసలేంజరిగిం దంటే..ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్‌లో గత వారం పర్యటించారు. కొంతసేపు సముద్రం ఒడ్డున సేద తీరారు. అనం తరం సముద్రంలో స్నార్కెలింగ్ చేశారు. సా హసాలు చేయాలనుకునే వారు.. తమ లిస్ట్‌లో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోవాలని కోరుతూ.. అక్కడి ఫొటోలను షేర్ చేశారు. ఈ పర్యటనతో స్థానిక పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పలువురు నెటిజన్లు అభిప్రాయప డ్డారు. దీనిపై మాల్దీవులు ఎంపీ జహీద్ రమీజ్ అక్కసు వెళ్లగక్కారు. పర్యాటక రంగంలో మాల్దీ వులతో పోలిస్తే.. లక్షద్వీప్ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోందని ట్వీట్ చేశారు."పర్యాటకంలో మాతో పోటీ పడాలన్న ఆలోచన భ్రమే (ప్రధాని పర్యటన వీడియోను ట్యాగ్ చేస్తూ). మా దేశం అందించే సర్వీస్‌ను ఎలా అందించగలరు? పరిశుభ్రంగా ఎలా ఉంచగలరు?అక్కడి గదుల్లో వచ్చే వాసన అతి పెద్ద సమస్య" అని జహీద్ ట్వీట్ చేశారు. ఆయన ట్వీట్‌పై భారతీయ నెటిజన్లు మండిపడుతున్నారు. పర్యాటకంగా ఆ దేశాన్ని బహిష్కరించాలని కామెంట్లు చేస్తున్నారు. భారత్ నుంచి ఏటా ఎంతో మంది ఆ దేశంలో పర్యటిస్తుంటారు. ఈ నేపథ్యంలో జహీద్ వ్యాఖ్యలు అక్కడి పర్యాటక రంగంపై ప్రభావం చూపించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.భారత్‌ను ఉద్దేశించి జహీద్ చేసిన వ్యాఖ్యలపై మాల్దీవులు విదేశాంగ శాఖ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. "ఒక దగ్గర నేతను ఉద్దేశించి మా దేశానికి చెందిన కొందరు నాయకులు సామాజిక మాధ్యమాల్లో చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. వాటితో మాల్దీవులు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. అవి పూర్తిగా వారి వ్యక్తిగతం. భావవ్యక్తీకరణ స్వేచ్ఛను బాధ్యతాయుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఉపయోగించాలని మాల్దీ వులు ప్రభుత్వం విశ్వసిస్తోంది.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలి

- భారత టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్



**శేరిలింగంపల్లి, జనవరి 7 (జనంసాక్షి) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, తద్వారా జీవితంలో మెరుగైన స్థానానికి చేరుకునే అవకాశం ఉంటుందని భారత టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆర్ జీ రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూర్య ద గ్లోబల్ స్కూల్ వార్షిక క్రీడల మహోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా సూర్య ద గ్లోబల్ స్కూల్ కి సంబంధించిన మూడు బ్రాంచీలకు సంబంధించి దాదాపు 5 వేల మంది విద్యార్థులు సదరు క్రీడా వార్షికోత్సవ వేడుకలలో భాగస్వాములు అయ్యారు. ఈ వార్షిక క్రీడల వేడుక శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధి శ్రీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో అంగరంగ వైభవంగా కొనసాగింది. ముఖ్య అతిథిగా హాజరైన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ క్రీడా వార్షికోత్సవాన్ని జెండా ఊపి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ క్రమంలో విద్యార్థులు నిర్వహించిన గౌరవ వందన కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యంతో కలిసి నైనా జైస్వాల్ స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము ఎంచుకున్న రంగాన్ని ఇష్టంతోపాటు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగినప్పుడు తప్పకుండా అందులో విజయం సాధించడం ఖాయమని ఆమె భరోసాని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరిలో ప్రతిభ అనేది అంతర్లీనంగా దాగి ఉంటుందని, దాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఇలాంటి క్రీడ పోటీలతో అది బహిర్గతమై వ్యక్తిగత నైపుణ్యాలను బాహ్య ప్రపంచానికి తెలియజెప్పడానికి సాధ్యమవుతుందన్నారు. అంతకు ముందు విద్యార్థులు తమ ఆటపాటలతో, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను ఎంతో అలరించడం జరిగింది. 3వ తరగతి నుండి 7వ తరగతి స్థాయి వరకు నిర్వహించిన పోటీల్లో తమ ప్రతిభతోపాటు క్రీడా స్ఫూర్తిని చాటారు. పాఠశాల యాజమాన్యం పోటీలను ఆసక్తికరంగా ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించడం విశేషం. ప్రతి పోటీకి మధ్యలో ఆయా తరగతుల విద్యార్థులు మంచి సాంస్కృతిక కార్యక్రమాలను జోడించి రక్తికట్టించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ టీఎంఐ గ్రూప్, ఐఐటి చెన్నయ్, ఐఐఎమ్ అహ్మదాబాద్ త్యాగరాజన్ మురళీధరన్, ఆర్ జీ రావు ట్రస్ట్ ఛైర్మన్ బొంత నర్సింగరావు, ట్రస్ట్ వ్యవస్థాపకులు దామదార్ రావు, మేనేజ్మెంట్ ట్రస్టీ డాక్టర్ సునీత, సీనియర్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ధరిత్రి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతోపాటు పతకాలు జ్ఞాపికలు అందజేశారు.

# కలెక్టర్ గౌతమ్ ఉక్కుపాదం మోపేనా?

- అక్రమాలు చేసిన వారిని వీడటం వెనుక ఆంతర్యం ఏంటి?
- వీఆర్ఎస్ తీసుకున్న అధికారి అవినీతిని వెలికి తీయరా ?



**ఖమ్మం, జనవరి 7 (జనం సాక్షి) :** బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత బిఆర్ఎస్ పార్టీని అడ్డు పెట్టుకొని ప్రజా ధనాన్ని దోచుకున్న ముఠా నుంచి తిన్నదంతా కక్కించాలని ప్రజల్లో నుంచి బలంగా వినపడుతున్న డిమాండ్. బిఆర్ఎస్ అవినీతి , అక్రమాలను భరించలేక ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఖమ్మంలో బిఆర్ఎస్ పార్టీ కనుసైగల్లోనే జిల్లా అధికారులు పని చేస్తున్నారని ఆరోపణలున్నాయి. ఇప్పటికి జిల్లా కలెక్టర్ బీఆర్ఎస్ పార్టీని అడ్డు పెట్టుకొని ఆక్రమించిన భూములను స్వాధీన పరుచుకోవడంలో మెతక వైఖరి అవలంభిస్తున్నారనే వాదన ఉంది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ తో సాన్నిహిత్యం ఉన్న అనేక మంది కార్పోరేటర్లు, ప్రభుత్వ ఉన్నత ఉద్యోగులు జీవో నం.59, 58 ద్వారా అక్రమ మార్గంలో భూములు పొందిన విషయం తెలిసిందే. తవ్విన కొద్ది కోట్ల రూపాయల భూ కబ్జా బాగోతం బయటకు వస్తూనే ఉంది. జీవో నం. 58, 59 ద్వారా భూములు కేటాయించడానికి విచారణ అధికారులుగా కొంత మందిని నియమించారు. అర్బన్ తహసీల్దార్ గా పని చేసిన శైలజ , రూరల్ తహసీల్దార్ సుమ, ఖమ్మం ఆర్డీఓ రవీంద్ర నాథ్ , జిల్లా అదనపు కలెక్టర్ గా పని చేసిన మధుసూదన్ ల ఆధ్వర్యంలో భూములు కేటాయించబడ్డాయి. ఈ నలుగురు విచారణ అధికారులుగా ఉన్న చోటనే ఎక్కువగా భూ బదలాయింపు జరిగింది. ఈ నలుగురి అవినీతిని సిబిసిఐడి అధికారుల చేత విచారణ చేపట్టాలనే డిమాండ్ బలంగా వినపడుతుంది. ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ లో డిఈ గా పని చేస్తున్న మహిళ అధికారి కూడా విలువైన ప్రభుత్వ భూమిని రెగ్యులరైజ్ చేయించుకుందని సమాచారం. తప్పుడు ఇంటి నంబర్లు వేసి స్థలం ఒక చోట , ఇంటి నంబర్ మరొకటి వేసి ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయించుకున్న ఘటనలు ఆధారంతో సహా బయటకు వచ్చాయి. వాటిని స్వాధీన పరుచుకోవడానికి అధికారులు వెనకడుగు వేస్తున్నారు. కార్పోరేటర్ శ్రీ విద్య , కార్పోరేటర్ భర్త చిరుమామిళ్ల నాగేశ్వరరావు తో పాటు పగడాల నాగరాజు అనుచరులు అనేక మంది ఎన్ఎస్పీ భూములను ఇష్టా రీతిన కొల్ల గొట్టారు. వాటిని స్వాధీన పరుచుకోవడం లేదు. గుడిని ముందు పెట్టి వెనుక భూమిని కొట్టేసాడు ఓ కార్పోరేటర్ భర్త . కార్పోరేటర్ భర్తే ఎన్ఎస్పీ కాల్వను కలుపుకొని అపార్ట్ మెంటుని నిర్మిస్తున్నాడు. చెరువు బజార్ డెవలప్మెంట్ కు భూమిని తీసుకొని అక్కడ అనధికారికంగా దర్జాగా రాత్రిళ్లు పని చేస్తున్నాడు. ఇప్పటికే రెండు గుళ్లను నిర్మించి వచ్చిన చందాలు మింగేసాడని అతని పై ఆరోపణలున్నాయి. మాజీ మంత్రి పిఎ కు కూడా ఆ అవినీతిలో వాట ఉందని సమాచారం. వీటిపై జిల్లా కలెక్టర్ గౌతమ్ ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల కోసం చేయకూడని పనులను ప్రభుత్వ అధికారులు చేసారని ప్రజలు గుస గుసలాడుతున్నారు. మాజీ మంత్రి అండతో అల్లిపురం రోడ్డులో ఓ వెంచర్లో నుంచి వెళ్లే ప్రధాన కాల్వను చిన్నదిగా చేసి వారికి అనుకూలంగా మార్చుకున్నారు. దాంతో వర్షాకాలంలో కాల్వలోని మురుగు నీరు బయటికి పొంగుతుంది. అక్కడ కూడా తహసిల్దార్ శైలజ చేతివాటం ప్రదర్శించారని ఆరోపణలున్నాయి. వీఆర్ఎస్ తీసుకున్న ఓ పోలీస్ అధికారి ఖమ్మంలోని ఓ ప్రముఖ డాక్టర్ కి చెందిన స్థలాన్ని అప్పనంగా కొట్టేసి దర్జాగా అపార్ట్ మెంట్ నిర్మాణం చేపడుతున్నాడు. దాని పై విచారణ లేకుండా పోయింది. జిల్లా కలెక్టర్ గౌతమ్ ని బదిలి చేస్తే ఇవన్ని బయటకు వచ్చి ప్రభుత్వ ఆస్తి సంరక్షించబడే అవకాశం ఉంది.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి

**కొడంగల్, జనవరి07(జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్ గురునాథ్ రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశముఖ్ , కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డి సిఎం నివాసంలోని మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డుకు ఎంపిక




**మోమిన్‌పేట, జనవరి 7 (జనం సాక్షి) :** బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో 2023వ సంవత్సరమునకు జాతీయ బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డుకు వికారాబాద్ జిల్లా సర్వేర్ల సంఘం అధ్యక్షులు అరిగే సుధాకర్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు తెలిపారు. ఆదివారం అవార్డు సెలక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోని జాతీయ కార్యాలయంలో అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏడాది ప్రజా సంఘ సేవకులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేయ నున్నట్లు తెలిపారు. అలాగే ఫిబ్రవరి 11.02 .24 తేదీన తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ ఆరవ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ లో విద్యా రత్న నేషనల్ అవార్డు లు తెలిపారు. సౌత్ఇండియాలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు. కర్ణాటక. కేరళ. పుదుచ్చేరి వంటి రాష్ట్రాల నుండి హాజరవుతారని తెలిపారు. సందర్భంగా అవార్డు గ్రహీత అరిగే సుధాకర్ మాట్లాడుతూ జాతీయస్థాయి అవార్డు రావడం నాకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఏ తెలంగాణ అధ్యక్షులు గౌతమ్ మోమిన్ పేట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు డి వెంకట్ చంద్రకాంత్ సంపత్ నాగయ్య సందీప్ చింటూ జునస్ తదితరులు పాల్గొన్నారు

# చీకట్లో యాచారం ఆర్టీసీ బస్టాండ్

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



**ఇబ్రహీంపట్నం, జనవరి07 (జనంసాక్షి):** ప్రయాణికులు ఇబ్బందులు పడొద్దని 2011లో యాచారంలో రూ.25 లక్షలు వెచ్చించి ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారు. భూదానం చేసిన యజమానులు కోర్టు మెట్లు ఎక్కడంతో ఆరేండ్ల తర్వాత కేసు సమస్య తొలగింది. మళ్లీ రూ.20 లక్షలతో ప్రహరీ, బోరు, టాయిలెట్లు, వాటర్ ట్యాంకు, సీసీ రోడ్డుతో అధునాతన హంగులతో నిర్మించారు. అప్పటి రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి దీనిని 2017లో ప్రారంభించారు.ఆరు నెలలు వినియోగంలో ఉండి బస్సులు రాకపోకలు లేక నిరుపయోగంగా మారింది. వీధి దీపాలు లేక, చిమ్మ చీకట్లో మగ్గుతున్నది. మూత్రశాలలున్నా ఉపయోగంలో లేవు. బస్టాండ్ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు అపరిశుభ్రతతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తు న్నాయి. ఇప్పటికైనా ఆర్టీసీ అధి కారులు స్పందించి నిరుపయో గంగా ఉన్న టాయిలెట్లు, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# పరిపాలన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చెయ్యడమే లక్ష్యం

- ఐసిఎస్ఐ ప్రెసిడెంట్ సిఎస్ మనీష్ గుప్తా




**శామీర్ పేట్, జనవరి 7 (జనంసాక్షి) :** పరిపాలన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చెయ్యడమే లక్ష్యమని ఐసీఎస్ఐ ప్రెసిడెంట్ సీఎస్ మనీష్ గుప్తా తెలిపారు. నల్సార్ విశ్వవిద్యాలయంలో కార్పొరేట్ గవర్నెన్స్‌లో ఆదివారం మొదటి జాతీయ పరిశోధనా సదస్సు నిర్వహించారు. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లాతో కలిసి కార్ప్ కాన్ 2024 అనే మూడు రోజుల జాతీయ సదస్సు ముగిసింది.ఐ సి ఎస్ ఐ తన మొదటి ఏ డి ఆర్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో సంవత్సరం మార్చ్ 31 లోపల ప్రారంభించి దేశం న్యాయపర మైన పర్యావరణ వ్యవస్థకు మద్దతు నివ్వనుంది, తద్వారా మొత్తం పరిపాలన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుందని మనీష్ గుప్తా అన్నారు. హైదరాబాద్లో సిటీ సెంటర్ ను ప్రారంభించడానికి సన్నాహాలు చేసుకుంటున్న నల్సార్ విశ్వ విద్యాలయం ప్రపంచం మొత్తం మీద 1,05 లక్షల మంది కంపెనీ సెక్రటరీలు ఉండగా, కేవలం మనదేశంలోనే 71,000 మంది ఉన్నారన్నారు. సెక్రటరీల వృత్తిని ప్రోత్సహించడానికి, నియంత్రించడానికి మరియు అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వ కార్పొరేట అకాడమీ ఆఫ్ లీగల్ షామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఐసీఎస్ఐ ప్రెసిడెంట్ సీఎస్ మన్నీ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, 168 కంపెనీ సెక్రటరీలు, న్యాయవాదులు, న్యాయ నిపుణులు, మేధావులు పాల్గొంటున్నారు. కార్పొరేట్ చట్టాలు, పాలనలో అభివృద్ధిలు, పోకడలు సదస్సు ప్రధాన సమ్మేళనం అన్నారు. కార్పొరేట్ గవర్నెన్స్‌లో అత్యుత్తమంగా ముందంజ లో ఉన్న పరిశ్రమ నాయకులు, కార్పొరేట్ నిపుణులు మరియు విధాన రూపకర్తలు ఇందులో పాల్గొన్నారు.సీఎస్ మన్ని గుప్తా తో కలిసి విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. సి ఎస్ బి నరసింహన్, వైస్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్ (డా.) శ్రీ కృష్ణ దేవరావు, వైస్ ఛాన్సలర్, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, హైదరాబాద్, సీఎస్ ఆర్ వెంకట రమణ, కాన్ఫరెన్స్ ప్రోగ్రామ్ డైరెక్టర్ పాల్గొన్నారు. కాన్ఫరెన్స్ పరిశోధకులు మరియు పండితుల నుండి మొత్తం 60 పరి శోధనా పత్ర ప్రదర్శనలు ఈ సమావేశంలో చర్చబడినాయి. వారు తమ తాజా ఫలితాలను సమర్పించారు. కార్పొరేట్ చట్టం, ఫైనాన్స్‌లో ఆసక్తిని కలిగి ఉన్న రంగాలలో అవగాహన కల్పించారు. కాన్ఫరెన్స్ నిర్వహణ ప్రాముఖ్యత గురించి ఐసిఎస్ఐ ప్రెసిడెంట్ సిఎస్ మనీష్ గుప్తా మాట్లాడుతూ 'ఇలాంటి సదస్సులు పరిశ్రమలు, విద్యాసంస్థలు, రెగ్యులేటర్ల విజ్ఞానం, నైపుణ్యాన్ని ఒకచోట చేర్చి అత్యాధునిక పరిశోధనలకు ఒక వేదిక. కార్పొరేట్ చట్టం, పాలన, అన్ని వాటాదారుల ప్రయోజనం కోసం ప్రస్తుత చట్టాలలో అవసరమైన మార్పులను తీసుకురావడానికి ఉపయోగపడం ఈ సమావేశం లక్ష్యం. ఐసీఎస్ఐ సంస్థ మరియు వృత్తిలో తాజా కార్యక్రమాలు, అభివృద్ధి గురించి కూడా ఆయన మాట్లాడారు. హైదరా బాద్‌లో ప్రారంభించాలనుకున్న మొదటి కేంద్రం, మంచి మౌలిక సదుపాయాలు కలిగిన వివిధ నగరాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలనే ఆలోచన ఉంది. ఐసీఎస్ ఐ తన మొదటి అదృష్టం ఏ డి ఆర్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో సంవత్సరం మార్చ్ 31 లోపల ప్రారంభించి దేశం యొక్క న్యాయపరమైన పర్యావరణ వ్యవస్థకు మద్దతునివ్వనుంది. తద్వారా మొత్తం పరిపాలన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది మనీష్ గుప్తా తెలిపారు ఏ డి ఆర్ సెంటర్ అనేది దేశం యొక్క న్యాయ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడానికి ఐసిఎస్ఐ ప్రయత్నం, తద్వారా మొత్తం పాలన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది, మనీష్ గుప్తా జోడించారు. మంచి కార్పొరేట్ గవర్నెన్స్‌ను ప్రోత్స హించడంలో గ్లోబల్ లీడర్‌గా ఉండటం" మిషన్ "మంచి కార్పొరేట్ గవర్నెన్స్‌ని సులభతరం చేసే హై క్యాలిబర్ ప్రొఫెషనల్‌లను డెవలప్ చేయడం" అనే దాని విజన్‌తో, ఇన్‌స్టిట్యూట్ యుఏఈ, యుఎస్, యుకే, సింగపూర్, ఆస్ట్రేలియా, కెనడా లో ఐసీఎస్ ఐ ఓవర్సీస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా అంతర్జాతీయ రంగంలో తన అడుగు ముందుకు వేసిందన్నారు.ఐ సి ఎస్ ఐ భారతదేశంలో 72 అధ్యాయాలను కలిగి ఉంది. దీనికి రెండు పరిశోధన విభాగాలు ఉన్నాయి. దీనికి భారతదేశం అంతటా 71,000 మంది సభ్యులు మరియు 2.5 లక్షల మంది నమోదిత విద్యార్థులు ఉన్నారు. ఇది ఆస్ట్రేలియా, యు ఎస్ ఏ, యు కే దుబాయ్, సింగపూర్ మరియు కెనడాలో 6 విదేశీ కేంద్రాలను కూడా కలిగి ఉందన్నారు.ఇక్కడ చాలా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ప్రపంచంలోని 1,05,000 మంది కంపెనీ సెక్రటరీలలో 71,000 మంది భారతదేశంలోనే ఉన్నారు. తెలంగాణలో 5500 మంది విద్యార్థులు, హైదరాబాద్‌లో 5000 మంది విద్యార్థులు, 2600 మంది సభ్యులు ఉన్నారు. దక్షిణ భారతదేశంలో 43000 మంది విద్యార్థులు మరియు 4000 మంది సభ్యులు ఉన్నారు. ఐఎస్‌సిఐ దేశవ్యాప్తంగా 200 ప్లస్ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. త్వరలో ఓయూ, కాకతీయ యూనివర్శిటీలతో తెలంగాణకు చెందిన మూడు యూనివర్సిటీలతో ఎంఓయూలు కుదుర్చుకోవాలని యోచిస్తోందన్నారు. ప్రొఫెసర్ (డా.) శ్రీ కృష్ణ దేవరావు, వైస్ ఛాన్సలర్, నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, హైదరాబాద్ మాట్లాడుతూ నల్సార్ విశ్వవిద్యాలయం సిల్వర్ జూబిలీ వేడుకలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు సిటీ సెంటర్ ను ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర నూతన ముఖ్య మంత్రి నల్సార్ యూనివర్సిటీ కార్యాల పల పట్ల మంచి ఆసక్తి కనబర్చినట్లు తెలిపారు. విశ్వవిద్యాలం లో ఆర్బిట్రేషన్ సెంటర్ మరియు మీడియేషన్ సెంటర్ ను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మోసం

- ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డిని రహస్యంగా ఎవరు కలిశారు?
- పార్టీకి ద్రోహం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు
- మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



**తాండూరు జనవరి 7 (జనంసాక్షి) :** అమలుకు నోచుకోని ఆరుగ్యారెంటిలతో కాంగ్రెస్ పేద ప్రజలను మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విమర్శించారు.ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలుపుతూ మాట్లాడారు.ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు గ్యారెంటీలను అమలు చేశామని చెప్పడం విడ్డూరమన్నారు. వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలు, వికలాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఆసరా లబ్దిదారులంతా కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేశామా అని బాధపడుతున్నారని, ఆసరా పింఛన్ లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నెల రోజులలో ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన గొప్పతనం ఇది దళితబంధును రద్దు చేశారని, దళితులు ఏం పాపం చేశారని ఈ పథకంను పక్కన పెట్టారని ప్రశ్నించారు. ఈ పథకం కింద తాండూరు నియోజకవర్గంలో 14 వేల మంది లబ్దిదారులు ఎంపికయ్యారని, లబ్దిదారుల జాబితాను అధికారులే విచారణ చేసి సిద్ధం చేశారని, మరి గృహలక్ష్మీ పథకంను ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. గొల్లకుర్మల కొరకు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సబ్సిడీ గొర్రెల పథకంను కూడా పక్కనపెట్టారని, వారికి వెంటనే సబ్సిడీ గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల పేర్లను మార్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ధరణి పేరును భూమాతగా మాతా శిశు ఆరోగ్యంగా, రైతుబంధు పేరును రైతుభరోసా చేశారని, ఆసరా పింఛన్ పథకంను చేయూత అంటున్నారని, గృహలక్ష్మీ పథకంను ఇందిరమ్మ ఇళ్ల పథకంగా మార్చారని, ప్రగతిభవన్ ను ప్రజాభవన్ గా మార్చారని పేర్లు మార్చడం వల్ల లాభం ఏంటని ప్రశ్నించారు. టఫ్ ఐడిసి కింద తాండూరు పట్టణంను వరదల నుంచి కాపాడేందుకు రూ.16 కోట్లతో చిలుకవాగు డ్రైన్ నిర్మాణంకు నిధులు తీసుకవచ్చానని, దాన్నీ రద్దు చేశారని, ఇదే జరిగితే తాండూరుకు వరద ముప్పు తప్పదని హెచ్చరించారు. స్మశానాల అభివృద్ధికి టఫ్ ఐడిసి నుంచి రూ.1.35 కోట్లను తీసుకవచ్చానని, దాన్నీ రద్దు చేశారని, ఆదర్శనగర్ లోని థీమ్ పార్కు అభివృద్ధికి టఫ్ ఐడిసి కింద రూ.6 కోట్లు మంజూరు చేయించానని, దీన్నీ రద్దు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు మార్చుకోకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని, తాండూరు, వికారాబాద్, కొడంగల్ లో బిఆర్ఎస్ అభ్యర్థులు ఎందుకు ఓడిపోయారు అనేది అందరికి తెలుసన్నారు. ఎన్నికల సమయంలో హైదరాబాద్ లో రేవంత్ రెడ్డిని రహస్యంగా ఎవరు కలిశారు అనేది త్వరలో వెల్లడిస్తామన్నారు. తాండూరు, వికారాబాద్ లలో బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి గిఫ్ట్ గా ఇస్తానని రేవంత్ రెడ్డితో చెప్పిందెవరని, పార్టీ అధిష్టానంకు అన్ని విషయాలు తెలుసు సమయం వచ్చినప్పుడు పార్టీ పెద్దలు మాట్లాడుతారని తెలిపారు.

# సమాజ మార్పులో విద్యార్థి యువత సమరశీల పాత్ర నిర్వహించాలి

- యంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




**వరంగల్ ఈస్ట్, జనవరి 07 (జనం సాక్షి) :** అఖిలభారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య అఖిలభారత ప్రజా తంత్ర విద్యార్థి సమాఖ్య ల సంయుక్త రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం కామ్రేడ్ పల్లె మురళి, వస్కుల గోపి ల అధ్యక్షతన ఓంకార్ భవన్ అండర్ బ్రిడ్జి వరంగల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ గాదగోని రవి మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని, ఉద్యోగ నియామకాలు చేపట్టుతామని అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజల చేత తిరస్కరణకు గురైంది అని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం నిరుద్యోగ భృతి రూపాయలు 4 వేలు, ఉద్యోగ నియామకాలు చేపట్టుతామని ప్రకటించారని తక్షణమే ఉద్యోగ నియామకాలు పై దృష్టి కేంద్రీకరించి ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి ప్రభుత్వ రంగం లో ప్రోత్సహించి ప్రైవేటు రంగం రద్దు చేయాలని కామన్ స్కూల్ విద్యావిధానం, వృత్తి విద్యావిధానం ప్రవేశ పెట్టాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి శాస్త్రీయ పద్ధతుల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అపుడు మాత్రమే ప్రజా విశ్వాసం నూతన ప్రభుత్వం ఎడల ప్రజలకు ఏర్పడుతుంది అని గాదగోని రవి అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దరపు రమేశ్ , రాష్ట్ర ప్రధనకార్యదర్శి గడ్డం నాగార్జున , రాష్ట్ర ప్రధనకార్యదర్శి వనం సుధాకర్ రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రవి, నీల రవీందర్ రాష్ట్ర కోశాధికారి పోతుగాంటి కాశీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వస్కుల భారత్, రాష్ట్ర కమిటి సభ్యులు జన్ను రమేశ్, మార్తా నాగరాజు, బిందు పిట్టల సాయి కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు వస్కుల కిరణ్ గోవర్ధన్ రాజు ఐతం నగేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీలు కోసం దరఖాస్తు చేసుకున్న శివుడు!

- శివుని పేరు మీద దరఖాస్తు తీసుకున్న అధికారులు



**భీమదేవరపల్లి, జనవరి 07(జనం సాక్షి) :** ముత్తారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనలో శివుడి పేరుమీద వచ్చిన దరఖాస్తు తీసుకున్న అధికారులు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం లో శివుడి పేరుతో అభయహస్తం దరఖాస్తు రావడం పలువురిని ఆశ్చర్యపరిచింది. ఆఖరి రోజు శనివారం దరఖాస్తుల్లో ముత్తారం గ్రామ స్తుడు ఏనుగు వెంకట సురేందర్రెడ్డి శివుడి పేరుతో దరఖాస్తు చేశాడు. దరఖాస్తుదారు పేరు: శివుడు, భార్య పేరు: పార్వతీదేవి, కుమారుల పేర్లు: కుమారస్వామి, వినాయకు డిగా రాశాడు. అందులో గృహలక్ష్మి, గృహజ్యో తి, రైతుబంధు, ఇందిరమ్మ గృహానికి దరఖా స్తు చేసినట్లు ఉంది. అధికారులు దరఖాస్తు తీ సుకున్నట్లు రశీదు కూడా ఇవ్వడం గమనార్హం.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
08 జనవరి 2024

# కుల వృత్తులే ఆధారం

ఆనాటి వృత్తులు ఈ నాడు లేవు
కులవృత్తులు.... కూలిపోతున్నాయి
దశాబ్దాలు దాటినకొద్ది
అన్నీ వృత్తుల అందాలు
నిశ్శబ్దమై నిలిచిన వృత్తులు...
తాడిత పీడిత బతుకులు
ఎత్తిన కోడవాలి దించక
పట్టిన నాగలి విడవక
జాలరిపగ్గం తడవకా
కర్షక వీరుల చమటతో తడిసిన...
కొలిమిలో కాలిన కమ్మరి
సమ్మెట పోటుతో సాగదీయక
ధర్మ చక్రమయి తిరిగిన కుమ్మరి
నిగ్గుతేల్చిన మగ్గం నేత
కార్మిక శక్తులు కడుపునింపగా...
అనేక వృత్తులు ఆసరకగా
మీరులేనిదే లేదు లోకం

మీరుంటేనే అందరికి సుఖం
మీతోనే నిండుతనం

వినూత్న రీతిగా వివిధ వృత్తులు
లోకానికి అన్నంపెటే దాతలు
దేశాన్నికి వెన్నుముకలు
ఎన్నాళ్ళైన మీదే గెలుపు
ఎన్నేలున్నమీదే రాజ్యం
నిత్యం మిమ్ము పూజిస్తానే సుఖం
నేను వృత్తిని మీపాలిటీ
జీవనభృతిని అనే నినాదం పుట్టాలి...
మనసున మమత నిండిన వారు
ఆత్మప్రయోగం చేసినవారు
విశాలమైన మనసున్నోళ్ళు
విశ్వానికి మిత్రులై నారు
శ్రమ దోపిడీ ఎక్కువైంది
చెలరేగిన స్వార్థపు వ్యవస్థ

రణరంగం బతుకైంది
చదరంగం చేరువైంది
ఆర్తవ్యర్థమై పడివున్న
కులవృత్తులకు చదలుపట్టినవి
నేటితరానికి చెప్పండి
నాటివృత్తుల సంగతి
రేపటితరానికి అందనివృత్తి
వృత్తులపైన కత్తులు దుస్తే
బతుకుల మీద మట్టి పడ్డట్లే
అనగారి పోతున్న
కుల వృత్తులను బతికించు కోండి
ఒకోక్కరి అంతరంగాన్ని
తెలుసుకోండి...
ఐక్యమత్యమై నిలిచినవారు
ఆనందంగా బతికేవారు
ఉదయమే వృత్తిలో
సూర్యుళ్ళై నిలుస్తారు

తిరుగబడుతున్న కాలంతో
నిత్యం పోటీ పడతారు
ఇప్పుడు ప్రపంచీకరణతో
కలుపు మొక్కల పెరికేస్తున్నారు
అన్నీవృత్తులను మింగేస్తుంది
తమ స్వాశక్తితో నిలిచే వారు
చైతన్య కిరణాలై వెలిగేవారు
శ్రమజీవుల చమటతో తడిసిన నేల
సస్య శ్యామలమై నిండుతుంది
అందుకే కులవృత్తులను
కాపాడుకుందాం
పల్లెను ప్రగతి మార్గంలో నిలబెట్టుద్దాం

**అంబటి నారాయణ**
**నిర్మల్**
**9849326801**

# చలిపులి

అమానుషంగా
గాయపర్చి
భయవిహ్వల
వాతావరణం సృష్టిస్తే
పారిపోవడమా ?
బీభత్సం తలుచుకొని
చాటుమాటులో
తలదాచుకోవడమా ?
మఫ్లర్ స్వెట్టర్ ఏవిలేవు
ఒకేఒక మానం కాపాడే
గోచి
అయినా
భయపడ్డవానికే గజ
గజ
దాకున్నవాడికే వజ వజ
బతుకుబాటలో నిత్యం
ఎదురయ్యే ఘర్షణల
ముంగిట
ఏపాటి ఈ చలిముల్లు
మెతుకువేటలో
అనునిత్యం ఎదురొచ్చే
సంఘర్షణల
వాకిట ఏ మేటి ఈ
చలివిల్లు
చల్లగాలిలో
యేటివాలులో సుఖంగా
సాగిపోయే
పడవ ప్రయాణపు
జీవితం గూర్చి కలలేల ?
వాసంత హేమంత
ప్రళయ మారుత
ఝంఝా శిశిర
ఋతుచక్రం
కాసుల తిరకాసుల
హేళల కాలనాగుల
కామలీలల
కలబోసిన కాలచక్రం
నుతించిన రచించిన
స్పృశించిన
ప్రాణికి
పరమపదసోపానమార్గమే
ధర్మచక్రం

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

## చదువుల తల్లి సావిత్రి బాయి పూలే

మహారాష్ట్రలో జన్మించిన సావిత్రిబాయి పూలే
మహిళా లోకానికి ఒక వెలుగు సావిత్రిబాయిపూలే
పిడిత వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి
మహిళలకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే!!!
మానవతా విలువల కోసం
పోరాడిన మహిళ
విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ
సావిత్రిబాయి మహా శక్తి రచయిత్రిగా మంచి వక్తగా
భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు!!!
మహిళలను చైతన్యం చేసిన నాయకురాలు
నిమ్న వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి
మహిళలకు ఒక దిక్సూచి సావిత్రిబాయి పూలే
మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం
సావిత్రిబాయి
సమాజమే తన ఇల్లు గా భావించిన సావిత్రిబాయి!!!



**దేవులపల్లి రమేశ్,**
**నంగునూర్, సిద్దిపేట జిల్లా**
**9963701294**

# నీతిగల యూట్యూబర్‌లకు ఆదరణ!







భారత్ లో నీతి, నిజాయితీ గల యూట్యూబర్ల కు ఆదరణ పెరుగుతున్నది. ప్రజల పక్షం వహించి, పాలకుల వైఫల్యాలను ఎండ గట్టే వారికి నీరాజనం పలుకు తున్నారు. సోషల్ మీడియా వేదికగా రాజకీయ పార్టీ ల మద్దతు దారుల అకృత్యాలు చూస్తున్నాం. తాజాగా ఉత్తర్ ప్రదేశ్ లోని ఒక యూనివర్సిటీ క్యాంపస్ లో ఒక యువతి పై బీజేపీ ఐటి సెల్ నిర్వాహకుల అగత్యం వెలుగు చూసింది. ఇలాంటి వారిదే రాజ్యం అయిన నేపథ్యంలో జాతీయ మీడియా సైతం ఇలాంటి విషయాలు బయటకు తెలియకుండా కప్పి పెడుతున్న నేపథ్యంలో యూట్యూబర్ల ద్వారా ఈ ఘోర సంఘటన వెలుగు చూసింది.నిజాయితీ గా ఇలాంటి విషయాలను బయట పెట్టి ప్రభుత్వం ను నిల దీసిన,దేశంలో ఒకప్పుడు ప్రజల ఛానల్ గా జాతీయ స్థాయిలో నిలిచిన ప్రనోయ్ రాయ్ కి చెందిన ఎన్డిటీవీ నీ గౌతమ్ అదాని కొనుగోలు చేసి ప్రభుత్వ ఒడిలో మీడియా గా మార్చేశారు. ముందు దాదాపు ఏడాది క్రితం ప్రైమ్ టైం రవీశ్ కుమార్ ఎన్డిటీవీ ని వదిలేసి యూట్యూబ్ పెట్టుకున్నారు. చాలా తక్కువ సమయం లో రవీష్ కుమార్ అఫిషియల్ యూట్యూబ్ కు 80 లక్షల సబ్స్క్రయిబర్స్ వచ్చేసారు. భారతదేశం లో ఒక యూట్యూబ్ ఛానల్ కు అతి తక్కువ సమయంలో ఇంతమంది సబ్స్క్రయిబర్లు లభించడం చిన్న విషయం కాదు. ఇప్పుడు తాజాగా రవీష్ కుమార్ బయటకు వెళ్లిన తర్వాత ఎన్డిటివికి కొంత ఊపిరి పోస్తున్న సంకేష్ ఉపాధ్యాయ, సౌరబ్ శుక్ల లు బయటకు వచ్చేసారు. దాదాపు క్రీమ్ ఉన్న ప్రజా ఆదరణ గల జర్నలిస్ట్ లందరు బయటకు వచ్చేసినట్లు ఉంది. సౌరబ్, సంకేత్ లు ఇద్దరు కలిసి ఇప్పుడు ది రెడ్ మైక్ పేరిట యూట్యూబ్ ఛానల్ ప్రారంభించారు. వారం లోపే దీనికి 4 లక్షల మందికి పైగా సబ్స్క్రయిబ్ చేసే సారు. లక్షల మంది ఛానల్ ను చూస్తున్నారు.రెడ్ కలర్ అనేది జీవితానికి ఒక ప్రతీక, నమ్మకం, విప్లవం, ఒక సంఘర్షణ, ఒక ప్రేమ, జీవితం అందుకే ఆ పేరు పెట్టినట్లు కనిపిస్తున్నది.సంచలనాలు, ప్రసిద్ధి, ఫేమస్ ల కన్నా మాటలలో నిజం, నేల మీది నిజం చెప్పే జర్నలిస్ట్ లకు తిప్పలు తప్పవు!సమాజం లో అన్యాయం వైపు నిలబడి పోరాడే విద్యార్థులు, నిరుద్యోగ యువకులు, కార్మికులు, కూలీలు, రైతులు, కూలీలు, మహిళలు, క్రీడా కారులు, ఇలా అన్ని వర్గాల ప్రజల కోసం పని చేసే వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుంది!అందుకే యూట్యూబ్ లు సక్సెస్ అవుతున్నాయి. ప్రజలు మెయిన్ స్ట్రీమ్ మీడియా ఛానల్స్ కన్నా ఎక్కువ యూట్యూబ్ ల నే నమ్మే పరిస్థితి వచ్చింది. యూట్యూబ్ ల మీద కూడ ఆంక్షల కు కేంద్రం ఇప్పుడు పూనుకుంటున్నది.నిజం ను తమకు వ్యతిరేకం అనుకునే పరిస్థితి ఉన్నది. అబద్ధం ను పదే పదే ప్రచారం చేసే జాతీయ ఛానల్స్ కు ఇప్పుడు యూట్యూబ్ జర్నలిస్ట్ లు రవీష్ కుమార్, అభిసార్ శర్మ, పుణ్యప్రసూన్, ఆర్ఫా ఖానం, సాక్షి, అజిత్ అంజుమ్, బాషా, లాంటి వారు అంటే గిట్టదు. ప్రధానంగా బీజేపీ శ్రేణులు వీరిమీద కక్ష కట్టి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ది వైర్, న్యూస్ క్లిక్ ల మీద ఐటి దాడులు కూడ చేసిన దాఖలాలు ఉన్నాయి. యూట్యూబర్స్ ను అదుపులో పెట్టాలని, వారి అనుకూల యూట్యూబర్స్ మీటింగులు కూడ పెట్టారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన ఛానల్ ను సబ్స్క్రయిబ్ చేయాలని విజ్ఞప్తి చేసే పరిస్థితి వచ్చింది. నిజం చెప్పే, రాసే జర్నలిస్టులు పిడికెడు మాత్రమే ఉన్నా, పుట్టెడు అబద్ధం చెప్పే, రాసే వారు వారితో తట్టుకో లేక పోతున్నారు.

ఆగం, ఆగం అయిపోతున్నారు. నిజం ను చెప్పే వారు, తప్పును తప్పు అనే వారు ఇబ్బందులను ఎదురుకునే పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ ఈ రంగం లో మార్పు కోసం, దేశంలోని నిరుద్యోగ, నిరుపేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో మార్పు కోసం, కుళ్ళిన, అవినీతి,అశ్రిత పక్షపాత రాజకీయం కు వ్యతిరేకం గా, అందులో ను మార్పు ను ఆశిస్తూ పని చేస్తున్న, కలం చేత బూని, గళం ను ఎక్కు పెడుతున్న,పవిత్రమైన జర్నలిజం తమ జీవితం గా బతుకుతున్న వారికి ప్రజల మద్దతు ఉండాలి!వారికి అండదండలు గా నిలవాలి!నాగేశ్వర్, మల్లన్న, రఘు, తులసి చందు,ఇలా ఇంకా ఎందరో హైదరాబాద్ కేంద్రం గా, జిల్లాల లోనూ యూట్యూబర్లు ప్రజల వైపు నిలబడి తమ గొంతు వినిపిస్తున్నారు. ప్రముఖ జర్నలిస్టు, మన సామాన్య శాస్త్రం, తెలుపు టీవీ ఎడిటర్, కందుకూరి రమేష్ బాబు లాంటి జనం గుండె చప్పుడు, సజీవ చిత్రాల ఫోటో గ్రాఫర్, పేస్ బుక్,వెబ్ సైట్ లో,విను తెలంగాణ పేరిట వస్తున్న నేల మీది నిజాల కదనాలు నిత్యం నిజాయితీ గా, నిజం చెబుతూ, దాని వెంటే లక్ష్యంగా నిలబడే వారు, యూట్యూబర్లు జిందాబాద్!



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

# లక్ష్యాన్ని చేరుకున్న ఆదిత్య ఎల్-1

**"భారత్ మరో మైలురాయిని సృష్టించింది. భారత దేశ మొట్టమొదటి సోలార్ అబ్జర్వేటరీ ఆదిత్య-ఎల్1 గమ్యస్థానానికి చేరుకుంది. అత్యంత సంక్లిష్టమైన మరియు జటిలమైన అంతరిక్ష యాత్రలను విజయవంతం చేయడంలో మన శాస్త్రవేత్తల అంకితభావానికి ఇది నిదర్శనం." ఆదిత్య యల్1 వ్యోమనౌక విజయవంతంగా నిర్దేశిత లగ్రాంజ్ పాయింట్ (యల్ 1) కి శనివారం సాయంత్రం నాలుగు గంటలకు చేరిన తరువాత మన దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు చేసిన ట్వీట్ ఇది. ఈ రోజు కోసం ఆయన ఎంతలా ఎదురు చూసారో ఈ ట్వీట్ నుండి మనం తెలుసుకోవచ్చు. సోలార్ అబ్జర్వేటరీ స్పేస్‌క్రాఫ్ట్, ఆదిత్య-యల్ 1 యొక్క హాలో-ఆర్బిట్ ఇన్సర్షన్ జనవరి 6, 2024 న సాయంత్రం నాలుగు గంటలకు పూర్తి చేయబడింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఆదిత్య-ఎల్1 వ్యోమనౌకను విజయవంతంగా గమ్యస్థాన కక్ష్యలోకి చేర్చింది.**



భారతదేశపు తొలి సోలార్ మిషన్ ఆదిత్య యల్ 1 సెప్టెంబరు 2, 2023న ప్రయోగించబడిన 127 రోజుల తర్వాత జనవరి 6న యల్ 1 పాయింట్‌కి చేరుకుంది. ఆదిత్య యల్ 1 అంతరిక్ష నౌక యొక్క కక్ష్య అనేది ఆవర్తన హాలో కక్ష్య. ఇది భూమి నుండి సుమారు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో నిరంతరంగా కదులుతున్న సూర్య-భూమి రేఖపై సుమారు 177.86 భూ రోజుల కక్ష్య వ్యవధిలో ఉంది. ఈ హాలో కక్ష్య అనేది సూర్యుడు, భూమి మరియు అంతరిక్ష నౌకను కలిగి ఉన్న యల్ 1 వద్ద ఆవర్తన, త్రిమితీయ కక్ష్య. ఈ నిర్దిష్ట హాలో కక్ష్య 5 సంవత్సరాల మిషన్ జీవితకాలాన్ని నిర్ధారించడానికి ఎంపిక చేయబడింది. ఆదిత్య యల్ 1 మిషన్ అనేది సూర్యుని యొక్క క్రోమోస్పిరిక్ మరియు కరోనల్ డైనమిక్స్‌ను పరిశీలించడం మరియు అర్థం చేసుకోవడం కోసం లాగ్రాంజియన్ పాయింట్ యల్1 వద్ద ఒక భారతీయ సౌర పరిశీలనా కేంద్రం. అంతరిక్ష సంస్థ చీఫ్ ఎస్ సోమనాథ్ ఈ రోజు ఈ ప్రయోగం సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు అని పేర్కొన్నారు. చివరి స్థానానికి చేరుకోవడం ఎల్లప్పుడూ ఆత్రుతతో కూడిన క్షణం. ఊహించినట్లుగానే జరిగింది. చాలా సంతోషంగా ఉన్నాం అని అన్నారు. ఈ మిషన్ సంక్లిష్టమైనది అని తాము సంక్లిష్టతను ఖచ్చితంగా అధిగమించామని ఇస్రో చీఫ్ చెప్పారు. పేలోడ్‌లు బాగా పని చేస్తున్నాయి. కానీ ఇప్పుడు డేటా నమ్మదగినది మరియు ఉపయోగించదగినది అని నిర్ధారించుకోవడానికి పేలోడ్‌లపై ఇంకా చాలా పనులను చేయవలసి వుందని మరియు ఇది ఇప్పటి నుండే ప్రారంభమవుతుందని ఆనందంతో సోమనాథ్ గారు చెప్పారు. ఈ ప్రయోగ పూర్వాపరాలు ఒకసారి చూస్తే...చంద్రయాన్ 3 మిషన్ విజయవంతం అయిన తరువాత మన శాస్త్రేత్తల దృష్టి అంతా సూర్యుని మీద పడింది. సెప్టెంబరు 2 వ తేదీన శ్రీహరికోట లోని సతీష్ థావన్ స్పేస్ సెంటర్ నుండి ఆదిత్య ఎల్ 1 అనే నౌకను పి ఎస్ ఎల్ వి సి 57 వాహక నౌక ద్వారా అంతరిక్షంలోకి ప్రయోగించారు. దీని జీవితకాలం ఐదు సంత్సరాలు. ప్రస్తుత పరిస్థితులలో సూర్యుని దగ్గరకు అంతరిక్ష వాహనాన్ని పంపించలేము. ఎందుకంటే సూర్యుడు ఒక నక్షత్రము. ఈ విశ్వంలో కోట్లాను కోట్ల నక్షత్రాలు ఉన్నాయి. మనకు దగ్గరలో ఉన్న నక్షత్రము సూర్యుడు మాత్రమే. అందుకే సూర్యుని పరిస్థితిని అధ్యయనం చేస్తే ఇతర నక్షత్రాల గుట్టు కూడా తెలుసుకోవచ్చు. 1868లో ఆగస్టు 18న సూర్యగ్రహణం సందర్భంగా జూల్స్ జాన్సన్ అనే ఫ్రెంచ్ శాస్త్రవేత్త సూర్యుడు లో హీలియం అనే మూలకము ఉందని కనుగొన్నాడు. సూర్యుడు తన లోపలి భాగంలో అణు కలయిక ద్వారా శక్తిని ఉత్పత్తి చేస్తాడు మరియు దాని బయటి పొరల నుండి విడుదల చేస్తాడు. ఫోటోస్పియర్ పరారుణ కాంతిని విడుదల చేస్తుంది. పైన క్రోమోస్పియర్ ఉంది. ఇంకా ఎక్కువ మిలియన్ డిగ్రీల సెల్సియస్ హాట్ కరోనా ఉంది. ఇందులోని ప్రక్రియలు ఇంకా పూర్తిగా అర్థం కాలేదు. అంతేకాకుండా ఇది అతినీలలోహిత మరియు ఎక్స్-రే రేడియేషన్‌ను కూడా విడుదల చేస్తుంది. సూర్యుడు నుండి విద్యుత్ చార్జ్ చేయబడిన కణాలను కూడా నిరంతరం ప్రవహిస్తాయి. దీనిని సౌర గాలి అని పిలుస్తారు. సౌరవాయు ఆవర్తనాన్ని సుదూరం నుండి పరిశీలించడానికి , సూర్యుని వెలుపల ఉన్న పొరలు, సౌర శక్తి కణాలు, వేరు వేరు తరంగ పౌనః పున్యాల వద్ద ఫోటోస్పియర్ ( కాంతి మండలం), క్రోమోస్పియర్ ( వర్ణ మండలం) , కరోనా వలయంలో పెరుగుతున్న వేడి వంటి వాటిపై అధ్యయనం చేసేందుకు గ్రహణాలు వంటివి పరిశోధనలకు అడ్డంకిగా మారకుండా భూమికి సుమారుగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లెగ్రాంగ్జియన్ పాయింట్ 1 చుట్టూ ఉన్న కక్షలోకి నౌక విజయంగా చేరుకుంది. లెగ్రాంజ్ పాయింట్ యొక్క ప్రత్యేకత ఏమిటంటే అక్కడ చిన్న వస్తువు కూడా స్థిరంగా ఉండగలుగుతుంది. ఇక్కడ భూమి సూర్యుడు యొక్క గురుత్వాకర్షణ బలాలు సమానంగా ఉంటాయి. సూర్యునికి భూమికి మధ్యలో ఇటువంటి పాయింట్లు ఐదు ఉంటాయి. యల్ 1 అనేది మొదటి లాగ్రాంజియన్ పాయింట్‌ని సూచిస్తుంది. అటువంటివి ఐదు పాయింట్లు ఉంటాయి. ఈ అంశాలను 19వ శతాబ్దంలో స్విస్ గణిత శాస్త్రజ్ఞుడు లియోన్‌హార్డ్ ఆయిలర్ మరియు ఇటాలియన్-ఫ్రెంచ్ గణిత శాస్త్రజ్ఞుడు జోసెఫ్-లూయిస్ లాగ్రాంజ్ సిద్ధాంతపరంగా కనుగొన్నారు. అందులో ఎల్ 1 అనే పాయింట్ వద్దకు ఇప్పుడు మనము ప్రయోగించిన వ్యోమనౌక చేరుకుంది. ఈ పాయింట్ నుండి పరిశోధనా సమయంలో గ్రహణాలు వంటి ఇతర అడ్డంకులు ఏమీ లేకుండా నిరంతరం సూర్యుణ్ణి పరిశీలించే సౌలభ్యం ఉంది. ఆదిత్య యల్ 1 లో ఏడు పేలోడ్లు ఉన్నాయి.

1475 కిలోల బరువున్న ఈ నౌకలో పేలోడ్ల బరువు కేవలం 244 కిలోలు మాత్రమే. ఈ పేలోడ్లలో మొదటిదైన విజిబుల్ ఎమిషన్ లైన్ కరోనాగ్రాఫ్ సూర్యుని నుండి ప్రసరించే కాంతి ప్రభావ అధ్యయనాన్ని, రెండవదైన సౌర అతినీలలోహిత ఇమేజింగ్ టెలిస్కోప్ 200-400 నానో మీటర్ల తరంగదైర్ఘ్యం పరిధి మధ్య సూర్యుడిని మరియు 11 ఫిల్టర్‌లను ఉపయోగించడం ద్వారా సౌర వాతావరణంలోని వివిధ పొరల పూర్తి డిస్క్ చిత్రాలను అందించడం, మూడవది ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పెరిమెంట్ సౌర గాలి యొక్క వైవిధ్యం మరియు లక్షణాలను అలాగే దాని పంపిణీ మరియు వర్ణపట లక్షణాలను అధ్యయనం చేయడం, నాల్గవదైన ఆదిత్య ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజీ సౌర గాలి మరియు దాని శక్తి పంపిణీ యొక్క కూర్పును అర్థం చేసుకోవడానికి, ఐదవదైన సోలార్ లోఎనర్జీ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్ సోలార్ కరోనా యొక్క సమస్యాత్మకమైన కరోనల్ హీటింగ్ మెకానిజం అధ్యయనం కోసం , ఆరవదదైన హై ఎనర్జీ యల్ 1 ఆర్బిటింగ్ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్ సౌర కరోనాలో డైనమిక్ ఈవెంట్‌లను గమనించడానికి మరియు విస్ఫోటనం సంఘటనల సమయంలో సౌర శక్తి కణాలను వేగవంతం చేయడానికి ఉపయోగించే శక్తిని అంచనా వేయడానికి , ఏడవడదైన మాగ్నెటోమీటర్ అంతర్ గ్రహ అయస్కాంత క్షేత్రం యొక్క పరిమాణం మరియు స్వభావాన్ని కొలవడానికి ఉపయోగపడతాయి. వ్యోమనౌక మొదటి లాగ్రాంజ్ పాయింట్‌లో ఉండటంతో, ఈ పేలోడ్ సూర్యుడిని అంతరాయం లేకుండా నిరంతరం గమనిస్తూ ఉంటుంది. ఇలాంటి విజయవంత ప్రయోగాలు మరెన్నో చేసి మనదేశ గౌరవాన్ని విను వీధుల్లో మన శాస్త్రవేత్తలు ఎగురవేస్తారని కోరుకుందాం. జై భారత్....జైజై భారత్...భారత్ మాతాకీ జై....



**జనక మోహన రావు దుంగ**
**యం.యస్సీ , బి.యడ్**
**అధ్యాపకుడు,ఆమదాలవలస**
**8247045230**

# తొలి గురువు సావిత్రి పూలే

అక్షర సారధి.. "
తొలిమహిళా ఉపాధ్యాయురాలు
సావిత్రి బాయి పూలే
ఓ అద్భుత గురువు...
ఆ పాదాలను పూజించాలి
ఆమె మహిళలకు ఓ బోధివృక్షం!!...
అక్షరాలతో మహిళలు మనసును ...
విస్తరింప జేసి విజ్ఞానసౌధం వైపు నడిపి
!!...
అక్షరాలదారుల్లోఅనంతభావాన్ని
చూపించి...
అక్షరాలు రాని ఎడారి గుండెలని
సరికొత్త భావంతోస్పృశించేలా చేసింది !!

ఆ గురువే మహిళలకు ఓ ఇతిహాసం!!...
ప్రకృతి పుస్తకాన్ని తెరిపించి పసందైన
పదాలకు
పదును పెట్టించి జీవిత సత్యాలను
నేర్పించి
అదును చూసి సమైక్యతకు
పదునుపెట్టించి
అజ్ఞాన మూఢనమ్మకాలను తరిమీ
కొట్టించింది !!....

తరతరాల చరిత్రలో
తరగని గుణాలనెన్నో చూపించి !!...
లోకంపోకడను తనకళ్ళతో చూపించి...
మనసుతో ముడివేసి...
మమతల వడిలో కూర్చోబెట్టి...
సంస్కార గుణవంతురాలానుగా
తీర్చిదిద్దింది !!...

మాటల కనికట్టుతో కట్టేసి కనువిందుచేసే
ఎన్నో దృశ్యాలను చూయించి...
అక్షరాలతో మనసుకు విందుచేసి...
వింత లోకాల్లో అక్షరపుంతల్ని తొక్కించేలా
చేసింది !!...

ప్రపంచపు వింతల్ని మానవీయ
విలువల్ని...
అందరిలో సమానత్వపు వెలుగుల్ని...
ఆచరించి చూపి ముందుకు నడిపించింది
!!...
అందుకే... ఆమే విజ్ఞాన కాంతి
పుంజం!!...
మనలో నిలిచిన ఓ క్రాంతి దీపం!!...

అక్షరం మొలకెత్తే విధానం చూపింది !!...
మన గుండెలో చొరబడి సత్యాన్ని దర్శించే
వినూత్న దృష్టిని అలవరచగలిగింది !!...
సమస్త బాధలను బరిస్తూ...
వెన్నెల జలతారులోపారే సెలయేరులను..
దర్శించేలా చేసింది పూలే !!....

ఎందరేందరిలో ఎన్నో జ్ఞాన జ్యోతులను
వెలిగించి..
సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపునీగా
నిలిచింది!!..
ప్రతినిత్యం ఓ అద్భుత కృత్యం
ఆవిష్కరిస్తుంది!!...

గురువు చూపిన గమ్యం సుసంపన్నం!!...
మహిళలోని చెడుశక్తులను
పట్టేసి కట్టేసి దూరంగా నెట్టేసింది !!...
బతుకు ఏడారిని ఓ పచ్చని మాగాణిగా
మార్చేసింది!!...

స్వేదం చిందించకుండా...
రుధిరం పొంగించకుండా...
సునాయాసంగా అక్షరాకృతిని
పటిష్టమైన జాగృతిగా మలుచగలిగింది
!!...
ఎన్నోతప్పిదాలను తిప్పికొట్టి
తప్పటడుగులను సరిచేసి...
కలిసొచ్చిన కాలానికి నడిచొచ్చిన
గురువుగా...
మన అంతరంగాన ఓ ఆరాధ్యదైవంగా
నిలిచి పోయింది!!...

**అంబటి నారాయణ**
**నిర్మల్**
**9849326801**

# సంక్రాంతిలక్ష్మికి స్వాగతం.. సుస్వాగతం

క్రూరమృగాలు సైతం కారడవుల్లో
కలిసిమెలిసి ప్రశాంతంగా జీవిస్తున్నాయ్
కానీ ఈ మానవ మృగాలెందుకో
మానవత్వం మరచిపోతున్నాయ్

కాలు బయట పెడితే...
ఒంటరిగా కంట పడితే...
వెంటపడి వేధిస్తున్నారే...బాధిస్తున్నారే...
మాయమాటలతో...ప్రేమపేరుతో...
వయసొచ్చిన అమాయకపు
అమ్మాయిల్ని మోసగిస్తున్నారే...
కసాయిలై ప్రవర్తిస్తున్నారే...

కామంతో కళ్ళుపొరలు కమ్మి
కామాంధులౌతున్నారే...
పశువులుగా మారుతున్నారే...
పశువాంఛ తీర్చుకుంటున్నారే...
పచ్చనినోటులాంటి పడుచుపిల్లల
బంగారు భవిష్యత్తును
చిత్తుకాగితం చేసి చించివేస్తున్నారే...

వావి వరుసలులేక
అంధులై కామాధులై
కన్నబిడ్డల్లాంటి పసిమొగ్గలను
చీకటిలో చిదిమేస్తున్నారే...
కన్నతల్లుల్లాంటి పండుముసలుల



జీవితాలతో ఆడుకుంటున్నారే...
జింకలను పులులు వేటాడినట్లు
నిస్సహాయులను చేసి నీచకార్యాలకు
అత్యాచారాలకు అమానుషచర్యలకు
అకృత్యాలకు పాల్పడుతున్నారే...
మానవమృగాలైజి
చిత్రహింసలకు గురిచేస్తున్నారే...

అమ్మా..! ఓ సంక్రాంతిలక్ష్మీ రావమ్మా
రా..!
నీవైనా ఈ మానవమృగాల
బుద్ధిని మార్చరావమ్మా..!
పాషాణ హృదయులైన
పాలకుల్ని కదిలించరావమ్మా..!
అంధులైన అధికారుల
కళ్ళకున్న గంతల్ని విప్పరావమ్మా..!
నీవైనా ఈ అబలల విషాద గాధల్ని
కన్నీటి వ్యధల్ని వినరావమ్మా..!
సృష్టికి మూలమైన ఈ స్త్రీజాతి
వెతలను వేదనలను కడతేర్చవమ్మా..!
అందుకే ఓ సంక్రాంతి లక్ష్మీ..!
నీకు స్వాగతం !సుస్వాగతం !ఘన
స్వాగతం

**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**9110784502**

# బిల్లులు రాక అవస్థలు

## గెలిచిన తరువాత 8 నెలలు చెక్ పవర్ లేదు

- గ్రామ స్వరాజ్యం కోసం సర్పంచుల పదవీకాలం పొడిగించాలి
- ప్రభుత్వానికి సర్పంచుల వినతి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలలో ఆరోగ్యభరితమైన వాతావరణ ఏర్పాటులో,గ్రామాభివృద్ధిలో, ఆర్థికాభివృద్ధి పెంపులో కీలక భూమిక పోషిస్తున్న సర్పంచులు, పాలకవర్గం పనితీరును దృష్టిలో ఉంచుకొని సమాలోచిత నిర్ణయం తీసుకోవాలని సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి.

గడిచిన ఐదు సంవత్సరాలలో ఫిబ్రవరి 2వ తేదీ 2019 రోజున ప్రమాణస్వీకారం చేసిన ప్రస్తుత సర్పంచులు 8 నెలల సమయం వరకు చెక్ పవర్ లేక ఎదుర్కొన్న ఇబ్బందులు రాష్ట్రవ్యాప్తంగా అందరికీ విధితమే, అనంతరం స్థానిక సంస్థలలో ఎంతో ప్రాముఖ్యత చెందిన సర్పంచుల చెక్ పవర్ ను ఉపసర్పంచులతో ఉమ్మడిగా ముడిపెట్టి ఇవ్వడంతో నిరాశా,స్పృహలకు లోనైన స్థానిక సంస్థల మూల స్తంభాల బాధలు వర్ణనాతీతం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుమారు ఏడాదిన్నర కాలం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారిని ముందు వరుసలో ఉండి, ఎక్కడ భయపడకుండా వెనుదిరగక, క్లిష్టమైన పరిస్థితులలో గ్రామాలలో ప్రజలకు అండగా ఉండి పల్లెలను, గ్రామాలను భద్రం చేసుకున్న వేల సర్పంచుల పనితీరు ప్రతి ఒక్కరికి విధితమే.ఐదు సంవత్సరాల మా విలువైన పదవీ కాలంలో 8 నెలలు చెక్ పవర్ లేక, ఏడాదిన్నర పాటు కాలం కలిసి రాక, సరైన సమయంలో నిధులు అందక, ముందుగా ఖర్చు చేసిన పనులకు ఇంకా బిల్లులు రాక, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన నిధులు అందక ప్రస్తుత సర్పంచులు తీవ్ర మనోవేదన గురై నిస్సహాయత వలయంలోకి నెట్టబడ్డారు. “మార్పు కావాలి” అనే నినాదంతో ముందుకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర సర్పంచుల సంఘం ద్వారా వినమ్రంగ విన్నవిస్తూ నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్లిష్టమైన పరిస్థితులలో గ్రామాలలో పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పన మరియు అభివృద్ధి పనులు సర్పంచులు లేకుంటే గ్రామపంచాయతీ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుందని భావించి మూడు పర్యాయాలు 12జూన్1981 నుండి 11జూన్1986 వరకు ఐదు




సంవత్సరాల పదవీకాలం తర్వాత 12జూన్1986 నుండి 30మార్చి1988 వరకు సర్పంచులను పర్సన్ ఇంచార్జీలుగా 31మార్చి1988 నుండి 30మార్చి1993 వరకు ఐదు సంవత్సరాల పదవి కాలం తర్వాత 01ఏప్రిల్-1993 నుండి 22అక్టోబర్1995 వరకు పర్సన్ ఇంచార్జీలుగా, 22 నవంబర్1995 నుండి 21అక్టోబర్2000 వరకు ఐదు సంవత్సరాలు పదవి కాలం తర్వాత 22 అక్టోబర్ 2000 నుండి 23ఆగస్ట్ 2001 వరకు గ్రామాలలో సర్పంచులను పర్సన్ ఇంచార్జీలుగా కొనసాగించారనీ గుర్తు చేస్తున్నారు. గ్రామ వ్యవస్థను కాపాడారు.ముఖ్యంగా గ్రామాలలో ఒక్కసారి పారిశుధ్య నిర్వహణలో, మంచినీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే గ్రామ వ్యవస్థ పూర్తిగా చిన్నాబిన్నమైపోతుందన్నారు. కరోనా కష్టకాలంలో తీవ్రమైన ఒత్తిడికి లోనై ఎక్కడ కూడా వెనుదిరగక అందరికంటే ముందు వరుసలో ఉండి పనిచేయడంతో పాటుగా,ఈరోజు దేశవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలోని పల్లెలు,తండాలు, గ్రామాలు ఎంతో పురోగతి సాధించాయి.గ్రామాలలో అనేకమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.మేము కష్టపడ్డ సందర్భంలో మా గ్రామాలు బాగుండాలి, అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో ఎంతటి విపత్కరమైన పరిస్థితులనైనా ఎదుర్కొని పనిచేయడం జరిగింది. ఇప్పటికీ ఇంకా చేసిన పనులకు బిల్లులు పెండింగులో ఉన్నాయి.విపత్కరమైన పరిస్థితులలో పనిచేసి,సరైన సమయంలో ప్రోత్సహకాలు అందక విలువైన సమయాన్ని కోల్పోయాం. కావున తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతలిసర్పంచుల కాలపరిమితిని రెండు సంవత్సరాలు పాటు పొడగించి గ్రామాభివృద్ధిలో, ప్రజల రక్షణలో, శిక్షకులైన ప్రస్తుత సర్పంచులను పర్సన్ ఇన్చార్జిలుగా నియమించి ప్రోత్సహిస్తారని కోరుతూ వినమ్రంగా విన్నవిస్తున్నారు.

## రాముల వారి అక్షింతలు సమర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి బ్యూరో జనవరి 07 (జనంసాక్షి)

ఈ నెల 22న అయోధ్యలో రాముల వారి విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా రాములవారి అక్షింతలను పంపిణీ చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం వనపర్తి పట్టణంలోని 9 వార్డ్ విద్యానగర్ కాలనీలో గల పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాములవారి అక్షింతలను సమర్పించారు. రాములవారి అక్షింతలను తలపై మోస్తూ ఊరేగింపుగా వెళ్లి ఆంజనేయస్వామి ఆలయంలో సమర్పించారు. అనంతరం ఆలయంలోని పంచముఖి ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో నెలకొన్న సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యేతో పూల మొక్కను నాటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జయసుధ మధు, రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్లా చందర్, చీర్ల ఆంజనేయులు, రాములు, చెంద్రమౌళి, కాలనీవాసులు ఈశ్వర చారి, శశి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిలు ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలోని ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆల శశివర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతునీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్, అల్లిపూరం వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**కోహెడ జనవరి 07 జనం సాక్షి:**



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి సత్తా చాటి విజయ బావుటా ఎగిరేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తంగళ్ళ పల్లి గ్రామం లో ఉన్న 3 భూతు లలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కోహెడ మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం సిద్ధిపేట వెళ్తున్న సమయంలో తంగళ్ళపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆగారు. పార్టీ కార్యకర్త ప్రతి ఒక్కరు నా గెలుపు కోసం కృషి చేశారని వారందరికీ నా కృతజ్ఞతలు అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సమస్యల కోసం, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు పొన్నం ప్రభాకర్ అన్నారు. ఏ సమస్య ఉన్న పైరవీల కి తావు లేకుండా వ్యక్తిగతంగా కలవొచ్చని మంత్రి అన్నారు. అహంకారం అనేది ఉందొద్దని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య, గ్రామ అధ్యక్షుడు బోయిని సంపత్, ఉపాధ్యక్షుడు పులి రాజు, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, బందెల బాలకిషన్, పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది శంకర్, నాయకులు నంగునూరి శ్రీనివాస్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాడిచెర్ల సంపత్ కుమార్, చిగిరి కొమురయ్య, చెప్యాల చంద్రయ్య,పిల్లి అంజయ్య ,పిల్లి లక్ష్మణ్, పిస్క శ్రీనివాస్,కత్తి కనకయ్య, వడ్లకొండ చంద్రం, వెల్ది శేఖర్, యాటేల్లి రాజు, రేవోజు మహేందర్, ఉప్పరపెల్లి నరేశ్, తిప్పరవేని చందు, ఎరవెల్లి ఎల్లయ్య, రాచూరి మల్లేశం,బత్తిని యాద గౌడ్, పులి మధు, గాడిచర్ల రాజు, మహ్మద్ అబ్దుల్ గఫూర్, మద్దెల శేఖర్, పిల్లి నవీన్, పిల్లి అరవింద్, పిల్లి సాయిరాం, పిల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో-ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి

**వనపర్తి బ్యూరో జనవరి07(జనం సాక్షి)**

సంక్రాతి పండగ సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిళ్ళలో ఏర్పాటు చేసిన సిసిఎల్ 8 చెలిమిళ్ల క్రికెట్ లీగ్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి ప్రారంభించారు. అనంతరం క్రిదాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, ఆర్గనైజర్ శివ,దూపం సర్వేష్, కౌన్సిలర్ అశ్విని సత్యా నారాయణ, మాజీ డైరెక్టర్ రాములు, రాములు యాదవ్, బీరం రాజశేఖర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డిసునీల్ కుమార్, వినయ్, శివాసాయి, రాజు, రాజా గౌడ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిషలు కృషి చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**హుస్నాబాద్ రూరల్ జనవరి 07(జనం సాక్షి)**

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాలేదని నాయకులు,కార్యకర్తలు అధైర్యపడకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిషలు కృషి చేయాలని, ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం పోతారం శుభం గార్డెన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడారు.. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని, కాబోయే స్థానిక సంస్థల మరియు పార్లమెంటు ఎన్నికల సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల తరపున ప్రశ్నించాలన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ లోక్ సభ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అధికారంలోలేమని కుంగిపోకుండా ధైర్యంతో ముందుకు సాగి సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు అధికారులు హాజరు కావాలి

**శివ్వంపేట జనవరి 7 జనం సాక్షి:**




వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గత రెండు రోజుల నుండి మండలంలో ప్రారంభమైందని అందులో భాగంగా ఆదివారం దొంతి, చండీ గ్రామాలలో ఈ యాత్ర కొనసాగిందని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మండల ఇన్చార్జ్ అశోక్ సాదుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనీ అన్ని శాఖల ప్రభుత్వాధికారులు ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు హాజరుకావాలని ప్రభుత్వ అధికారులకు తెలియజేశారు. ఒకవేళ ఈ కార్యక్రమానికి హాజరు కాకపోతే, హాజరుకానీ అధికారుల పైన చర్యలు తప్పవని, కేంద్ర ప్రభుత్వానికి వారిపైన ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు నోడల్ ఆఫీసర్, బ్యాంకు మేనేజర్, మండల ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ అధికారులు, వైద్యాధికారులు పశువుల వైద్యులు, అటవీ శాఖ, గ్రామంలోని ప్రభుత్వ అధికారులు, ఏపిఎం, సిసి, సిఎ, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి, ఆశా వర్కర్లు, ఇతర శాఖల అధికారులు అందరు ఈ యొక్క వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు కచ్చితంగా హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భజరంగీ అంజి, పిట్ల సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నాయకులు సురేష్, తేజ, మహేష్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మల్లన్న కల్యాణం

**కొమురవెల్లి జనవరి 07 జనం సాక్షి:**



భక్తుల ఇలవేల్పు కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వధువు తరపున మహాదేవుని వంశస్థులు కన్యాదానం చేయగా వరుడు తరపున పడిగన్న వంశస్థులు స్వీకరించారు. అనంతరం బలిజ మెడలమ్మ గొల్ల కేతమ్మలను మల్లికార్జునుడు పెళ్లాడాడు మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని పీఠాధిపతి సిద్ధ లింగ రాజకేశి కేంద్ర శివాచార్య మహాస్వామి పర్యవేక్షణలో వేద పండితులు ఈ క్రతువును నిర్వహించారు స్వామివారి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు ఈ వేడుకను తిలకించేందుకు మంత్రులు ఎమ్మెల్యేలు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ హాజరయ్యారు.



## ఈ నెల 10 నుంచి కృష్ణ బ్రిడ్జికి మరమ్మతులు

**కృష్ణ జనవరి 7 (జనం సాక్షి)**

మండలం తెలంగాణ కర్ణాటక సరిహద్దులో ఉన్న టైరోడ్ బ్రిడ్జ్ మరమ్మత్తుల కారణంగా 167 జాతీయ రహదారి గుండా వాహనాలు రాకపోకలు ఈనెల 10 తేది బుధవారం తెల్లవారుజామున 5 గంటల నుండి 45 రోజులపాటు నిలిచిపోతున్నాయి. బ్రిడ్జిపై పరిచోట్ల రోడ్డు దెబ్బ తినడం బ్రిడ్జికి కూడా మరమ్మతులు చేయవలసి ఉండడం వల్ల కర్ణాటక ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం రాయచూరు జిల్లా శక్తి నగర్ లో అక్కడి పోలీసు ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నారాయణ పేట జిల్లా నుండి మక్తల్ సీఐ రామలాల్ మాగనూరు ఎస్సై మల్లేష్ ,కృష్ణ ఎస్సై విజయ్ భాస్కర్ వెళ్లారు. ఈనెల 10వ తేదీ నుంచి 45 రోజులపాటు మరమ్మతులు చేస్తున్న కారణంగా కర్ణాటక నుంచి తెలంగాణకు రావలసిన వాహనాలు తెలంగాణ నుండి కర్ణాటకకు వెళ్ళవలసిన వాహనాలు దారిని మళ్లించి గద్వాల్ కొత్తకోట జడ్చర్ల మీదుగా రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టనున్నారు. ఈనెల 10వ తేదీ తెల్లవారుజామున 5 గంటల నుండి ఆదేశాల అమల్లోకి రానున్న నేపథ్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా పోలీస్ అధికారులు వాహనాలు రాకపోకలు మళ్లింపుల పై నిర్ణయాలు తీసుకున్నారు.

## తెలంగాణ గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు..

**హైదరాబాద్, జనవరి 7(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఐదో తరగతి ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహించనున్నట్లు గురుకుల సెట్ కన్వీనర్ నవీన్ నికోలస్ తెలిపారు. పరీక్ష రోజున ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సంబంధిత పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్ష జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును జనవరి 20 వరకు పొడిగిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ సొసైటీల కింద మొత్తం 643 గురుకులాలు ఉండగా.. వీటిల్లో 51,924 సీట్లు అందుబాటులో ఉన్నాయి. బాలికలకు 353, బాలురకు 290 గురుకులాలు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అప్లికేషన్‌తో పాటు బోనఫైడ్ లేదా స్టడీ సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయవల్సి ఉంటుంది. సొసైటీల వారీగా బాలికలు, బాలుర గురుకులాలు, అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య

బాలికలకు 141, బాలురుకు 91 సాంఘిక సంక్షేమ గురుకులాలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 18,560 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

బాలికలకు 46, బాలురుకు 36 గిరిజన సంక్షేమ గురుకులాలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 6,560 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

బాలికలకు 146, బాలురుకు 148 బీసీ సంక్షేమ గురుకులాలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 23,680 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

బాలికలకు 20, బాలురుకు 15 సాధారణ సొసైటీ గురుకులాలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 3,124 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**సీఎస్ఐఆర్- యూజీసీ నెట్ ప్రాథమిక కీ విడుదల**

జాయింట్ సీఎస్ఐఆర్- యూజీసీ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్) డిసెంబర్-2023 ప్రాథమిక కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) తాజాగా విడుదల చేసింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో ఆన్సర్ 'కీ'ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్సర్ 'కీ'పై అభ్యంతాలుంటే జనవరి 8వ తేదీలోగా ఆన్‌లైన్‌లో తెలియజేయవచ్చని ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా 356 కేంద్రాల్లో డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో జరిగిన పరీక్షలకు మొత్తం 2,19,146 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

## బిఆర్ఎస్‌లో తొందరపాటు : ప్రభుత్వాన్ని నిలదీయడం లక్ష్యంగా ప్లాన్

**హైదరాబాద్, జనవరి 07 (జనంసాక్షి):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిప్పటి నుంచి రెండు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన హామీల ప్రకారం మరిన్ని పథకాలను అమలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంపై కాంగ్రెస్ అశ్రద్ద వహిస్తోందంటూ బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అందుకుగాను రేవంత్ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది బీఆర్ఎస్. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. మరి, ఈ నిరసనలు ఎందుకో? దేనికోసమో ఇప్పుడు తెలుసుకుందాం. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ఆందోళనలకు సిద్ధమవుతోంది బీఆర్ఎస్. సిద్ధమవడమే కాదు.. ఆల్రెడీ నిరసనలకు పిలుపునిచ్చేసింది ప్రతిపక్షం. గృహలక్ష్మి, దళితబంధు, గొర్రెల పంపిణీ వంటి సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిందే అంటోన్న బీఆర్ఎస్.. వాటిని రద్దుచేస్తే ఊరుకునేది లేదంటూ వార్నింగ్ ఇస్తోంది. ప్రజలకు లబ్ది చేకూర్చే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడమంటే బలహీనవర్గాలకు తీరని ద్రోహం చేయడమేనని మండిపడుతోంది. పార్టీ నేతలు, శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కేటీఆర్, హరీష్.. ఆయా పథకాలను రద్దుచేస్తే పెద్దఎత్తున నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు లబ్ది చేకూర్చే పథకాలను రద్దుచేస్తే చూస్తూ ఊరుకోబోమంటూ అల్టిమేటం ఇచ్చారు కేటీఆర్. ప్రజాసంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళితబంధు లాంటి పథకాలను కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఒకవేళ ఈ పథకాలను రద్దుచేస్తే మాత్రం పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పట్టణాల అభివృద్ధికి గత ప్రభుత్వం కేటాయించిన నిధులను కూడా నిలిపివేస్తున్నారని మండిపడ్డారు. ఇలాగైతే ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు కేటీఆర్. వీటన్నింటిపై ఎక్కడికక్కడ నిరసనలు తెలపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జులు, ముఖ్య నేతలకు సూచించారు. ప్రజాసంక్షేమం కోసం లబ్దిదారుల తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

## గతంలో చేపట్టిన పథకాలు కొనసాగించాలి

### ఇచ్చిన హామీలతో పాటు రైతు సంక్షేమం సాగాలి -కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీమంత్రి వేమల సూచన

**నిజామాబాద్, జనవరి 07 (జనంసాక్షి):** ఎన్నికల హామీలో లేని అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అందుకే వ్యవసాయానికి కెసిఆ÷- పెద్దపీట వేశారని అన్నాఉ. రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. దీనిని కొనసాగించి మరింత పక్కాగా ముందుకు తీసుకుని వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని నిరూపించేలా 24గంటల ఉచిత విద్యుత్‌ను ఇకముందు కూడా అందించాలని అన్నారు. రైతులను కదిలిస్తే కెసిఆర్ ప్రభుత్వ చిత్తశుద్ది తెలిసి వస్తుందని అన్నారు. 24 గంటల కరెంట్, రైతుబంధు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వలేకపోతు న్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించి, ఆదుకున్న ఘనత నాటి సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతుల కళ్లలో వెలుగులు చూడాలన్న లక్ష్యంతో కేసీఆర్ పనిచేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంటు కష్టాలు తప్పవన్న ఆంధ్ర పాలకుల విమర్శలకు దీటుగా 24గంటల ఉచిత కరంటు ఇచ్చామన్నారు. రైతాంగానికి కరంటు సమస్య తలెత్తకుండా సబ్‌స్టేషన్లు పటిష్టం చేశామని వెల్లడించారు. మరిన్ని నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు కూడా ప్రాతిపాదనలు పంపినట్లు చెప్పారు. పారిశ్రామిక, విద్య, వైద్యం వంటి అన్నిరంగాల అభివృద్ధికి ప్రణాళికలతో ముందుకు వెళ్లామని వేముల అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, తాము అమలు చేసిన రైతు సంఓేమ విధానాలు కొనసాగించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతుబంధు,రైతుబీమా, నిరంతర విద్యుత్ పథకాలతో తెలంగాణలో రైతులకు తిరుగులేకుండా పోయిందని అన్నారు. రైతు సంక్షేమానికి కేసీఆర్ అధిక నిధులు వెచ్చించారని అన్నారు. గతంలో ఇలా కార్యక్రమాలు జరిగిన దాఖలాలు లేవన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించింది నిజం కాదా అని తెలిపారు. సబ్బండ కులాల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేశారని వేముల అన్నారు. గొల్ల కుర్మలు ఆర్థికంగా ఎదుగాలన్న సంకల్పంతో సబ్సిడీ పై గొర్రెలు, ఏడాది పాటు ఉచిత దాణాను అందిస్తూ వచ్చామని అన్నారు. గీత కార్మికులు, మత్స్య కార్మికులు, చేనేత కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించామన్నారు. ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రబుత్వం కూడా కొనసాగించాలని అన్నారు. దేశంలోనే తొలి సారిగా తెలంగాణలో మాత్రమే రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాని ఎమ్మెల్యే అన్నారు. రైతుబంధు అన్నది కేవలం తెలంగాణలో మాత్రమే అందుతున్న కార్యక్రమమని అన్నారు. దాదాపు 50వేల కోట్లు అందచేస్తున్న ఘనత కెసిఆర్‌దని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, వ్యవసాయ పెట్టుబడి కొరకు ఎకరాకు రూ.పది వేల సహాయం, మిషన్ కాకతీయ ద్వారా సాగునీరు అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రమాద బీమా సదుపాయం ద్వారా ఐదు లక్షల నగదు మృతుడి కుటుంబానికి అందించామని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని అన్నారు.

## ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాను




**తొర్రూరు డిసెంబర్ 07 (జనంసాక్షి):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమారపు ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన తొర్రూరు జోనల్ స్థాయి విద్యా సదస్సు నందు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ సమాజంలో పేద బడుగు బలహీనవర్గాల, విద్యార్థుల శ్రేయస్సు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం టి. పి. టి. ఎఫ్ అని అన్నారు.టి పి టి ఎఫ్ భాద్యతలకు నిలబడి,హక్కులకై పోరాడుతుందని, వృత్తినిబద్ధతోపాటు సామాజిక బాధ్యతలను తన భాధ్యతగా తీసుకొని ప్రజా సమస్యల పట్ల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరంకై, ప్రభుత్వ బడుల పరిరక్షణకు, ప్రభుత్వ విద్య పరిరక్షణకు టిపిటిఎఫ్ పోరాటం కొనసాగించడం అభినందనీయం అన్నారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ బడుల పరిరక్షణకు తన వంతు సహకారం అందిస్తూ బడుల బలోపేతానికి కృషి చేస్తానని, తన దృష్టికి వచ్చిన అన్ని అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ సదస్సులో ముఖ్య వక్తలుగా జస్టిస్ చంద్ర కుమార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి గారు రాజ్యాంగ విలువలు - భారత రాజకీయాలు అనే అంశంపై మాట్లాడుతూ ఎన్నికల కమీషన్, న్యాయ వ్యవస్థలు రాజకీయ ఒత్తిళ్లకు లోను కాకుండా తమ స్వయం ప్రతిపత్తితో పనిచేయాలని అలా చేస్తేనే రాజ్యాంగ విలువలను,ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించిన వారవుతారు అని లేనిపక్షంలో ప్రజలకు,ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు నష్టం కల్గించినవారు అవుతారని అన్నారు. రూల్ ఆఫ్‌లా ను ప్రస్తుత ప్రభుత్వాలు దెబ్బతీస్తున్నా యని, సమ న్యాయం ను పాటించడంలేదని రాజకీయ కక్ష్యాలని తీర్చుకోవడమే ప్రధాన అజెండా గా పెట్టుకొని పనిచేస్తూ ప్రజా సమస్య లను పట్టించుకోవట్లేదన్నారు. రెండవ సెషన్ నందు భారత విద్యారంగం - సమాజ అవసరాలు- పాలకుల విధానాలు అనే అంశంపై ఏ. నర్సింహారెడ్డి ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు మాట్లాడుతూ ఆధునిక కాలంలో విద్యకు ఎంత ప్రాధాన్యత పెరుగుతుందో అంతా ఖరీదైన సరుకుగా మారుతూ వస్తుందని,మార్కెట్ అవసరాలు విద్యను శాసిస్తున్నాయని, సమాజ అవసరాలను నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని అన్నారు. లాభాల వెంట పరిగెడుతున్న పెట్టుబడి కాళ్ళకింద విచక్షణ నలిగిపోతుందని అన్నారు. పేదవాడికి విద్యను దూరంచేస్తున్న ఈ విధానాలు ఆర్థిక దోపిడీని తీవ్రం చేస్తున్నాయని,దాంతోపాటు వర్ణవ్యవస్థ, వర్ణాశ్రమధర్మం పేరుతో బహుజనులకు విద్యను నిరాకరించాలన్న లక్ష్యాన్ని కూడా సాధిస్తున్నాయి. ఈ సామాజిక ద్రోహాన్ని సమాజం గుర్తించకుండా, ఉద్వేగాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల దృష్టిని మరల్చుతున్నారు. అశాస్త్రీ అంశాలను, కట్టు కథలను సైన్స్ గా నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారని, విద్యలో పెట్రేగిపోతున్న ఈ కుట్రలను,విద్యాదోపిడిని,నైతిక పతనాన్ని అడ్డుకోవలసిన బాధ్యత సమాజపై ఉందనే బాధ్యతలు గుర్తించేలా చేయడం నేటి ఉపాధ్యాయ విద్యారంగా ఉద్యమాల కర్తవ్యం కావాలని అన్నారు విద్యా లక్ష్యం విద్యార్థి వికాసం . ప్రజాస్వామ్య లక్ష్యం పౌరుని స్వేచ్ఛ. ఇది నెరవేరాలంటే ముందుగా విద్యా లక్ష్యం నెరవేరాలి. విద్యను తన లక్ష్యసాధన మార్గం నుంచి తపోయించిట్లుగానే దేశంలో ప్రజాస్వామ్యాన్ని పాలకుల కేంద్రంగా మార్చారని, ప్రజాస్వామ్యం ని పరిహాసానికి గురి చేస్తున్నారని ప్రజల తీర్పుకు ఎంత మాత్రం విలువ లేకుండా పోయిందని ప్రజాస్వామ్యంలో నియంతృత్వ,రాచక రాజరిక పాలనలు కొనసాగుతుందని అంటూ.. రాజకీయాలను విశ్లేషణ వ్యాఖ్యానిస్తూ ప్రజాస్వామిక రాజ్యాంగ విలువలను కాపాడే బాధ్యత మనమీద గతానికంటే ఎక్కువగా ఉందని, రాజకీయ ఆర్థిక సామాజిక విద్యారంగ పరిస్థితులను చర్చించుకుని మరింత అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సదస్సులో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గార్లుతొర్రూర్ మున్సిపాలిటీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, తొర్రూర్ నోడల్ ఆఫీసర్ మహంకాళి బుచ్చయ్య, రాష్ట్ర కార్యదర్శి %ం%. కవిత, జిల్లా అధ్యక్షులు శ్రీశైలం ,జిల్లా ప్రధాన కార్యదర్శి, పి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా భాద్యులు మహబూబ్ అలీ, బొల్లం శ్రీనివాస్, బలాష్టి రమేష్ ,ఎస్ విష్ణువర్ధన్ ,ఏ సువర్ణ అలాగే సదస్సు నిర్వహణ మండలాలైన తొర్రూరు, పెద్దవంగర , దంతాలపల్లి మండల శాఖల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొలుపుల శ్రీనివాస్,ఏ. సైదులు,సిహెచ్ సతీష్, వి. వేణుగోపాల్,వై. క్రాంతి కుమార్, టి. రవీందర్, ఎనమాల శ్రీనివాస్,బి. బాలాజీ,సంగ శ్రీనివాస్ వివిధ మండలాల భాద్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

**ఖానాపూర్ జనవరి 07 (జనంసాక్షి):** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం ఉట్నూర్ మండలంలో విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉట్నూర్ మండలానికి చెందిన హర్షిత, ఆరాధ్య మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ నగరంలో డ్యాన్స్ కాదంగల్ సీజన్-2 లో అర్హత సాధించి ఆర్థిక భారంతో వెళ్లలేకపోతున్నారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెంటనే స్పందించారు. వారికి 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి బాసటగా నిలిచారు. ఎమ్మెల్యే తీరు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్..

**బేల,జనవరి 07 (జనంసాక్షి):** ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు కట్టించడానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మండలంలోని ఉపాసనాల గ్రామంలో ఐటీడీఏ నిధుల ద్వారా నిర్మించనున్న 10 ఇండ్లకు ఆదివారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం తెలంగాణలో అమలు కాలేదని పేర్కొన్నారు..ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు.పనులను నాణ్యతగా చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు దత్తా నికం, పొత్రజ్ నవీన్,రాము బర్కడే, జీవన్, సందీప్ రాక్రే,ప్రదీప్ ఖోడే, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు కోచ్ గా కొత్తకొండ పిటి,పి సునీల్ కుమార్..

### తోటి ఉపాధ్యాయులు గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు



**భీమదేవరపల్లి జనవరి 07 (జనంసాక్షి):** 67 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ ఐ జాతీయ కబడ్డీ క్రీడలు ఎన్ డి ఈ ఆర్ 17 బాలుర విభాగంలో నేటి నుండి 7,8,9,10 తేదీలలో కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న జాతీయ కబడ్డీ క్రీడాల్లో పాల్గొంటున్న.తెలంగాణ రాష్ట్ర బాలుర కబడ్డీ జట్టు కి కోచ్ గా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల గ్రామానికి చెందిన కొత్త కొండ లో జెడ్ పి హెచ్ ఎస్.వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పచ్చునురి.పి.సునీల్ కుమార్, నియమితులయ్యారు అని.తెలంగాణ రాష్ట్ర ఎస్ జి ఎఫ్ కార్యదర్శి రాంరెడ్డి ,హనుమకొండ జిల్ల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి దస్రు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు .ఈ ఎంపిక పట్ల తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు ఎండి అజీజ్ ఖాన్, జిల్లా అధ్యక్షులు సారంగపాణి, అభినందనలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు కె. కృష్ణ రెడ్డి, భీమదేవరపల్లి కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి గౌడ్, పాఠశాల హెచ్ఎం సునీత రాణి,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు మండల వ్యాయామ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.సీనియర్ క్రీడాకారులు ఎస్ రవీందర్,శ్రీనివాస్, కర్ణాకర్, పిటి వెంకటస్వామి,శ్రీకాంత్ స్టాలిన్, తోటి ఉపాధ్యాయులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన మల్రెడ్డి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం ,జనవరి 07 (జనంసాక్షి):** మంచాల మండల కేంద్రంలో సూపర్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మల్రెడ్డి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా ఆర్గనైజర్స్ ముఖ్య అతిధులను ఘనంగా సన్మానించారు, నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీరదారుఢ్యానికి దోహద పడతాయన్నారు,ఆటలో గెలుపోటములు సహజమన్నారు, ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్పూర్తితో కలిసిమెలిసి ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నరేందర్ రెడ్డి మంచాల సిఐ కాశీ విశ్వనాథ్, ఎస్సైలు లాలయ్య, సతీష్, నాయకులు కమలాకర్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, మంకాల దాసు, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు, క్రీడాకారులు, ఆర్గనైజర్స్ వినయ్, మహేష్, మహేందర్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## నియోజకవర్గ రైతుల ప్రజలు నోట్లో మట్టి కొట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట జనవరి 07 (జనంసాక్షి):** నర్సంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం రోజున పార్టీ కార్యాలయం నందు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పెద్ది మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిపై తీసుకున్న ఆంక్షలను, నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. ఆనాటి ప్రభుత్వం నియోజకవర్గానికి తీసుకు వచ్చిన సుమారు రూ. 300 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపే ప్రయత్నం చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి డిపార్ట్ మెంట్ లోకి వచ్చిన పనులపై సమీక్ష నిర్వహించండని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని కోరారు. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన అభివృద్ధి పనులను ఆపే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 75 కోట్ల ప్రాజెక్టును తీసుకువచ్చి రూ. 16 కోట్లు ఖర్చు చేసామని వివరించారు. రైతులకు ఉపయోగపడే పైలెట్ సబ్సిడీ ప్రాజెక్టు, దళితబందు, బీసీ చెక్కులను ఆపి లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టిందనీ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తీసుకువచ్చిన సీసీ, బీటీ రోడ్లతో పాటు పలు అభివృద్ధి పనుల నిధులను ఎందుకు నిలిపివేశారో చెప్పాలన్నారు. సంక్షేమ పథకాలను ఆపే ప్రయత్నం చేస్తే రానున్న రోజుల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడుతామనీ హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, రైతు సంఘం నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంటీ కిషన్, బత్తిని శ్రీనివాస్, గోనె యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ

### నమోదు తీరును పరిశీలించిన హన్మకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా





**వరంగల్ బ్యూరో, జనవరి 07 (జనంసాక్షి):** ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియ చురుకుగా కొనసాగుతున్నది, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు జిడబ్ల్యూఎంసీ కమీషనర్ సూచన ల ప్రకారం ఐదు గ్యారంటీల దరఖాస్తులతో పాటు సాధారణ, రేషన్ కార్డుల కోసం స్వీకరించిన 2,86,820 దరఖాస్తుల కంప్యూట రీకరణ ప్రక్రియ బల్దియా పరిధిలోని జీ డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం,చైతన్య డిగ్రీ కళాశాల, వాగ్దేవి కళాశాల, తాళ్ళ పద్మావతి కళాశాల కేంద్రాల్లో సుమారు 400 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ లు నమోదు చేస్తున్నారు, ఈ నెల 16 లోగా కంప్యూటరీకరణ పూర్తి చేయాలన్న లక్ష్యం మేరకు ఎంట్రీ ప్రక్రియ వేగం గా కొనసాగుతున్నది,దరఖాస్తు ల నమోదు పరిశీలనకు వార్డు స్థాయి లో వార్డు ఆఫీసర్లు, 2 వార్డు లకు ఒక సూపర్ వైజర్ ఆఫీసర్లు వీరి పనితీరు పరిశీలనకు ప్రతి మూడు వార్డులకు ప్రత్యేక అధికారులను నియమించడం తో పాటు బల్దియా పరిధి లోని హన్మకొండ సర్కిల్ కు నోడల్ అధికారి గా అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, వరంగల్ సర్కిల్ కు నోడల్ అధికారి గా అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ లు వ్యవహరిస్తు నమోదు ప్రక్రియను పరిశీలిస్తూ తగు సూచనలు చేస్తున్నారు. వారం లోగా దరఖాస్తుల సమగ్ర డేటా నమోదు అయ్యేలా పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నారు.కాగా, డేటా నమోదు కార్యక్రమం లో భాగం గా అదివారం చైతన్య డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అభయహస్తం దరఖాస్తుల కంప్యూటర్ లో నమోదును విధానాన్ని హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.

## ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

### కుప్పలు తేప్పలుగా దరఖాస్తు కట్టలు

### పది రోజుల్లోనే 9747 వినతులు

### ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకానికి అధికం

**దంతాలపల్లి డిసెంబర్ 07 (జనంసాక్షి):** కొత్త ప్రభుత్వం కొలువుదీరిన అనతి కాలంలోనే ప్రజా పాలన పేరిట సభలు పది రోజుల నుంచి నిర్వహించింది. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని భావిస్తుంది. అధికారంలోకి వస్తే ఆరుగరంటీలను తప్పక అమలు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది. ప్రజలు సైతం కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. ఈ క్రమంలో ఆరు గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తులను స్వీకరించడం మొదలుపెట్టింది. ఈ పథకాల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకుంది. మిగిలిన పథకాలకు దరఖాస్తులను ఆహ్వానించింది. తొలి రోజున రేషన్ కార్డులు లేని వారు కొంత అయోమయానికి గురై నా ఉన్నంత అధికారులు ఆయా సమస్యను నివృత్తి చేస్తూ రేషన్ కార్డు లేనివారు దరఖాస్తులు చేసేందుకు అవకాశం ఉందని చెప్పడంతో అనేకమంది ఆసక్తి కనబరిచారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రతినెల రూ 2500 ఆర్థిక సాయం, రూ 500 ల కే గ్యాస్ సిలిండర్ సౌకర్యం కల్పించడం, రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ 15 వేల ఆర్థిక సహాయంతో పాటు వ్యవసాయ కూలీలకు రూ 12 వేల చొప్పున అందజేస్తామని చెప్పడంతో వారంతా దరఖాస్తులు చేసుకున్నారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం చేయూత పథకం కింద ప్రతినెల రు 4వేలు పింఛన్ల కోసం వినతులు వెల్లువెత్తాయి. మరోపక్క ప్రభుత్వం ఇది వరకే రైతుబంధు, పింఛన్లు తీసుకున్న వారు దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతుంది.

**ఈ రెండు పథకాల కే అధికం...!**

6 గ్యారంటీల్లో భాగంగా అధికంగా ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకాలకే అధికంగా అర్జీలు వచ్చినట్టు తెలుస్తుంది. మిగతా గ్యాస్ సిలిండర్ తదితర పథకాలకు కూడా దరఖాస్తులు చేస్తున్న... ఎక్కువమంది వీటిపైనే దృష్టి సారించారు. గత ప్రభుత్వం పాలించిన తొమ్మిదేళ్లలో ఒకటి రెండు గ్రామాల్లో తప్పితే ఎక్కడ ఇండ్లు మంజూరు చేసిన దాఖలు లేవు. అనేక ఉమ్మడి కుటుంబాలు ఇప్పటికీ ఇరుకు గదుల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నాయి. పూరి గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకొని ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనూ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన సందర్భాలు ఉండడంతో ప్రజలు ఈ సర్కార్ పై నమ్మకంతో ఉన్నారు. ప్రభుత్వం సైతం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు అందజేస్తామని చెప్పడంతో అనేకమంది నిరుపేదలు అతి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. వీటితో పాటు మహిళలకు ప్రతినెల రు 2500 అందజేస్తామని చెప్పడంతో ప్రతి ఇంటిలో మహిళలు ఈ పథకానికి దరఖాస్తు అందించారు. దంతాలపల్లి మండలంలో పది రోజులకు గాను 9747 వచ్చాయని మండల పంచాయతీ అధికారి అప్సర్ పాషా చెప్పారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీఎస్ యుటిఎఫ్ నాయకత్వం..

**మధిర ఆర్.సి జనవరి 7 (జనంసాక్షి):** మధిరలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని యుటిఎఫ్ డివిజన్ నాయకులు షేక్ నాగూర్ వలి, ఆర్ లక్ష్మణరావు, బి నాగరాజు, టి ఆంజనేయులు, మీరా ఖాన్ లు కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క కు తమ సమస్యలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్టి ఎస్ యు టి ఎఫ్ పక్షాన గత ప్రభుత్వ కాలంలో జిల్లాల పునర్విభజన పేరుతో ఉద్యోగులను బలవంతంగా సుదూర ప్రాంతాలకు పంపించిన విషయమై స్థానికత కోల్పోయిన,నిలిచిపోయిన స్పోజ్ ఉపాధ్యాయ న్యాయం చేయాలని ప్రాతినిధ్యం చేయటం జరిగిందని, వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు షేక్ ఇబ్రహీం, చాట్ల సాధు సమాధానం, ధనిశెట్టి భాస్కరరావు, బైర్ల చెన్నయ్య, మల్ల రాజు, దొండపాటి రమేష్, కూరపాటి రమేష్, మహేంద్ర కుమార్, అజ్మీర శంకర్, స్వర్గం శ్రీనివాసరావు, ధనలక్ష్మి, స్వర్ణలత, సుశీల , లక్ష్మణ్, శరత్‌లి తదితరులున్నారు.

## డిప్యూటీ సీఎం హెూదాలో స్వగ్రామానికి తొలిసారిగా భట్టి విక్రమార్క దంపతులు



**వైరా, జనవరి 8 (జనంసాక్షి):** ఘనంగా స్వాగతం పలికిన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామస్తులు, కుటుంబ సభ్యులురామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు గ్రామంలో కొనసాగిన భారీ ర్యాలీలో పాల్గొన్న భట్టి విక్రమార్క దంపతులుభట్టి విక్రమార్క దంపతులకు దారి పొడవున అభివాదం చేస్తూ బ్రహ్మరథం పట్టిన స్నానాల లక్ష్మీపురం గ్రామ ప్రజలురామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు సన్నాయి మేళాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులుడిప్యూటీ సీఎం హెూదాలో తొలిసారి సొంత ఇంటికి చేరుకున్న భట్టి విక్రమార్క ఆయన తల్లిదండ్రులైన అఖిలాండేశ్వర్ రావు, మాణిక్యమ్మ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వ్యవసాయ క్షేత్రం వద్ద తల్లిదండ్రులు అఖిలాండేశ్వర్ రావు, మాణిక్యమ్మ, సోదరుడు అనంతరాములు ఘాట్ వద్ద నివాళులర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు.

## ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం జిల్లా బ్యూరో, జనవరి 8 (జనంసాక్షి):** ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ కు జారీచేసిన జీవో నెం. 59 క్రింద నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి నిర్మాణాలు లేకున్నా దరఖాస్తు చేసి అక్రమంగా క్రమబద్ధీకరణ కోసం ప్రయత్నం చేసిన స్థలాలు గుర్తించి రక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ పరిధిలో ఖానాపురం సర్వే నెం. 272 లో 300 గజాల ప్లాట్, ఖానాపురం డొంకలో 200 గజాల రెండు ప్లాట్లు, 150 గజాల ఒక ప్లాట్, వెలుగుమట్ల సర్వే నెం. 412లో 300 గజాల ప్లాట్ స్థలాలలో ఎలాంటి నిర్మాణాలు లేకున్నా పలువురు జీవో 59 క్రింద దరఖాస్తు చేశారన్నారు. అలాంటి దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. సుమారు రూ. 4.35 కోట్ల విలువైన పై స్థలాలను రెవెన్యూ, మునిసిపల్ అధికారులు స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా సిసి కెమెరా లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, మునిసిపల్ సిబ్బంది నిఘా పెట్టి, ఎలాంటి ఆక్రమణలు జరగకుండా, నిర్మాణాలు చేపట్ట కుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన మల్లు నందిని విక్రమార్క

**డిప్యూటీ సీఎం పేరున క్రికెట్ కప్ నిర్వహించడం సంతోషకరం**



**చింతకాని ,జనవరి 07 (జనంసాక్షి):** చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీసీఎం క్రికెట్ టోర్నమెంట్నును ఆదివారం ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క పేరున జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసేందుకు యువత ముందుండాలన్నారు నేటి యువతరమే రాష్ట్ర అభివృద్ధికి కారకులని అభివర్ణించారు యువకులు క్రీడలతో పాటు రాజకీయాలను సైతం రాణించాలని ఆకాంక్షించారు క్రీడా పోటీలను బట్టి పేరును నిర్వహించడం అభినందనీయమని క్రీడాకారులకు అండగా అండగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ లింగం రేణుక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, బొప్పారం గ్రామ సర్పంచ్ షేక్ గౌస్యబి , పందిళ్ళపల్లి ఎంపిటిసి ఓర్సు వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు ఇనుకుల్ల నాగసూరారెడ్డి, వాక వీరారెడ్డి బందెల నాగార్జున, ఇనుకుల్ల బ్రహ్మారెడ్డి , లింగం రాధాకృష్ణ కూరపాటి రామ్మోహన్ రాజు , షేక్ ఆదం సాహెబ్, చట్టు వెంకటేశ్వర్లు సింగారపు మల్లి, క్రీడాకారులు సిపిఐ నాయకులు మండే కృష్ణయ్య, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు పూర్తి చేయాలి

- సత్తుపల్లి, పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి
- సీతారామ ఎత్తిపోతల పథకంపై ఉన్నతస్థాయి సమీక్ష లో మంత్రి తుమ్మల



**ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి 7 (జనంసాక్షి):** ఈ ఏడాది మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు అన్నీ పూర్తి చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్షసందర్భంగా సీతారామ పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి తుమ్మల పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సాగు నీరందించే ఉద్దేశంతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా సమీక్షించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారవు గారు మాట్లాడుతూ..పెండింగ్ లో ఉన్న సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. అనుకున్న స్థాయిలో పనుల్లో వేగం పెంచితే ఈ ఏడాదిలోనే వైరా ప్రాజెక్టు, లంకా సాగర్, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు లక్షా 60 వేల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా పనులు పూర్తి చేయాలి. ఇప్పటికే ప్రాజెక్టుకు సుమారు రూ.7500 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కు సంబంధించి మూడు పంప్ హౌజ్ లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ఏన్కూరు వద్ద లింకు కెనాల్ పనులకుటెండర్లు పూర్తి చేసి పనులు మొదలుపెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సుమారు రూ.70 కోట్లతో ఈ పనులుపూర్తి చేస్తే వచ్చే సీజన్ లోనేవైరా ప్రాజెక్టు, లంకసాగర్, బేతుపల్లి పరిధిలో ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉందన్నారు. ఇటీవల గండుగులపల్లిలో జరిగిన సమావేశంలో సమీక్షించిన అంశాలను ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మంత్రి తుమ్మల తీసుకెళ్లగా..సంబంధిత పనులను దశల వారీగా ప్రాధాన్యతను బట్టి పూర్తిచేసి మే నెలాఖరు కల్లా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. యాతాలకుంట భూసేకరణ పూర్తయితే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్, బేతుపల్లి కెనాల్ కు ఈ సీజన్ లోనే సాగునీరు అందించే అవకాశం ఉందని తుమ్మల తెలిపారు. సీతారామ కాలువల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే నెలాఖరు కల్లా అన్ని ప్రాంతాల్లో కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు.ఏన్కూరు వద్ద కాలువ పనులు పూర్తి చేస్తే..అక్కడి నుంచి వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ కలిపే పనులు చేపట్టవచ్చని ..ఈ పనులకు సంబంధించి వెంటనే టెండర్లు ఆహ్వానించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. ఈ పనులు పూర్తయితే.. సీతారామ ద్వారా నీరు ఎన్నెస్పీ ఆయకట్టుకు నీరు అందించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. లింకు కెనాల్ పనులు పూర్తి చేస్తే..వైరా జర్వాయర్ తోపాటు లంకాసాగర్ కు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. సత్తుపల్లి ట్రంకు కెనాల్ కు సంబంధిచి భూ సేకరణకు చెల్లించాల్సిన రూ.12కోట్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ నిధులు చెల్లించి వెంటనే పనులు చేపడితే యాతాలకుంట ట్రంకు పనులు పూర్తి చేయవచ్చని సూచించారు. అదేవిధంగా పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలేరు టన్నెల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు సైతం నీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులకు సూచించారు. పై పనులన్నీ పూర్తి చేస్తే వైరా రిజర్వాయర్ కింద లక్షా 60 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సేవకుడిలా పని చేస్తా

**ఆర్యవైశ్య సంఘం నాయకులను సన్మానించిన ఎమ్మెల్యే**



**అశ్వరావుపేట జనవరి 7 (జనంసాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధికి సేవకుడిలా పని చేస్తానని అశ్వరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. ఆదివారం నాడు మండలంలోని ఊట్లపల్లిలో సుంకవల్లి వీరభద్ర రావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు. ఇటీవల అశ్వారావుపేట మండలంలో జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ఆ సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న శీమకుర్తి శ్రీనివాసరావుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్ చేతుల మీదుగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులకు సన్మాన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల సమస్యల మీద అభివృద్ధికి నాంది పలకాలన్నారు. మీ సమస్యలను కూడా నా దృష్టికి వచ్చినట్లయితే పరిష్కరించేందుకుకృషి చేస్తానన్నారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు కే ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు శ్రీనివాసరావును అభినందించారు. వ్యాపార అభివృద్ధికి తోడ్పాటుడుగా ఉంటాను అన్నారు. భద్రాద్రి జిల్లాలోని అభివృద్ధి పథంలో ముఖ్యమైనదిగా అశ్వరావుపేట ఒకటి అన్నారు. వ్యాపారంలో, అభివృద్ధిలో ముందుకు సాగటానికి అన్ని విధాల కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించేందుకుకృషి చేస్తామన్నారు. మండల అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకోవడం అదృష్టంగా భావిస్తున్నారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం టౌన్ ప్రెసిడెంట్ గుప్తా, ముక్త సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జ్యెష్ఠ సత్యనారాయణ చౌదరి, బండారు శ్రీనివాసరావు, పల్లెల రామ లక్ష్మయ్య, సూర్యచంద్రరావు, బొడ్డు సత్యనారాయణగౌడ్,తోకల సత్యనారాయణ, యశోద లక్ష్మీనారాయణ,జుజ్జూరు వెంకటనారాయణ, సంక పూర్ణచంద్రరావు, బుర్ర వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల నమోదు ప్రక్రియ వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ వెంకట్రావు**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. జిల్లాలో ప్రజా పాలనకు సంబంధించి ఆదివారం రెండో రోజున నియోజక వర్గాలలోని మండలా లకు సంబంధించి జీపీలు, ఐదు మున్సిపాలిటీ లకు సం బంధించి ఆన్ లైన్ నమోదు ప్రక్రియ సంబంధిత కేంద్రా లలో శరవేగంగా ప్రత్యేక అధికారులు, వార్డు ఇన్చార్జీల సమక్షం లో డేటా ఎంట్రీ జరుగుతుందని తెలిపారు. ఆదివారం సాయంత్రం వరకు 83322 దరఖాస్తులను ఆన్ లైన్ డేటా ఎంట్రీ చేయడం జరిగిందని, నిర్దేశించిన సమయానికి నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు.

## యధావిధిగా గ్రీవెన్స్ డే

**జిల్లా కలెక్టర్ వెంకట్రావు**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం ముగియడంతో ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలి..ఐ ఎఫ్ టి యు



**మణుగూరు,జనవరి 07 (జనంసాక్షి):** మణుగూరు ఏరియా సింగరేణిలో సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలని ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం వీసం కృష్ణయ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు మంగీలాల్ మాట్లాడుతూ.. ఐ.ఎఫ్.టి.యు విజ్ఞప్తి మేరకు సింగరేణి వ్యాప్తంగా ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లకు ఉచితంగా ఖాకీ యూనిఫామ్ ఏర్పాటు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామనీ అలాగే మణుగూరులో కూడా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూనిఫామ్ ఇచ్చే విషయంలో సదరు నూతన కాంట్రాక్టర్ కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు ఐ ఎఫ్ టి యు దృష్టికి వచ్చిందనీ ఖాకీ యూనిఫామ్ వలన ఇతర ఏరియాలలో రానీ ఇబ్బందులు మణుగూరులో ఎందుకు వస్తాయో అర్థం కావడం లేదన్నారు. ఏరియా యాజమాన్యం చొరవ చూపి మణుగూరు ఏరియాలో కూడా ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లకు ఎలాంటి షరతులు లేకుండా ఖాకీ యూనిఫామ్ ఇతర వస్తువులు ఉచితంగా ఇచ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ మేరకు కార్పొరేట్ అధికారులకు కూడా వినతి పత్రాలు అంద జేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ అవతార్, డి సుధాకర్, ప్రభాకర్, భరత్, జి శ్రీను, వాసు, రబ్బాని, ప్రవీణ్, గఫార్, తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం, జనవరి 7 (జనంసాక్షి):** ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్లో కిరాయికి నివాసముంటున్న మాపై కొందరు దుండగులు దాడి చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని షేక్ సమీరా అన్నారు. ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో షేక్ సమీరా మాట్లాడుతూ... గట్టయ్య సెంటర్లోని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజుకు చెందిన ఇంటి నెంబర్ 15-16-152 లో గత ఐదు సంవత్సరాలుగా కిరాయికి నివాసముంటున్న మాపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ముస్తఫా అనుచరులు శనివారం సాయంత్రం ఇంటిపై దాడి చేసి వస్తువులన్నీ బయటపడేసి మమ్ములను కొట్టారని ఆరోపించారు. నా భర్త అబ్బాస్ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నారని, భర్త లేని సమయంలో దాడి చేశారని ఆరోపించారు. ఇట్టి విషయమై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారని తెలిపారు. జిల్లా అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో రషీద్, మహబూబీ, షేక్ అబ్దుల్ పాషా, ఎస్.కె నాగూర్ ఇమామ్ పాషా, జమాల్ బి, అతిమా, రసూల్ బి, రజియా, ఖాసిం, మస్తాన్, బిఆర్ఎస్ నాయకురాలు షేక్ షకీనా తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో పర్యటించిన సింగరేణి సి & ఎండి బలరాం



**టేకులపల్లి, జనవరి 7 (జనంసాక్షి):** ఇల్లందు ఏరియాలోని కోయాగుడెం ఉపరితల గని నందు సింగరేణి సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, ఐ.అర్.యస్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా వారికి ముందుగా పూల మొక్కను అందజేసి నూతనంగా సింగరేణి సంస్థకు సి&ఎండిగా పదవి బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలియజేశారు. తదుపరి వారు వ్యూ పాయింట్ నుండి క్వారీ నందు జరుగుతున్న ఓబి, బొగ్గు వెలికితీత పనులను పరిశీలించారు. రోజువారి ఉత్పత్తి, రవాణా గురించి ఏరియా జి.యం జాన్ ఆనంద్ ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి వారు పని స్థలాలను సందర్శించి సర్ఫేస్ మైనర్ యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ కేటాయించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పిపి జి వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్ ఎన్.వి.కె శ్రీనివాస్, సేఫ్టీజీఎం గురవయ్య, జిఎంసెక్యూరిటీ దీక్షితులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ప్రహ్లాద్,డిజియంపర్సనల్ మోహన్‌రావుతదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఫిషరీస్ సొసైటీ యాదాద్రి జిల్లా కన్వీనర్‌గా కోమటి మత్స్య గిరి ముదిరాజ్

**మోత్కూరు జనవరి 7 జనంసాక్షి :** హైద్రాబాద్ రెడ్ హిల్స్ లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియం లో ఆదివారం తెలంగాణ ఫిషరీస్ సొసైటీ ఆవిర్భావ సభ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ అధ్యక్షతన జరిగింది. మత్స్య రంగంలో తీసుకురావాల్సిన మార్పులు,మత్స్య కారుల చైతన్యం కోసం రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేసిన తెలంగాణ ఫిషరీస్ సొసైటీ 33 జిల్లాల కన్వీనర్లకు పిట్టల రవీందర్ నియామక ఉత్తర్వులు అంద జేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ గా మోత్కూరు మత్స్య పారిశ్రామిక సొసైటీ ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్య గిరి ముదిరాజ్ ని నియమిస్తూ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా కోమటి మత్స్య గిరి మాట్లాడుతూ త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కమిటీల ఏర్పాటు, మహిళా సొసైటీల ఏర్పాటులో తన వంతు కృషి చేస్తానని తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేరుస్తానని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్,సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈటల వెంకటేశ్వర్లు కు కోమటి మత్స్య గిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 17వ తేదీ లోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలి

**కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ**



**మునగాల, జనవరి 7 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనలోని దరఖాస్తుల డేటా ఎంట్రీ ఈనెల 17వ తేదీ లోపల పూర్తిచేయాలని మండల రెవెన్యూ అధికారులకు కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ ఆదేశించారు. ఆదివారం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ మండల తహసిల్దార్ కార్యాలయంలోని డేటా ఎంట్రీ విధానాన్ని ఆయన పరిశీలించారు. మండలంలో గత శనివారం వరకు కొనసాగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆయన తహసిల్దార్ ఆంజనేయులును అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీలను మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామ సభలను ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహిస్తుండడం పట్ల మండల రెవెన్యూ సిబ్బందిని అభినందించారు. ఈనెల 6వ తేదీన ప్రజాపాలన ముగిసిన వెంటనే అందిన దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియను మండల కేంద్రంలో చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున... దరఖాస్తు ఇవ్వని వారు మరోసారి తిరిగి దరఖాస్తులు అందచేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల తహశీల్దార్ వి.ఆంజనేయులు, ఆర్ఐ రాధారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలలో ప్రతిభను కనబరచాలి : ఎమ్మెల్యే బత్తుల

**దశరథ టాలెంట్ టెస్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**మిర్యాలగూడ జనవరి 7 (జనంసాక్షి):** పోటీ పరీక్షలలో ప్రతిభను కనబరిచి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దశరథ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించారు ప్రతి విద్యార్థి టాలెంట్ లో ప్రథమ స్థానం పొందేందుకు క్రమశిక్షణతో పట్టుదలతో ర్యాంకు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, ఎంఈఓ మాలోతు బాలాజీ నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, ఎంఈఓ బాలు నాయక్, కౌన్సిలర్లు రవి నాయక్, గంధం రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి , గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్,పరంగి సురేష్, దశరథ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## భారత్‌లో క్వాల్‌కామ్ మరో రూ.177 కోట్ల పెట్టుబడులు




**ఢిల్లీ (జనం సాక్షి)**

ప్రముఖ ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీ సంస్థ క్వాల్ కామ్ భారత్‌లో రూ.177 కోట్ల పెట్టుబడులు పెట్టను న్నట్లు ప్రకటించింది. ఈ మొత్తంతో చెన్నైలోని తమ తయారీ కేంద్రాన్ని కొత్త 'డిజైన్ సెంటర్'తో విస్తరిసా ్తమని తెలిపింది. అదనంగా దాదాపు 1,600 మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొంది. చెన్నైలో ఆదివారం జరిగిన 'తమిళనాడు గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్'లో ఈ ప్రకటన చేసింది. కొత్త సెంటర్‌లో వై-ఫై సాంకేతిక తలపై దృష్టి సారిస్తూ వైర్‌లెస్ కనెక్టివిటీ పరిష్కారా లను అభివృద్ధి చేయనున్నట్లు క్వాల్‌కామ్ తెలిపింది. 5జీ సాంకేతికత అభివృద్ధిలో తమ 'అంతర్జాతీయ పరిశోధన, అభివృద్ధి కేంద్రాని'కీ ఈ కొత్త సెంటర్ తన వంతు సహకారం అందిస్తుందని వెల్లడించింది. వైర్‌లెస్ కమ్యూనికేషన్ పరిశ్రమలో ముందు వరుసలో ఉండాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నామని తెలిపింది.

# తప్పనిసరి నాణ్యతా ప్రమాణాల జాబితాలోకి మరిన్ని ఉత్పత్తులు

### వినియోగదారు వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్



**ఢిల్లీ (జనం సాక్షి)**

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతున్నందున, ప్రభుత్వం మరిన్ని ఉత్పత్తులను తప్పనిసరి నాణ్యతా ప్రమాణాల జాబితాలోకి తీసుకొస్తుందని వినియోగ దారు వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్ శనివారం వెల్లడి ంచారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) 77వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఉత్పత్తులు, సేవల్లో అధిక నాణ్యతా ప్రమాణాలను పాటించడం ద్వారా మన దేశం ఉన్నత లక్ష్యాలను సాధించి, అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది. ఈ దిశగా, బీఐఎస్ నాణ్యతా ప్రమా ణాల ప్రచారకర్త(అంబాసిడర్)గా మారాలి. ఇది కేవలం ప్రమా ణాలను స్వీకరించేదిగా ఉండకు ండా, ప్రమాణాలకు మార్గదర్శ కంగా ఉండాలి. అంతేకాకుండా, బీఐఎస్ సాధ్యమైన చోట అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా నాణ్యతా ప్రమాణాలను రూపొందించాలి. లిఫ్ట్, ఎయిర్‌ఫిల్టర్లు, వైద్య పరికరాల వంటి ఉత్పత్తుల్లో మన దేశం ముందు వరుసలో ఉండి అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పగలదని నమ్ముతు న్నాను. నాణ్యతా ప్రమాణాలను రూపొందించడానికి మరింత ఎక్కువ మంది వర్గాల అభిప్రాయాలు తీసుకోవాలి. నాణ్యతను పరీక్షించడానికి ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని పరిశ్రమను డిమాండ్ చేయాల'ని పేర్కొన్నారు. నాణ్యమైన స్పృహతో కూడిన దేశాన్ని సృష్టించ డంలో బీఐఎస్ ప్రయత్నాలను ప్రశంసించిన మంత్రి, క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (క్యూసీఓ) ద్వారా జారీ చేసిన నాణ్యతా నిబం ధనల తప్పనిసరి కింద మరిన్ని ఉత్పత్తులను తీసుకురావడం వల్ల వినియోగదార్లకు నాణ్యమైన ఉత్ప త్తులు /సేవలు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. ఇప్పటి వరకు 672 ఉత్పత్తులకు 156 క్యూసీఓలు జారీ చేసినట్లు తెలి పారు. 2014కు ముందు 14 క్యూసీఓల కింద కేవలం 106 ఉత్పత్తులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని ఉత్పత్తులను క్యూసీఓ పరిధిలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. 2,000-2,500 ఉత్పత్తులను ఈ పరిధిలోకి తీసుకురావడం ద్వారా మన దేశంలో అందుబాటులో ఉన్న ప్రతి ఉత్పత్తి/సేవ అధిక నాణ్యతతో ఉంటుందని వివరించారు. 2030కి 2 లక్షల కోట్ల డాలర్ల ఎగుమతుల లక్ష్యం: భౌగోళిక-రాజకీయ సవాళ్లు, ద్రవ్యోల్బణ ఆందోళనలు ఉన్నా, 2030 నాటికి మన దేశ ఎగుమతులు 2 ట్రిలియన్ డాలర్ల (2 లక్షల కోట్ల డాలర్ల) లక్ష్యాన్ని చేరుకుంటాయన్న ఆశావాదంతో ఉన్నామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమ శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కోల్‌కతాలోని న్యూ టౌన్‌లో జూట్ కమిషనర్ కార్యాలయం, జూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ జూట్ బోర్డు ప్రధాన కార్యాలయాలను కలిగి ఉన్న పట్సాన్ భవన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గోయల్ మాట్లాడుతూ 'ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ వివాదం, ఎర్ర సముద్రానికి సంబంధించిన సమస్యలు.. ఇవన్నీ వాణిజ్యాన్ని ప్రభావితం చేసే అంశాలు'గా పేర్కొన్నారు. తక్కువ గా ఉన్న ఆహార ధాన్యాల ఉత్పత్తిని పరిష్కరించడానికి, దేశీయ ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు కొన్ని చర్యలు తీసుకున్నామని, ఈ సవాళ్లన్నీ ఉన్నప్పటికీ దేశ ఎగుమతులు వృద్ధి చెందుతూనే ఉన్నాయన్నారు. ప్రస్తుతం 770-775 బిలియన్ల (77,000-77,500 కోట్ల డాలర్ల) స్థాయిలో ఉన్న ఎగుమతులు, 2030 నాటికి 2 ట్రిలియన్ డాలర్ల (2 లక్షల కోట్ల డాలర్ల) స్థాయికి చేరుకునేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు.



## రుణరేట్లు పెరిగితే కార్ల విక్రయాలు తగ్గుతాయ్: మారుతీ సుజుకీ

**ఢిల్లీ (జనం సాక్షి)**

వాహన రుణ రేట్లు పెరిగితే ప్రయాణికుల వాహన విక్రయాలు తగ్గిపోయే అవకాశం ఉందని మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాస్తవ అన్నారు. 2023లో రికార్డు స్థాయిలో 41.08 లక్షల యూనిట్ల వాహనాలు అమ్ముడైనట్లు ఆయన గుర్తుచేశారు. దీనితో పోల్చినప్పుడు ఈ ఏడాది విక్రయాలు తగ్గే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ సంవత్సరం జీడీపీ వృద్ధిరేటు సానుకూలంగా ఉండడం మాత్రమే వాహన విక్రయాలకు కలిసొస్తుందని వివరించారు. 2023లో విక్రయాలు గరిష్ఠ స్థాయికి చేరాయని అభిప్రాయపడ్డారు. భారీ ప్రాతిపదిక నేపథ్యంలో వృద్ధి తగ్గుతుందని చెప్పారు. వాహన విక్రయాలు 2021లో 27 శాతం, 2022లో 23 శాతం, 2023లో 8.3 శాతం చొప్పున పెరిగినట్లు తెలిపారు. ఈ లెక్కన ఈ ఏడాదీ అమ్మకాల్లో ఏక అంకె వృద్ధి నమోదవుతుందని అంచనా వేశారు. 'వాహన రుణరేట్లు పెరిగే అవకాశం ఉంది. ద్రవ్యోల్బణ కట్టడి కోసం ఆర్‌బీఐ ఇప్పటి వరకు రెపోరేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. దాన్ని బ్యాంకులు ఇంకా వాహన రుణాలకు పూర్తిగా బదిలీ చేయలేదు. ఇంకా 120 బేసిస్ పాయింట్ల మేర పెరగాల్సి ఉంది. ఈ ఏడాది రేట్ల కోత లేకపోతే.. అది వాహన విక్రయాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది" అని శ్రీవాస్తవ వివరించారు. గిరాకీ తగ్గడం, 2023 ఆర్డర్ల ఉపసంహరణ వంటి అంశాల ప్రభావమూ ఈ ఏడాది అమ్మకాలపై ఉంటుందని శ్రీవాస్తవ వివరించారు. చాలా మోడళ్ల కోసం ఇప్పుడు వేచి చూడాల్సిన అవసరం లేదని తెలిపారు. పరికరాల సరఫరాలో తలెత్తిన ఇబ్బందులూ తొలగిపోయాయని చెప్పారు.

## పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా పదేళ్లలో రూ.4.20 లక్షల కోట్లు

### 2023-24లోనూ లక్ష్యం సాధ్యం కాకపోవచ్చు: విశ్లేషకులు

**ఢిల్లీ (జనం సాక్షి)**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2023-24) కూడా పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం సాధ్యం కాకపోవచ్చని భావిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో ఇప్పటికే నిర్ణయించుకున్న సంస్థల ప్రైవేటీకరణ ప్రక్రియను ప్రభుత్వం దాదాపుగా నిలిపేసినట్లుగా కనిపిస్తుండటమే ఇందుకు కారణం. బీపీసీఎల్, షిప్పింగ్ కార్పొరేషన్, కాంకర్‌ల ప్రైవేటీకరణ ఎన్నికల అనంతరం జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ మూడింటిలో వాటాల ఉపసంహరణ ద్వారా భారీ మొత్తం నిధులను సమీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రభుత్వం రూ.51,000 కోట్లను సమీకరించాలని బడ్జెట్లో ప్రతిపాదించుకుంది. ఇందులో 20% లేదా రూ.10,049 కోట్లను తొలి పబ్లిక్ ఆఫర్, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా మైనార్టీ వాటాల విక్రయం ద్వారా సమీకరించనుంది. దీంతో పాటు షిప్పింగ్ కార్పొరేషన్, ఎన్‌ఎండీసీ, బీఈఎంఎల్, హెచ్‌ఎల్‌ఎల్ లైఫ్‌కేర్, ఐడీబీఐ బ్యాంకులో వ్యూహాత్మక వాటా విక్రయాన్ని పూర్తి చేసేందుకు ప్రతిపాదించుకుంది. కాగా.. గత పదేళ్లలో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ ద్వారా రూ.4.20 లక్షల కోట్లను ప్రభుత్వం సమీకరించింది. ఇందులో రూ.3.15 లక్షల కోట్లను మైనార్టీ వాటాల విక్రయం ద్వారా, రూ.69,412 కోట్లను 10 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వ్యూహాత్మక వాటాల విక్రయం ద్వారా సమీకరించింది.

## భూటాన్ రాజ కుటుంబం భూమినే కబ్జా చేసిన చైనా..!



చైనా భూదాహానికి అంతులేకుండా పోయింది. మన పొరుగు దేశమైన భూటాన్ భూమిని చైనా భారీగా కబ్జా చేసింది. చరిత్ర పరంగా భూటాన్‌కు ఎంతో కీలకమైన బెయిల్ ఖెన్పెజోంగ్ ప్రాంతంలో ఏకంగా టౌన్‌షిప్‌లు నిర్మించడం మొదలుపెట్టింది. తాజాగా విడుదలైన ఉపగ్రహ చిత్రాలు ఈ విషయాన్ని చెబుతున్నాయి. దీనిపై 'యూనివర్సిటీ ఆఫ్ లండన్'కు చెందిన ఎస్‌వోఏఎస్ ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్ స్పందించారు. "అక్కడి (భూటాన్‌లోని) చారిత్రక ప్రదేశంపై చైనా ప్రతినిధులు అనుమానాస్పద ప్రకటన చేశారు. బలహీనమైన పొరుగు దేశం కావడంతో.. స్పందించడానికి పరిమిత అవకాశాలు మాత్రమే దానికి ఉన్నాయి" అని పేర్కొన్నారు. దీనిపై స్పందించడానికి భారత్‌లోని భూటాన్ ప్రతినిధి జనరల్ వెట్సోప్ నాంగ్యాల్ నిరాకరించారు. చర్చలు జరుగుతున్న వాటిపై బహిరంగ ప్రకటనలు చేయడం తమ ప్రభుత్వ విధానాలకు విరుద్ధమన్నారు.

## జాతీయం అంతర్జాతీయం

## అయోధ్య ఆలయానికి గుజరాత్ ధ్వజస్తంభాలు

**అయోధ్య (జనం సాక్షి):**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో తయారుచేసిన భారీ ధ్వజస్తంభాలను అయోధ్య రామాలయంలో ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ప్రధాన ధ్వజస్తంభం బరువు 5,500 కిలోలు కాగా, ఎత్తు 44 అడుగులు. మిగతా ఆరు ధ్వజస్తంభాలు 20 అడుగుల ఎత్తు, 700 కిలోల బరువు ఉన్నాయి.

### రామజ్యోతితో ముస్లిం మహిళలు

రామయ్య విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగే జనవరి 22న అయోధ్య నుంచి ఇద్దరు ముస్లిం మహిళలు రామజ్యోతితో వారణాసికి వెళ్లనున్నారు. కాశీకి చెందిన నజ్నీన్ అన్సారీ, నజ్మా పర్వీన్ చాలా ఏళ్లుగా రామభక్తులుగా ఉన్నారు. ఈ రామజ్యోతి గంగా - జమున సంస్కృతికి ప్రతీకగా వారు తెలిపారు.

### అల్లుడిగా రామయ్యకు మర్యాదలు!

అయోధ్యలో కొత్తగా నిర్మిస్తున్న రామమందిరమే కాకుండా జానకి మహల్ పేరుతో ఇప్పటికే ఆలయం ఉంది. ఈ మందిరంలో భక్తులు శ్రీరాముడిని అల్లుడిగా భావించి, ప్రతిరోజు 8 హారతులతో భజనలు చేస్తారు. ఏటా పుష్యమాసంలో జరిగే సీతారాముల కల్యాణం ఈ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠకు వచ్చే భక్తులు, సాధువులు బస చేసేందుకు ఈ ఆలయ ట్రస్టు విశేష ఏర్పాట్లు చేస్తోంది.

## 'ఆదిత్య' విజయం..

### నిర్దేశిత లగ్రాంజ్ పాయింట్‌కు ఆదిత్య-ఎల్1 వ్యోమనౌక



**శ్రీహరికోట, బెంగళూరు (జనం సాక్షి)**

అంతరిక్ష రంగంలో ఇస్రో మరో కీలక విజయాన్ని నమోదు చేసింది. సూర్యుని గుట్టు విప్పేందుకు భారత్ తొలిసారి ప్రయోగించిన వ్యోమనౌక ఆదిత్య-ఎల్1.. నిర్దేశిత లగ్రాంజ్ పాయింట్ (ఎల్1)కు చేరుకుంది. హాలో ఆర్బిట్ ఇన్సర్షన్ (హెచ్ఓఐ) అనే తుది విన్యాసం ద్వారా ఈ ప్రక్రియను శనివారం సాయంత్రం 4 గంటలకు ఇస్రో విజయవంతంగా పూర్తి చేసింది. ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ.. దేశం మరో మైలురాయిని దాటిందని, భారత్ తొలి సోలార్ అబ్జర్వేటరీ ఆదిత్య-ఎల్1 గమ్యస్థానానికి చేరుకుందని ప్రకటించారు. అత్యంత సంక్లిష్టమైన అంతరిక్ష యాత్రలను చేపట్టడంలో ఇస్రో అంకితభావానికి ఇది నిదర్శనమని కొనియాడారు. శనివారం చేపట్టిన విన్యాసం చాలా క్లిష్టతరమైనదని ఇస్రో అధిపతి ఎస్. సోమనాథ్ అభివర్ణించారు. 'దీర్ఘవృత్తాకారంలో ఉండే ఎల్1 ఆర్బిట్‌లో వ్యోమనౌకను అత్యంత కచ్చితత్వంతో ప్రవేశపెట్టాలి. దీని కోసం ఆదిత్య-ఎల్1 ఇంజిన్లను మండిస్తూ సెకనుకు 31 కి.మీ. వేగాన్ని అందించి సరైన మార్గంలోకి ప్రవేశించేలా చేశాం' అని పేర్కొన్నారు.

### అయిదేళ్ల పాటు పరిశోధనలు..

సెప్టెంబరు 2న తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి పీఎస్‌ఎల్‌వీ-సి57 ద్వారా ఆదిత్య-ఎల్1ను ఇస్రో ప్రయోగించింది. ప్రస్తుతం ఇది భూమి నుంచి 15 లక్షల కి.మీ. దూరంలో ఉన్న తన లక్ష్యానికి చేరుకుంది. ఈ ప్రాంతం నుంచి గ్రహణాలు, ఇతర అడ్డంకులు లేకుండా ఆదిత్యుణ్ని నిరంతరం పరిశీలించేందుకు వీలవుతుంది. ఇప్పటి నుంచి అయిదేళ్ల పాటు ఆదిత్య-ఎల్1.. సూర్యుని ఉపరితలంపై జరిగే మార్పులు, అవి అంతరిక్షంలో చూపే ప్రభావంపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తుంది. ఆదిత్య-ఎల్1లో శాస్త్రవేత్తలు ఏడు పేలోడ్‌లను పంపించారు. వీటిలో నాలుగు పేలోడ్‌లు భానుడికి ఎల్లప్పుడూ అభిముఖంగా ఉంటూ పరిశోధనలు చేపడతాయి. మిగిలినవి అంతర్గతంగా ఉండి.. వివిధ అధ్యయనాలను నిర్వహిస్తాయి. పేలోడ్‌లలో ఉండే విద్యుదయస్కాంత, కణ, అయస్కాంతక్షేత్ర డిటెక్టర్లు సూర్యుడి ఫొటోస్పియర్, క్రోమోస్పియర్‌తోపాటు సూర్యుడి వెలుపలి పొర అయిన కరోనాను అధ్యయనం చేస్తాయి. అక్కడి నుంచి వచ్చే కరోనల్ మాస్ ఎజక్షన్, ప్లాస్మా ఉష్ణోగ్రత, సాంద్రతల సమాచారాన్ని ఇస్రో విశ్లేషిస్తుంది. ఈ అధ్యయనాల ద్వారా సౌర తుపానుల రాకను ముందే పసిగట్టొచ్చని.. తద్వారా ఇక్కడి సమాచార వ్యవస్థ, ఉపగ్రహాలు దెబ్బతినకుండా కాపాడొచ్చని ఇస్రో భావిస్తోంది. ఆదిత్య-ఎల్1 విజయంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హర్షం వ్యక్తం చేశారు.



## కార్గిల్ ఎయిర్‌స్ట్రిప్‌పై తొలిసారి రాత్రివేళ దిగిన వాయుసేన బాహుబలి

**ఢిల్లీ (జనం సాక్షి)**

భారత వాయుసేన మరో ఘనత సాధించింది. అత్యంత కఠినమైన కార్గిల్ పర్వతాల్లోని ఎయిర్‌స్ట్రిప్‌పై తొలిసారి సి-130జే విమానాన్ని రాత్రివేళ ల్యాండింగ్ చేసింది. ఈ విషయాన్ని వాయుసేన సోషల్ మీడియాలో వెల్లడించింది. ఈ సైనిక విమానానికి నాలుగు టర్బోప్రాప్ ఇంజిన్లు ఉంటాయి. గరుడ్ కమాండోల శిక్షణలో భాగంగా ఈ విన్యాసం చేసింది. టెర్రైన్ మాస్కింగ్‌ను కూడా ఉపయోగించినట్లు వెల్లడించింది. వాయుసేనకు సి-130జే అత్యంత నమ్మకమైన విమానం. ఇటీవల ఉత్తరాఖండ్ సొరంగంలో చిక్కుకుపోయిన వారిని రక్షించే కార్యక్రమంలో ఇది చురుకైన పాత్ర పోషించింది. ఆ సమయంలో వాయుసేన రెండు సి-130జే విమానాలను విజయవంతంగా ఉత్తరాఖండ్ ఎయిర్ స్ట్రిప్‌పై ల్యాండింగ్ చేసింది. నాడు కఠిన వాతావరణ పరిస్థితుల్లో ఇవి భారీ ఇంజినీరింగ్ పరికరాలను అక్కడికి తరలించాయి. వాయుసేన మొత్తం 12 సి-130జే విమానాలను వాడుతోంది. ఇవి హిండన్‌లోని 77 స్క్వాడ్రన్, 87 స్క్వాడ్రన్‌లో విధులు నిర్వహిస్తున్నాయి. బలగాలు, సామగ్రి తరలింపులో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. చైనాతో వాస్తవాధీన రేఖ వద్ద మోహరింపుల్లో ఇవే కీలకం.

## 'అయోధ్య' కార్యక్రమాల్లో సర్కారు జోక్యమా..!

### జమియత్ ఉలేమా ఏ హింద్ ఆక్షేపణపక్షపాత విధానాలు మానుకోవాలని హితవు

**దిల్లీ (జనం సాక్షి):**

అయోధ్యలోని రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాల్లో ప్రభుత్వ ప్రతినిధులు క్రియాశీలకంగా వ్యవహరించడం తగదని, కేంద్రం ఇకనైనా పక్షపాత విధానాలు మానుకోవాలని ముస్లిం సంస్థ జమియత్ ఉలేమా ఏ హింద్ కోరింది. మహమూద్ మదానీ వర్గానికి చెందిన ఈ సంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో పలు అంశాలకు సంబంధించి ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాలపై ఒక ప్రకటన విడుదల చేశారు. "అయోధ్య వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ప్రార్థన స్థలాల చట్టం 1991ని కఠినంగా అమలుచేస్తామని హామీ ఇచ్చినా, దేశంలోని పలు మసీదులపై ఇప్పటికీ కోర్టుల్లో పిటిషన్లు నడుస్తున్నాయి. ఈ ధోరణి న్యాయవ్యవస్థపై పౌరులకున్న విశ్వాసం సన్నగిల్లేలా చేస్తోంది" అని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. జమియత్ కార్యాలయంలోని వక్ఫ్ శాఖను పునరుద్ధరించాలని, ఫిబ్రవరి నెలలో హైదరాబాదులో వక్ఫ్ జాతీయ సదస్సు నిర్వహించాలని తీర్మానించారు. మూక దాడులపై ఇటీవల చేసిన చట్టంపై అధ్యయనానికి త్రిసభ్య కమిటీని నియమించారు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ క్రూర దాడులను అడ్డుకోడానికి ప్రభుత్వం జోక్యం చేసుకొని, ఐరాస తీర్మానాలు అమలు జరిగేలా చూడాలని కోరారు. మణిపుర్ అల్లర్లపైనా సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. "బాబ్రీ మసీదు వివాదంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందన్న మా వైఖరిని పునరుద్ఘాటించడం ఇపుడు చాలా అవసరం. దేశానికి ఓ సవాలులాంటి ప్రస్తుత పరిస్థితుల్లో శాంతికి కట్టుబడాలి, ఎవరు రెచ్చగొట్టినా సహనం పాటించాలని ముస్లిం వర్గాన్ని కోరుతున్నాం" అని జమియత్ తెలిపింది.

### కేంద్రం అత్యుత్సాహం ఎన్నికల కోసమే..

అయోధ్య కార్యక్రమాల్లో ప్రభుత్వం చురుగ్గా పాల్గొనడం రాబోయే ఎన్నికలను ప్రభావితం చేసే ప్రయత్నంగా తాము భావిస్తున్నట్లు జమియత్ పేర్కొంది. విడిగా తాము వేర్వేరు పార్టీలకు మద్దతు తెలిపినా, జమియత్ ఏ రాజకీయ పార్టీకి వత్తాసు పలకదని స్పష్టం చేశారు. సమావేశంలో మహమూద్ మదానీతోపాటు ప్రధాన కార్యదర్శి మౌలానా హకీముద్దీన్ ఖాస్మి, దారుల్ ఉలూమ్ రెక్టార్ ముఫ్తి అబ్దుల్ ఖాసిం నౌమాని తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | సోమవారం 08.01.2024




## అంతర్జాతీయ తెలుగు మహా సభలో కవి మల్లయ్య మహర్షికి సత్కారం

**కమాన్‌పూర్(జనంసాక్షి):** ఆంధ్రప్రదేశ్ లోని ఆంధ్ర సారస్వత పరిషత్తు- చైతన్య విద్యాసంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన రెండో అంతర్జాతీయ తెలుగు మహా సభల కవిసమ్మేళనంలో పాల్గొన్న కవి మల్లయ్య మహర్షిని నిర్వాహకులు సత్కారించారు. రాజమహేంద్రవరం శ్రీ శ్రీ రాజ రాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా జనవరి 5,6,7 రోజుల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం గైట్ కళాశాల ప్రాంగణం నారాయణభట్టు వేదిక మీద జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల కవి సమ్మేళనాన్ని ఆంధ్రప్రదేశ్ పూర్వం ఉపసభా పతి మండలి బుద్ధప్రసాద్ అంకురార్పణతొ ప్రారంభమైన కవి సమ్మేళనంలో "నిజం లేని యిజాలు" గేయ కవితాగానం చేసిన పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామ నివాసి రైతు కవి రచయి త సామాజిక కార్యకర్త డెమో క్రటిక్ జర్ణలిష్ణ్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కవి కూచన మల్లయ్య మహర్షికి మెడల్, ప్రశంసాపత్రంతో సత్కరించారు.

## గుండెపోటుతో మహిళా కూలి మృతి

**ముత్తారం (జనంసాక్షి )**



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన దాంపెల్లి మల్లమ్మ (55) సంవత్సరాలు ఆమె జీవన ఉపాధి కోసం రోజువారీగా వ్యవసాయ కూలి పనులకు వెళ్తుండేది ఆదివారం రోజుమాదిరిగానే గ్రామానికి చెందిన కిలిశెట్టి సది అనే రైతు పత్తి చేనులో పత్తి తీయడానికి వెళ్లిన మల్లమ్మ ఒకసారిగా ఒళ్ళు తిప్పుతున్నట్టు, గుండె వైపునొప్పి వస్తుందని తోటి కూలీలతో పాటు యజమానికి చెప్పి పడిపోవడంతో ఆ యజమాని కుటుంబ సభ్యుల కు సమాచారం ఇవ్వడంతో పంట చేను వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ సంప్రదించగా ఆ డాక్టర్ మల్లమ్మ పరిస్థితి బాగాలేదని వెంటనే పెద్ద హాస్పిటల్ కి తీసుకువెళ్లాలని తెలపడంతో కుటుంబ సబ్యులు స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి భర్త కుమారుడు కూతురు, ఉన్నారు.మల్లమ్మ ను కోల్పోయినా కుటుంబ సభ్యులు బోరునా విలపిస్తున్నారు

# అసత్య ప్రచారాలు సరికాదు

- బోయినపల్లి సరితరావు ఎవరో నాకు తెలియదు
- తీన్మార్ మల్లన్న ఓ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ అయితే వాస్తవమేంటో తెలుసుకోవాలి
- మండిపడ్డ కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 07 (జనంసాక్షి) :** నిజం గడపదాటక ముందే అబద్ధం ఊరంతా తిరిగి వస్తుందనే మాట వాస్తవమవుతుందని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ జెన్ కోలో సీఎండీ ప్రభాకర్ రావు బోయినపల్లి సరితరావు అనే యువతికి ఎఇ ఉద్యోగం ఇచ్చారని నెలకు రూ. 1.50 (ఒక లక్ష యాభై వేలు) జీతభత్యాలు ఇస్తున్నారని ఆ యువతి మాజీ ఎంపీ వినోద్ కుమార్ బంధువుఅని మాట్లాడటంతో పాటు తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ లో ప్రసారం చేశారని పేర్కొన్నారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు బీజేపీ, కాంగ్రెస్ సోషల్ మీడియా వాళ్ళు దుష్ప్రచారం చేశారు. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నా మిత్రులు, బంధువులు ఫోన్లు చేశారు. వినోద్ మీకు అన్న లేరు అసలు అన్నబిడ్డ ఎక్కడ నుంచి వచ్చారని అడుగుతున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టులను ఒకే విషయం సూటిగా అడుగుతున్న ఇన్వెస్టిగేషన్ జర్నలిస్టు అంటే ఇన్వెస్టిగేషన్ లో ఏదైనా తప్పిదం జరిగితే సరిచేసుకోవాలి. తీన్మార్ మల్లన్న నా వివరణ తీసుకోకుండా క్యూ న్యూస్ లో వార్త ప్రసారం చేశారు.అసలు ఆ ఉద్యోగం ఎవరికి వచ్చింది.. ఎవరు ఇచ్చారనే విషయం నాకు తెలియదు.నీరవ్ మోడీ బ్యాంకులను ముంచి బయట దేశాల్లో ఉంటున్నారు, నీరవ్ మోడీ మరి నరేంద్ర మోదీ కి బంధువు అవుతాడా, దీనిపై బండి సంజయ్...బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి. రాజకీయ ప్రత్యర్థులు ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలి.. బండి సంజయ్, అతడి అనుచరులు ఇలాంటి దిక్కుమాలిన వ్యవహారం చేయడం సరికాదని ఇలాంటి చిల్లర వ్యవహారం చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు.తీన్మార్ మల్లన్న దీనిపై సమాధానం చెప్పాలన్నారు. 2004లో మొదటి సారిగా ఎంపీగా గెలిచాను. ఇప్పటికి 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. ఇప్పటి వరకు ఒక్క తప్పు చేశానని ఎవరైనా అడగండి చెపుతారు. ఇప్పటి వరకు చట్టవ్యతిరేక పనులు చేయలేదు. నర్సులు, జూనియర్ ఇంజనీర్ల రిక్రూట్ మెంట్ కోసం నేను వారి తరపున సుప్రీం కోర్టు వరకు వెళ్లడం జరిగిందని నేను న్యాయం కోసం కొట్లాడే వ్యక్తిని అన్యాయం జరిగే పని ఏనాడు చేయలేనన్నారు.ఇంటి పేరును బట్టి ఇలాంటి దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా సోషల్ మీడియా మిత్రులు నిజం తెలుసుకుని దుష్ప్రచారం చేయకండని తెలిపారు. ప్రచారం చేసే వార్తలో ఎంత వరకు నిజం ఉంది, ఎంత వరకు అబద్ధం ఉంది అనేది తేల్చుకున్న తర్వాత వార్తలు ప్రసారం చేయాలని ఇలాంటి తప్పుడు రాతలు రాస్తే బాగుండదని తెలిపారు. బీఆర్ఎ స్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవిందర్ సింగ్, మేయర్ సునీల్ రావు, సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎల్ సీనియర్ నాయకులు జమీల్, చీటి రాజేందర్ రావు, జక్కుల నాగరాజు, ప్రభావతి, మధుసూదన్ రెడ్డి, హరిప్రసాద్, సంపత్ గౌడ్, సాజిద్, శోభ, రేణుక, రేణుక పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ముస్తాబాద్ జనవరి 7 (జనంసాక్షి):** 25 సంవత్సరాలు ఒకే పాఠశాలలో.. ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు దత్త సాయి ఫంక్షన్ హాల్లో ఆదివారం చోటుచేసుకుంది. 1998- 99 సంవత్సరంలో నూతన విద్యానిలయంలో పదవ తరగతి చదువుకున్న బ్యాచ్ ఒకే చోట కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 25 ఏళ్ల తర్వాత ఎవరెవరు ఎక్కడెక్కడ ఉన్నారు. ఏం చేస్తున్నారు.. వాళ్ళ కుటుంబ నేపథ్యం, వారి ఉద్యోగాలు, వ్యాపారాలు మొదలైన విషయాలపై పూర్వ విద్యార్థులు తమ వివరాలను అనుభవాలను పంచుకున్నారు. తామంతా ఇక్కడికి రావడం అప్పుడు చదువుకున్న స్నేహితులతో కలిసి తమ అనుభవాలను అభిప్రాయాలను వెల్లడించడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఇలాగే పూర్వ విద్యార్థులు కలుసుకొని ఆనందాన్ని పంచుకోవాలని తీర్మానించుకున్నారు. కష్ట సుఖాలలో ఒకరికొకరు అండగా నిలుస్తూ ముందుకు సాగాలని అనుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి సహ పంక్తి భోజనం చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గూడెం మహేందర్. అరుట్ల బాలిరెడ్డి. పిట్ల బాలకిషన్. ముస్తాబాద్ సింగిల్ విండో వైస్ చైర్మన్ నిమ్మల రవి అక్క పెల్లి దేవిక. వంగ త్రివేణి. ఎండి ఫర్ జన బేగం. ఎండి మున్ తాన్. విద్య బుద్ధుల్ నేర్పిన ఉపాధ్యాయులు గోపాల్ రావు. రామ్ రెడ్డి పరశురాములు. కనకయ్య. చంద్రం.సన్మానించారు తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో 11580 ప్రజా పాలన దరఖాస్తులు

**రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమరయ్య గౌడ్**



**రామగిరి(జనంసాక్షి):** ప్రజాపాలన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో మండల మొత్తం 11,580 అప్లికేషన్ రావడం జరిగిందని రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తెలిపారు. ఇంకా ఎవరైనా ఆధార్ కార్డు లేక ఉన్న వారు ఉంటే ఈనెల 17వ తేదీ లోగా రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అప్లై చేసుకోవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కొలువుతీరిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షలు రూపాయలు బీమా ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రతి నాలుగు నెలకొకసారి ఈ ప్రజాపాలన కార్యక్రమం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం కోరారు.

## 17 లోగా దరఖాస్తుల ఆన్ లైన్ పూర్తి చేయాలి

**జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి**



**కమాన్‌పూర్, (జనంసాక్షి) :** ఈనెల 17 లోగా ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మండలాధికారులను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆదివారం కమాన్ పూర్ ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఆన్లైన్ ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట కమాన్ పూర్ ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ శేషయ్యసూరి, పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లు, సిబ్బంది ఉన్నారు.

## ప్రజా పాలనలో 7939 దరఖాస్తులు

**కమాన్ పూర్ ఎంపీడీవో విజయ్ కుమార్**

**కమాన్‌పూర్(జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో ప్రజాపాలనలో ఆరు గ్యారంటీ ల కోసం మొత్తం 7939 దరఖా స్తులు వచ్చినట్లు కమాన్పూర్ ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు. ఈ దరఖాస్తుల ఆన్లైన్ కోసం ఎంపీడీవో కార్యాలయంలో 10 కంప్యూటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ కొనసాగుతున్నదని ఇప్పటి వరకు 1400 దరఖాస్తులు ఆన్లైన్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## అయోధ్య అక్షింతల వితరణ

**రామగిరి(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గోకుల్ నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో కల్వచర్ల లోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం నుండి అయోధ్యలో భవ్యమైన రామ మందిరం కోసం పూజ జరుపబడిన అక్షింతలు తీసుకొన్న అనంతరం వితరణ కార్యక్రమన్ని గోకుల్ నగర్ పుర వీధుల్లో కోలాటం మరియు భజన కార్యక్రమాలు చేస్తూ మహిళలు మంగళారతులు తో స్వాగతం పలుకుతూ అక్షింతలు తీసుకోవడం జరిగింది. ఇట్టి వితరణ కార్యక్రమం ఆదివారం శోభయానమానంగా ఊరేగించడం జరిగింది. జంగ మల్లయ్య, మేకల ఓదెలు, శీలం కొమురయ్య, బనుక అంజయ్య, బుట్టి రాజయ్య, శీలం లక్ష్మణ్,శీలం మల్లేష్,మేకల మారుతి,గడ్డి శ్రీకాంత్,శీలం రాజు,చిరుగు సూర్యం, అనవేని ఓదెలు, అనవెని కుమార్, బనుక కొండయ్య, గొల్లపల్లి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వరాష్ట్ర ఉద్యమకారుల ఆత్మీయబంధు రేవంత్ రెడ్డి

**ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు**




**కరీంనగర్ బ్యూరో, జనవరి 07 (జనంసాక్షి):** అమరవీరుల పనిదానాలతో తెలంగాణ ఉద్యమకారుల పోరాటాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది కేసీఆర్ ఉద్యమకారుల ద్రోహిగా మారి ఉద్యమకారులను పేరు ఎత్తకుండా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా 33 జిల్లాల్లో ఉద్యమకారుల కోసం ఐక్యపరుస్తూ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలుస్తూ ఉద్యమకారుల సంక్షేమ కోసం మేనిఫెస్టోలో చేర్చాలని కోరడం జరిగింది. రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులను అనేకసార్లు కలిసి వివరించడం జరిగింది. ఉద్యమకారుల ఆవేదనను అర్థం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలో ఉద్యమకారులకు 250 గజాల స్థలము చేర్చింది ఇచ్చిన హామీలను అమలుపరచడం కోసం కార్యచరణను కొనసాగిస్తుంది రేవంత్ రెడ్డి ఉద్యమకారుల ఆత్మీయ బంధువుగా మారినాడు నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమ పార్టీకి నాయకులకు ఉద్యమకారులు మద్దతు ఇచ్చి గద్దెనెక్కిస్తే వారు పట్టించుకోలేకపోయారు. తద్వారా ఇవాళ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది ఈ సందర్భంగా 17 పార్లమెంట్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు ఈనెల 7 నుండి ప్రారంబిస్తున్నాం గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేసిన పోరాటాలు సభలు సమావేశాలు ద్వారానే నేడు ఉద్యమకారులు అందరికి గుర్తింపు లభించిందని ప్రభుత్వం కార్యక్రమాలను ప్రారంభించిందని ఘంటపదంగా చెబుతున్నా తెలంగాణ ఉద్యమకారులందరూ రేవంత్ రెడ్డి ని తమ ఆత్మీయ బంధువుగా భావిస్తున్నారు 23 సంవత్సరాల కేసీఆర్ ని గుడ్డిగా నమ్మడం వల్లనే ఉద్యమకారులు మోసపోయారని ఇప్పటికీకైనా కేసీఆర్ ను తెలుసుకొని గత ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. ఇప్పటికైనా కేసీఆర్ తన పద్ధతిని మార్చుకొని ఉద్యమకారుల కోసం ఆలోచించాలని కోరుతున్నామని ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వడానికి ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు. ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాసరావు, కరీంనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురమల శ్రీనివాస్, తెలంగాణ ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంట ఆనంద్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి, ప్రసన్న మాధవి, భోగి పద్మ , శ్రీనివాస్, అన్న సదా నందం, రాజేశ్వరి, దేవేంద్ర, లక్ష్మి , భాగ్య పాల్గొన్నారు.



## కేసీఆర్‌ను పరామర్శించిన నరసింహన్ దంపతులు

ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా, కేసీఆర్ గత నెలలో బాత్రూమ్‌లో జారి పడటంతో తుంటి ఎముక విరిగింది. దాంతో యశోద ఆస్పత్రి వైద్యులు ఆయనకు సర్జరీ చేసి నాలుగు వారాల విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అప్పటి నుంచి ఆయన నందినగర్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు ఆయనను పరామర్శించేందుకు వస్తున్నారు. గురువారం ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి కూడా కేసీఆర్‌ను పరామర్శించి వెళ్లారు.మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు కేసీఆర్‌ను పరామర్శించేందుకు వచ్చిన సందర్భంగా మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, బీబీ పాటిల్ తదితరులు కూడా అక్కడికి వచ్చారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, గవర్నర్ హోదాలో నరసింహన్ అందించిన సంపూర్ణ సహకారం చర్చకు వచ్చిన సందర్భంలో.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు తమ నివాసానికి వచ్చిన అతిథులను కేసీఆర్ దంపతులు నిండు మనసుతో సత్కరించారు.

# ఐక్యమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

**టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్**

**బోధన్, జనవరి 7 ( జనంసాక్షి ) :** మున్నూరు కాపుల ఐక్యమత్యంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ స్పష్టం చేశారు. ఆదివారం బోధన్ పట్టణం రాకాసీపేట్ మున్నూరుకాపు సంఘంలో బోధన్ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బీర్కూరు బుజ్జి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గంగాశంకర్ మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు తమ కులం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నప్పటికీ మున్నూరు కాపు సంఘం ప్రతినిధిగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అప్పుడే సంఘం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. వార్డులు, గ్రామాలలో మున్నూరు కాపు కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు ఆర్థిక పరిపుష్టి కలిగించే విధంగా ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి మున్నూరుకాపులో బీద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రణాళికలను రూపొందించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. బేషజాలకు వెళ్లకుండా మున్నూరుకాపు సంఘం అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని అప్పుడే సమాజంలో మున్నూరుకాపులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఈ విషయంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని గంగాశంకర్ హామీ ఇచ్చారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం క్యాలెండర్ ముద్రణకు సహకరించిన దాతలను, సమావేశ నిర్వహణకు చేయూతనిచ్చిన వారిని ఘనంగా సన్మానించారు. మున్నూ రు కాపు బోధన్ పట్టణ అధ్యక్షులు బీర్కూరు బుజ్జి, కార్యదర్శి మాసుల శ్రీను, ఉపాధ్యక్షులు సాయిలు, గంగాధర్, ఎంఎల్ బాబు, యూత్ అధ్యక్షులు యేషాల రవి, ఎర్రం సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంజీవ్, ఎడపల్లి ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కంజర్ వినాయకరాజు, నవీన్, అజయ్, నర్సింగ్ తో పాటు సంఘ బాద్యులు పాల్గొన్నారు.



మంథని న్యూస్ 01

## కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని లోని శ్రీ లక్ష్మి భారతి ఫంక్షన్ హాల్లో షోటోకాన్ కరాటే ఇన్ స్ట్రక్టర్ కోనేద్ర నాగరాజు ఆధ్వర్యంలో 50 విద్యార్థులకు గ్రేడింగ్ టెస్టు నిర్వహించటం జరిగింది. అత్యధిక ప్రతిభను కనబరచిన విద్యార్థులకు 18 జూనియర్ రెడ్, 20 ఎల్లో బెల్ట్ , 6 గ్రీన్, 3 పర్పుల్, 3 బ్రౌన్ బెల్టులు, ప్రశంసాపత్రం ప్రదానం చేయటం జరిగింది. అలాగే న్యూ ఢిల్లీ లో జరిగిన ఎస్. జి. ఎఫ్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో అండర్ 17, - 35 కేజీ విభాగంలో బేర ఆదిత్య తేజకి బ్రౌంజ్ మెడల్ సంపాదించుకున్న సందర్భంగా సన్మాణించటం జరిగింది. జరిగిన గ్రేడింగ్ టెస్ట్ లో హర్హత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేయటం జరిగింది. కరాటే వలన క్రమ శిక్షణ, శరీర దృఢత్వం, ఆత్మ రక్షణకు కరాటే దోహదపడుతుంది అని చెప్పటం జరిగింది. అలాగే ఈ రోజుల్లో మహిళలు ప్రత్యేకంగ కరాటే ఆత్మ రక్షణ కొరకు నేర్చుకోవాలని చెప్పటం జరిగింది. గ్రేడింగ్ టెస్టు కి షోటోకాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య పర్యవెక్షించం జరిగింది. ముఖ్య అతిథులుగా మంథని సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ , పెద్దపల్లి జిల్లా ఎస్.జి. ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షునిగా మట్ట నరసయ్య




**కమాన్‌పూర్(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్ర ఆటో యూనియన్ అధ్యక్షునిగా మట్ట నంసయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించుకొని కమిటీని ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా పోల్ దాసరి సంపత్ ప్రధాన కార్యదర్శిగా సహాయ కార్యదర్శిగా ఎండి తాజ్ మేడ తిరుపతి కోశాధికారిగా జంగేపల్లి తిరుపతి లను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా సుంచు శ్రీనివాస్ ఆడెపు సారయ్య ఎండి అమీర్ మానక ఓదెలు పెనుకొండ సతీష్ శ్రీహరి కందుల నర్సింగ్గం శ్రీధర్ నస్పూరి బాలు ఇరుగు రాళ్ల రాజు ఓరుగంటి మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అధ్యాపకుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



**ముత్తారం(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధ్యాపకుల పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముత్తారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో పౌర శాస్త్ర అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న ఈ శ్రీనివాస్ ను రాష్ట్ర అధ్యాపకుల కమిటీ ఆదేశాల మేరకు శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల అభ్యోన్నతి కోసం తోపాటు గ్రామీణ ప్రాంతాల నుండి ప్రభుత్వ కళాశాలకు వస్తున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరం

**సద్వినియోగం చేసుకోవాలి : లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్**



**మల్లాపూర్(జనంసాక్షి):** లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఈనెల తొమ్మిదవ తేదీన గొర్రెపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లాపూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల ఒక గ్రామంలో రేకుర్తి కంటి దావకాన సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం చేపడుతామని, ఈ సదవకాశాన్ని మల్లాపూర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. అనంతరం మల్లాపూర్ లయన్స్ క్లబ్ సేవలను గుర్తించి వైకుంఠ రథమును అందజేసిన తోట రాజారంను ఘనంగా సన్మానించారు. ఇక్కడ రీజియన్ కార్యదర్శి రుద్ర రామ్ ప్రసాద్, సభ్యులు పూప్పాల మహేష్, బెజ్జారపు ధనుష్, నాయకులు ఎర్ర రమేష్, ఆకుతోట నరసయ్య, నూతి పల్లి రాజం, ఉయ్యాల లక్ష్మణ్, రాజేందర్ యాదవ్, పెద్దిరెడ్డి అశోక్, తదితరులు పాల్గొన్నారు

## భాజపా,బీఆర్ఎస్ చీకటి ఒప్పందం

నుంచి గట్టెక్కించి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతామని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని ఆరోపించారు. ఈ మేరకు 30 రోజుల కాంగ్రెస్ పాలనపై ఆయన ట్వీట్ చేశారు."రాష్ట్రం అప్పుల పాలైనప్పటికీ వాటిని అధిగమించి.. సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం. ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం. విభజన హామీల అమలు కోసం కేంద్రానికి విన్నవిస్తాం. ఎలాంటి భేషజాలకు పోకుండా పాలన కొనసాగిస్తాం. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. ఇప్పుడు పాలన, అభివృద్ధే ముఖ్యం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం సమష్టి బాధ్యత. ప్రభుత్వంలోని ప్రతి వ్యవస్థ నా కోసమే ఏర్పాటు చేశారని.. పౌరులు అనుకునే విధంగా మా పరిపాలన సాగుతుంది" అని తెలిపారు.

## అభ్యర్థులను మార్చి ఉంటే గెలిచేవాళ్లం

పార్లమెంటు ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరగబోతోంది. పోటీలో భారాసకే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. జిల్లాల సంఖ్య తగ్గించేందుకు సీఎం రేవంత్ కమిషన్ వేస్తామంటున్నారు. కొత్త జిల్లాలు రద్దు చేస్తే ప్రజలు ఊరుకుంటారా? అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగులను మార్చి ఉంటే బాగుండేది. పార్లమెంటు ఎన్నికల్లో అలాంటి పొరపాట్లు జరగనివ్వం. కాంగ్రెస్ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఒత్తిడి పెంచుదాం" అని చెప్పారు.

## నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం

నుజ్జు నుజ్జు కాగా, డ్రైవర్ వినోద్ (45) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మరో ఏడుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను తొలుత కావలి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తీసుకెళ్లారు.వీరిలో సీతమ్మ (65) అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించి కేసు నమోదు చేశారు. టీఎస్ఆర్టీసీ బస్సు మిర్యాలగూడ నుంచి తిరుపతికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.

## ఢిల్లీలో గజగజ

మూసివేస్తున్నట్టు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది.ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలతో పాటు గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలకు జనవరి 12 వరకూ సెలవలు ప్రకటించామని విద్యాశాఖ మంత్రి అతిషి ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. నర్సరీ నుంచి 5వ తరగతి విద్యార్థులకు చలి వాతావరణం కారణంగా రాబోయే ఐదు రోజులు ఢిల్లీలో స్కూల్స్ మూసివేస్తున్నట్టు అతిషి పేర్కొన్నారు.జనవరి 15న ప్రాథమిక తరగతుల విద్యార్థులు తిరిగి స్కూల్‌కు వచ్చే అవకాశం ఉందని ఢిల్లీ విద్యా ధాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. స్కూల్స్ తమ విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహించవచ్చని ఉత్తర్వులు వెల్లడించాయి. చలి వాతావరణం దృష్ట్యా పాఠశాలలు ఉదయం 8 గంటలకు ముందు ప్రారంభం కావని, సాయంత్రం 5 గంటల తర్వాత తరగతులు నిర్వహించరని ఉత్తర్వులు స్పష్టం చేశాయి.

# ఆట



# మళ్లీ వచ్చేశారు..

## రోహిత్, కోహ్లీ మళ్లీ టీ20ల్లోకి.. అఫ్గాన్‌తో సిరీస్‌కు ఎంపిక

దక్షిణాఫ్రికాపై రెండో టెస్టులో ఘన విజయం సాధించి కొత్త ఏడాదిలో శుభారంభం చేసిన టీమ్‌ఇండియా (వజీఎ ఎనిటతిజీ).. ఇప్పుడు మరో సిరీస్‌కు సిద్ధమైంది.స్వదేశంలో అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్‌లో తలపడనుంది. జనవరి 11 నుంచి ప్రారంభంకానున్న ఈ సిరీస్ కోసం సెలక్షన్ కమిటీ 16 మందితో జట్టును ఎంపిక చేసింది.టీమ్‌ఇండియా సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 14 నెలల తర్వాత అంతర్జాతీయ టీ20ల్లోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నారు. 2022 టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన సెమీ ఫైనల్‌లో వీరిద్దరూ చివరిగా ఆడారు. అఫ్గాన్‌తో టీ20 సిరీస్‌కు కోహ్లీ, రోహిత్‌ను ఎంపిక చేయడంతో ఈ ఏడాది జూన్‌లో జరిగే టీ20 ప్రపంచకప్‌లోనూ వీరు ఆడే అవకాశం ఉంది. ఈ సారి టీ20 ప్రపంచకప్‌ను ఎలాగైనా సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో ఈ ద్వయాన్ని తిరిగి టీ20ల్లోకి తీసుకున్నారని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. స్టార్ పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లకు విశ్రాంతినివ్వగా.. గాయాల కారణంగా హార్దిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్, రుతురాజ్ గైక్వాడ్ ఈ సిరీస్‌కు దూరమయ్యారు.

# ఫ్చ్.. నాదల్

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు దూరం

కెరీర్‌లో 22 గ్రాండ్‌స్లామ్‌లను సొంతం చేసుకున్న స్పెయిన్ టెన్నిస్ స్టార్ రఫేల్ నాదల్ ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొనడం లేదు. 'కండరాల్లో చీలిక' గాయం కారణంగా దూరంగా ఉంటున్నట్లు నాదల్ ప్రకటించాడు. త్వరలోనే కోలుకుని వచ్చేస్తానని ట్వీట్ చేశాడు."బ్రిస్బేన్‌లో ఇంటర్నేషనల్ టోర్నీ క్వార్టర్ ఫైనల్ సందర్భంగా కండరాలకు సంబంధించి చిన్న సమస్య వచ్చింది. కాస్త నన్ను ఆందోళనకు గురి చేసింది. మెల్‌బోర్న్ వెళ్లి ఎంఆర్ఐ స్కాన్ తీయించా. కండరాల్లో చిన్నపాటి చీలిక కనిపించింది. అయితే, గతంలో నా శరీరంలో ఎక్కడైనా గాయపడ్డానో అక్కడే ఈసారి జరగకపోవడం శుభవార్తే. త్వరగా కోలుకొని మీ ముందుకొస్తా. ఇప్పుడు నేను ఐదు సెట్ల మ్యాచ్‌లకు సిద్ధంగా లేను. అందుకే, ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా. తదుపరి చికిత్స కోసం స్పెయిన్‌కు వెళ్లి వ్యక్తిగత డాక్టర్‌ను కలుస్తా. కొన్నాళ్లు విశ్రాంతి తీసుకుని ప్రాక్టీస్ మొదలుపెడతా""ఆస్ట్రేలియన్ ఓపెన్ కోసం టెన్నిస్ కోర్టులోకి దిగాలని గతేడాది చాలా శ్రమించా. కీలకమైన టోర్నీకి ముందు ఇలా జరగడం బాధగా ఉంది. కానీ, నా లక్ష్యం మాత్రం మరిచిపోను. మరో మూడు నెలల్లో రాకెట్ పడతా. మెల్‌బోర్న్ ప్రేక్షకుల ముందు ఆడలేకపోతుండటం బాధాకరంగా ఉంది. టాప్ ప్లేయర్లందరూ ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగారు.



# రంజీలో 'డబుల్' కొట్టిన పుజారా

టీమ్‌ఇండియా టెస్టు స్పెషలిస్టు, వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్‌లో పుజారా నిరాశపరిచాడు. కీలకమైన మ్యాచ్‌లో విఫలమవడంతో తర్వాత వెస్టిండీస్, సౌతాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లకు అతడిని పక్కన పెట్టారు. తిరిగి ఎలాగైనా జాతీయ జట్టులో చోటు దక్కించుకోవాలనే పట్టుదలతో ఉన్న ఈ సౌరాష్ట్ర ఆటగాడు రంజీ ట్రోఫీలో అదరగొడుతున్నాడు. ఝార్ఖండ్‌తో జరుగుతున్న ఎలైట్ గ్రూప్ ఏ మ్యాచ్‌లో పుజారా (243×; 356 బంతుల్లో 30 ఫోర్లు) డబుల్ సెంచరీ బాది అజేయంగా నిలిచాడు. ప్రేరక్ మన్కడ్ (104×; 176 బంతుల్లో) సెంచరీ చేశాడు. 406/4 స్కోరుతో మూడో రోజు, ఆదివారం ఆటను ప్రారంభించిన సౌరాష్ట్ర.. 578/4 వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి 436 పరుగుల ఆధిక్యం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఝార్ఖండ్ 142కే ఆలౌటైంది.జనవరి 25 నుంచి భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. ఇంగ్లాండ్ ఇప్పటికే తమ జట్టును ప్రకటించింది. అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ త్వరలోనే భారత జట్టును ప్రకటించనుంది. ఝార్ఖండ్‌పై డబుల్ సెంచరీ బాదిన పుజారా సెలక్టర్లకు రేసులో తాను కూడా ఉన్నానని చెప్పకనే చెప్పాడు. అతడిని జట్టులోకి తీసుకోవడంపై సెలక్షన్ కమిటీలో కచ్చితంగా చర్చ జరిగే ఛాన్స్ ఉంది. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు దూరంగా ఉన్న వెటరన్ ఆటగాడు అజింక్య రహానెను కూడా ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపిక చేస్తారని వార్తలొస్తున్నాయి. మరి వీరిద్దరికి అవకాశం కల్పిస్తారా? లేదా భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్త ఆటగాళ్లను కొనసాగిస్తారా అనేది మరికొన్ని రోజుల్లో తేలనుంది.



### కోచ్‌గా పనిచేయాలనేదే నా ఆశయం: డేవిడ్ వార్నర్

అంతర్జాతీయ వన్డే, టెస్టు కెరీర్‌కు వీడ్కోలు పలికిన ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ డేవిడ్ వార్నర్‌కు ఓ ఆశయం ఉందట. ప్రస్తుతం టీ20లకు అందుబాటులో ఉన్న వార్నర్.. భవిష్యత్తులో క్రికెట్ నుంచి పూర్తిగా దూరమైతే కోచింగ్ బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తి చూపిస్తాడట. "నేను కోచ్‌గా రాణించగలననే నమ్మకం ఉంది. భవిష్యత్తులో నా ఆశయం కూడా అదే. దీని గురించి ఇప్పటికే నా భార్యతో మాట్లాడా. సంవత్సరంలో కొన్ని రోజులు దూరంగా ఉండాల్సి ఉంటుందని చెప్పా" అని వార్నర్ వెల్లడించాడు."నా కెరీర్‌లో ఎప్పుడూ ఎవరికీ ఇబ్బంది కలిగించలేదని అనుకుంటున్నా. ఆట కోసం తీవ్రంగా శ్రమించా. జట్టు కోసం నా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించా. ఒకవేళ మళ్లీ గతం పునరావృతమైతే.. ఇంకాస్త ఓపిక ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తా. కెరీర్ ప్రారంభంలో చాలా అగ్రెసివ్‌గా ఉండేవాడిని. రాన్రాను పరిణతి సాధించా. జట్టులో నా పాత్ర ఏంటనేది స్పష్టంగా తెలుసు. బ్యాటింగ్‌కు వెళ్లినప్పుడు ప్రత్యర్థి బౌలింగ్‌పై విరుచుకుపడటం చాలా ముఖ్యం. అని వార్నర్ తెలిపాడు.

### పిచ్‌పై రోహిత్ వ్యాఖ్యలే కరెక్ట్..

కేప్ టౌన్ పిచ్‌పై రోహిత్ శర్మ చేసిన వ్యాఖ్యలకు మద్దతు తెలిపిన భారత మాజీ క్రికెటర్.. అఫ్గాన్‌తో టీ20 సిరీస్ కోసం జట్టు ఎంపికపై తర్జనభర్జనలు.. బిగ్‌బాష్ లీగ్‌లో నాటౌట్‌ను ఔట్‌గా ప్రకటించడంపై విమర్శలు.. ఇలాంటి క్రికెట్ విశేషాలు మీ కోసం.. పిచ్ బాగోలేకపోతే.. అదే చెప్పాలి: చోప్రా'కేప్ టౌన్, వాండరర్స్ మైదానాల్లో జట్టును గెలిపించిన ఏకైక కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. దక్షిణాఫ్రికాతో రెండో టెస్టు ముగిసిన తర్వాత పిచ్ గురించి అతడు చేసిన వ్యాఖ్యలు నిజం. రోజున్నరలోనే మ్యాచ్ ముగిస్తే.. పిచ్ బాగుందని ఎలా చెప్పగలం? భారత్‌లోనైనా.. విదేశాల్లోనైనా ఒకేలా స్పందించాలి. కొందరు ఓవర్సీస్ మాజీలు ఇప్పుడు అస్సలు మాట్లాడరు. ఐసీసీ రిఫరీ పిచ్‌కు ఏ రేటింగ్ ఇస్తాడో చూడాలి" అని భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు.

### రెండో టెస్టులో కెప్టెన్‌గా రోహిత్ మిస్టేక్ అదే..

దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌ను భారత్ 1-1తో సమం చేసింది. తొలి టెస్టులో ఘోర పరాభవం తర్వాత టీమ్‌ఇండియా పుంజుకున్న తీరు అద్భుతం. రోహిత్ శర్మ కెప్టెన్సీపై మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు."టెస్టుల్లో విజయం సాధించే ఉత్సాహం ఒక్కసారి ఆగితే.. దానిని కొనసాగించడం చాలా కష్టం. అంతకుముందు వన్డే సిరీస్‌ను గెలిచిన టీమ్‌ఇండియా తొలి టెస్టులో ఓడింది. ఆ తర్వాత రెండో మ్యాచ్‌లో విజయం బౌలర్ల ప్రతిభ వల్లే సాధ్యమైంది. సిరాజ్, బుమ్రా అత్యుత్తమ స్పెల్ వేశారు. కెప్టెన్‌గా రెండు టెస్టుల్లోనూ రోహిత్ పొరపాట్లు చేశాడు. రెండో టెస్టులో మార్‌క్రమ్ పరుగులు చేస్తున్న క్రమంలో సిరాజ్‌తో కేవలం ఒక్క ఓవర్‌ను మాత్రమే వేయించాడు. ఇది అతిపెద్ద మిస్టేక్. అందుకే దక్షిణాఫ్రికా లీడ్ 70 పరుగులు దాటింది.టెస్టు బ్యాటర్‌గా రోహిత్ 'పాత తరం' ఆటగాళ్ల జాబితాలో చివర్లో ఉన్నాడు.



రకుల్ ప్రీత్ సింగ్

## ప్రియమైన వారికి సమయాన్ని కేటాయించడం సంతోషంగా ఉంది

కుటుంబంతో కలిసి విహారయాత్ర కోసం మెక్సికో వెళ్లారు నటి ప్రియాంక చోప్రా. సంబంధిత ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేశారు. "మనసుకు హాయినివ్వడం కోసం సమయం తీసుకున్నా. ప్రియమైన వారికి సమయాన్ని కేటాయించడం సంతోషంగా ఉంది" ఆమె అన్నారు.'యానిమల్' సక్సెస్‌మీట్‌కు బ్లాక్‌డ్రెస్‌లో హాజరయ్యారు నటి త్రిప్తిడిమ్రి. దీనికి సంబంధించిన ఫొటోలు షేర్ చేస్తూ.. బ్లాక్‌హార్ట్ ఎమోజీని జత చేశారు.
నటి ప్రియాంక మోహన్ తాజాగా ఫొటోషూట్‌లో పాల్గొన్నారు.

## ఓటీటీలోనూ 'హాయ్ నాన్న'..అదుర్స్..

నాని హీరోగా నూతన దర్శకుడు శౌర్యువ్ తెరకెక్కించిన చిత్రం 'హాయ్ నాన్న'. ప్రేక్షకుల హృదయాలకు హత్తుకున్న ఈ సినిమా నాలుగు రోజుల క్రితం నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఓటీటీలో విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పుడిది అక్కడ టాప్‌లో కొనసాగుతూ ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఏకంగా టాప్ 10లో మూడు స్థానాలను సొంతం చేసుకుంది. మంచి ప్రేమ కథగా, కూతురి సెంటిమెంట్ మూవీగా అలరించిన 'హాయ్ నాన్న'కు డిజిటల్ ప్రేక్షకులు కూడా ఫిదా అవుతున్నారు. నెట్‌ఫ్లిక్స్‌లో ఐదుభాషల్లో విడుదలైన ఈ చిత్రం తెలుగులో టాప్ వన్‌లో ఉంది. హిందీలో 5వ స్థానం, తమిళంలో 10లో నిలిచింది. దీంతో నాని ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. మరోవైపు ఇందులోని ఎమోషనల్ సీన్స్ కూడా సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి.ప్రస్తుతం నాని 'సరిపోదా శనివారం'తో బిజీగా ఉన్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో.. డి.వి.వి.ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుండగా ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. భిన్నమైన కథాంశంతో ఇది రూపొందుతోంది. మిగిలిన రోజుల్లో సాదాసీదాగా ఉంటూ.. శనివారం మాత్రమే శక్తిమంతుడిగా కనిపించే హీరో కథగా రానుంది. యాక్షన్ సన్నివేశాలతో పాటు వినోదానికి కూడా ఇందులో పెద్దపీట వేయనున్నారు. దీని తర్వాత 'బలగం' వేణు దర్శకత్వంలో నాని ఓ సినిమా చేసే అవకాశముంది.



# జనంసాక్షి సినిమా

## పవన్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్..

హైదరాబాద్: పవన్‌కల్యాణ్ 'సాహో' ఫేమ్ సుజీత్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఓజీ' గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రూపుదిద్దుకుంటోంది.ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దీనిని ఉద్దేశించి నటుడు వెంకట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్‌కల్యాణ్ అభిమానులకు ఇది తప్పకుండా నచ్చుతుందన్నారు."ప్రస్తుతం రెండు చిత్రాల్లో నటిస్తున్నా. హీరోగా ఇటీవల సినిమా ప్రారంభమైంది. దానికి ఇంకా టైటిల్ ఫిక్స్ కాలేదు. పవన్‌కల్యాణ్ 'ఓజీ'లో కీలకపాత్ర పోషిస్తున్నా. అన్నారు.

# 'అరుంధతి' నాకెంతో పేరు తెచ్చింది



### సౌందర్యని అలా చూస్తే ఆశ్చర్యపోతారు..: శిల్ప

తొలి తెలుగు టెలివిజన్ కథానాయిక, ఎన్నో సినిమాల్లో నటించిన చక్కటి నటి, వందల చిత్రాలకు డబ్బింగ్ చెప్పి పదికి పైగా నంది అవార్డులను సొంతం చేసుకున్నారు శిల్ప.తెలుగు సినిమాలో డబ్బింగ్ అనేది ఒక గ్రంథమైతే.. అందులో బంగారు అక్షరాలతో లిఖించగలిగిన పేజీ ఆమె సొంతం. ఆమె 'చెప్పాలని ఉంది' కార్యక్రమానికి అతిథిగా వచ్చారు. తన అనుభవాలు, జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆమె చెప్పిన విశేషాలు మీకోసం..

***తొలి తెలుగు టీవీ సీరియల్‌లో నటించడం ఎలా అనిపించింది?***

శిల్ప: నా అసలు పేరు మైత్రేయి. బాల్యం, విద్యాభ్యాసం మొత్తం హైదరాబాద్‌లోనే. నేను నటించిన తొలి సీరియల్ 'అనగనగా ఒక శోభ'. అది దూరదర్శన్‌లో టెలికాస్ట్ అయి గతేడాది అక్టోబర్‌కు 37 ఏళ్లు పూర్తయింది. అందులో హీరోగా ప్రదీప్‌ను ఎంపిక చేశారు. హీరోయిన్ కోసం 26 మంది అమ్మాయిలకు ఆడిషన్స్ నిర్వహించి నన్ను ఓకే చేశారు. ఆ సమయంలో నాకు చీరకట్టుకోవడం కూడా తెలియదు. ఇంట్లో అమ్మ ప్రోత్సహించారు. కానీ, నాన్న ఆడిషన్స్‌కు వెళ్లడానికి అంగీకరించలేదు. 'నేను సెలక్ట్ కాకపోతే మీరు చెప్పింది వింటా.. ఈ రంగంవైపు చూడను' అని నాన్నకు చెప్పి ఆడిషన్స్‌కు వచ్చా. వాళ్లు ఓకే చేశారు. అలా అందులో అవకాశం వచ్చింది.

***'అనగనగా ఒక శోభ' సీరియల్ గురించి చెప్పండి?***

శిల్ప: హిందీలో 'రజనీ' అనే సీరియల్‌ను తెలుగులో 'అనగనగా ఒక శోభ' పేరుతో తీశారు. దూరదర్శన్‌లో 13వారాలు టెలికాస్ట్ అయింది. పద్మనాభం గారు నా తండ్రి పాత్ర వేశారు. ధర్మవరపు సుబ్రహ్మణ్యం దీనికి సంభాషణలు రాశారు.

*మైత్రేయి..శిల్పగా ఎలా మారారు? మీరు చేసిన రెండో సీరియల్ ఏది?*

శిల్ప: మైత్రేయి.. అని పిలవడం కష్టంగా ఉంటుందన్నారు. ఆరోజుల్లో 'ఎస్' అక్షరంతో పేరు ఉంటే కెరీర్ చాలా బాగుంటుందని సెంటిమెంట్ ఉంది. అందుకే శిల్ప అని మార్చారు. 'అనగనగా ఒక శోభ' చివరి మూడు ఎపిసోడ్‌లు ఉండగా నాకు రెండో సీరియల్ 'బుచ్చిబాబు'లో అవకాశం వచ్చింది.

***టెలివిజన్ నుంచి సినిమా రంగానికి ఎలా వెళ్లారు?***

శిల్ప: సినిమాలు అంటే మా నాన్న అసలు అంగీకరించరని నాకు తెలుసు. అందుకే ఆ ఆలోచన కూడా రాలేదు. సీరియల్స్‌లో నా నటన మెచ్చి జంధ్యాల, కె.విశ్వనాథ్ లాంటి గొప్ప దర్శకులు సినిమాల్లో అవకాశమిచ్చారు. అలా నా దగ్గరకు వచ్చిన వాటిలో నటించాను. నేనెప్పుడూ సినిమాల్లో అవకాశం ఇవ్వమని అడగలేదు. సీరియల్స్‌కే ఎక్కువ ప్రాధాన్యమిచ్చా.

*హీరోయిన్‌గా ఎక్కువ సినిమాల్లో చేయాలని అనిపించలేదా?*

శిల్ప: ఎప్పుడూ అనుకోలేదు. నాకు చేతినిండా సీరియల్స్ ఉండేవి. పైగా హీరోయిన్‌గా చేయాలంటే వేరే ప్రాంతాలకు వెళ్లాలి. నాకు అలా వెళ్లడం కుదరదు. అందుకే ఆసక్తి చూపించలేదు. నాకు మంచి గుర్తింపు తెచ్చిన సినిమా 'ఆపద్బాంధవుడు'. అందులో నేను నటించడమే కాకుండా.. ఇద్దరికి డబ్బింగ్ చెప్పా.

***సీరియల్స్, సినిమాల్లో చేస్తూనే డబ్బింగ్ ఆర్టిస్ట్ కావాలనే ఆలోచన ఎలా వచ్చింది?***

శిల్ప: నాకు నటిగా కంటే డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా ఎక్కువ పేరు వస్తుందని జీవితంలో అనుకోలేదు. డబ్బింగ్ చెప్పాలని మా నాన్నే నన్ను ప్రోత్సాహించారు. 'అమ్మ' సినిమాలో కావ్యకు మొదట చెప్పాను. ఆ తర్వాత వరుసగా అవకాశాలు వచ్చాయి. ఒక్కోరోజు మూడు సినిమాలకు డబ్బింగ్ చెప్పిన సందర్భాలూ ఉన్నాయి. సింగిల్ టేక్‌లో చెప్పేస్తాను.

***ఇప్పటి వరకు ఎన్ని సినిమాలకు డబ్బింగ్ చెప్పారు?***

శిల్ప: వెయ్యి సినిమాల వరకు రికార్డు రాసుకున్నాను. ఆ తర్వాత రిజిస్టర్ పోయింది. 12 నంది అవార్డులు వచ్చాయి. 'పెళ్లి చూపులు' అనే సీరియల్‌లో ఒక్క ఎపిసోడ్ చేశా. దానికే నంది రావడం సంతోషాన్నిచ్చింది. నటిగా కంటే డబ్బింగ్ ఆర్టిస్ట్‌గానే ఎక్కువ నంది అవార్డులు వచ్చాయి.

*సౌందర్య పట్టుబట్టి మీతో డబ్బింగ్ చెప్పించుకునే వారట నిజమేనా?*

శిల్ప: నా కెరీర్‌లో ఎక్కువ సౌందర్య సినిమాలకే డబ్బింగ్ చెప్పా. నేను ఆవిడను కలిసింది మూడుసార్లే. వాళ్ల నాన్నగారితో ఎక్కువ పరిచయం. ఆవిడ పాత్రకు డబ్బింగ్ చెబుతున్న సమయంలో ఆయన స్టూడియోకు వచ్చి మాట్లాడేవారు. నా గొంతు వినిపిస్తే.. సౌందర్య వచ్చారా అనుకునే వారు.

***'అరుంధతి' సినిమాకు డబ్బింగ్ చెప్పాక ఏమనిపించింది?***

శిల్ప: 'అరుంధతి' నాకెంతో పేరు తెచ్చింది. జేజమ్మ పాత్రకు డబ్బింగ్ చెప్పా. ఎక్కడికైనా వెళ్తే అందులోని డైలాగులు అడిగి చెప్పించుకునేవారు. ఆ సినిమాకు నంది అవార్డు వస్తుందని నేను ఆశపడ్డాను. కానీ, రాలేదు.

***డబ్బింగ్‌లో సవాలుగా అనిపించిన పాత్ర ఏది?***

శిల్ప: 'స్వరాభిషేకం' అనే సినిమాలో విశ్వనాథ్ గారి భార్యగా ఊర్వశి నటించారు. ఆమె పాత్రకు డబ్బింగ్ చెప్పాలన్నారు. నేను వణికిపోయాను. ఊర్వశికి చెప్పొచ్చుగానీ.. విశ్వనాథ్‌గారి భార్య పాత్రకు చెప్పాలనే సరికి భయం వేసింది. అలాగే 'వీడే' సినిమాలో విలన్ పాత్రకు, 'క్షేత్రం'లో ప్రియమణికి చెప్పినప్పుడు కష్టంగా అనిపించింది. 'చూడాలని ఉంది'కు డబ్బింగ్ చెప్పాలని పిలిచారు. సౌందర్య, అంజలా ఝవేరీ ఇద్దరుంటారు. నేను అంజలా ఝవేరీకి చెప్పాలన్నారు. ఎందుకని ఆరా తీస్తే.. హిందీ హీరోయిన్స్‌కు లిప్‌సింక్ బాగా చేస్తానని దర్శకనిర్మాతలు అనుకున్నారని తెలిసింది. ఆ తర్వాత ఇండస్ట్రీలో చాలా మంది నార్త్ హీరోయిన్స్‌కు డబ్బింగ్ చెప్పా.

***ఏ హీరోయిన్‌కు డబ్బింగ్ చెప్పేటప్పుడు ఎంజాయ్ చేశారు?***

శిల్ప: సౌందర్య. ఆమె నటించిన చాలా సినిమాలు డబ్బింగ్ చెప్పాను. ఆవిడ ఆఫ్ స్క్రీన్‌లో చాలా తక్కువ మాట్లాడతారు. ఆమెను చూసిన వారు తెరపై సరదాగా ఉండే సౌందర్య.. విడిగా ఇంత సైలెంట్‌గా ఉంటారా అని ఆశ్చర్యపోతారు.

***డబ్బింగ్‌లో మీకు స్ఫూర్తి ఎవరు?***

శిల్ప: సరిత, రోజారమణి వాళ్లతో కలిసి కొన్ని సినిమాలకు డబ్బింగ్ చెప్పా. అప్పుడు వాళ్లను చూసి కొన్ని కొత్త విషయాలు నేర్చుకున్నా.

*మీకు ఆధ్యాత్మికత ఎక్కువని విన్నాం.. ఎన్ని దేవాలయాలకు వెళ్లారు?*

శిల్ప: భారతదేశంలో ఉన్న దేవాలయాలన్నీ చూడాలని నాకు కోరిక. ఇప్పటికి చాలా చూశాను. కొంచెం సమయం దొరికినా నేను గుడికి వెళ్తాను. హిమాలయాలకు దగ్గరగా ఉన్న గుడులన్నీ చూసేశాను.

# మంచోడి ముసుగులో ముంచేశాడు!

- నాడు సుల్తాన్ పంచన చేరి కోట్లు వెనకేసిన వైనం
- నిన్నామొన్నటిదాకా అజేయుడి అండతో 'విజయ'యాత్ర
- ఆది నుంచీ అక్రమాల్లో ఆయనది అందెవేసిన చెయ్యే
- అలాంటోడే కావాలి..! ఏరికోరి ఎంపిక చేసిన నాటి అమాత్యులు
- తొలి సుడా చైర్మన్ పదవికి మాయని మచ్చ తెచ్చిన 'బ(రొ)చ్చు'
- 'రియల్' ఆసరాగా అజయ్ అండదండలతో కోట్లకు పడగెత్తిన విజయ్



ఉమ్మడి ఖమ్మం జిల్లా స్పెషల్ కరస్పాండెంట్

కోల మొఖం.. ఎంతో నెమ్మదితనం.. మనిషిని చూడగానే చాలా సున్నిత మనస్కుడు అనిపించేలా బాడీ లాంగ్వేజ్.. అబ్బ చాలా మంచోడు అనిపించేలా అతి వినయం.. నోట్లో వేలు పెడితే కోరుకుతాడా.? అనే అనుమానం కలిగేలా అమాయక చూపులు.. ఇవన్నీ కలబోస్తే మరెవరో కాదండోయ్..! నిన్న మొన్నటిదాకా "సుడా" చైర్మన్ గా పదవి వెలగబెట్టిన ఘనుడు బచ్చు విజయ్. మనిషిని చూసి అతని క్యారెక్టర్ ని అస్సలు అంచనా వేయకూడదని పెద్దలు చెబుతుంటారు. "బచ్చు" గురించి తెలుసుకున్నాక ఈ మాటలు నూటికి నూరు పాళ్ల నిజమని అర్థమవుతుంది. అన్నేసి అక్రమాల పాముల పుట్ట ఈ విజయ్.. ఆయన చరిత్ర పుటలు తిరగేస్తే ఔరా..! అనాల్సిందే. "అక్కున చేరడం.. అందినకాడికి నొక్కేయడం.." ఇది బచ్చుకి వెన్నతో పెట్టిన విద్య. అందుకే "సుడా" ఉన్నంత కాలం చైర్మన్ పదవికి చెరిగిపోనంత మచ్చ మిగిల్చాడు ఈ అక్రమాధీశుడు.

యూనిస్ సుల్తాన్..! కాస్తంత రాజకీయ పరిజ్ఞానం ఉన్న ఎవరికైనా టక్కున గుర్తొచ్చే పేరు ఇది. ఖమ్మం మాజీ ఎమ్మెల్యే అయిన సుల్తాన్ వద్ద ఆంతరంగిక వ్యవహారాలు నెరిపిన ఘనుడు బచ్చు విజయ్. అన్నెంపుణ్యం ఎరుగని మచ్చలేని మనిషి యూనిస్ సుల్తాన్. కల్మషం, కపటం అనే పదాలకు అర్థమే ఎరుగని మనిషి ఆయన. అలాంటి వ్యక్తి దగ్గర పర్సనల్ పనులు చక్కబెట్టే ఉద్యోగం చేసిన బచ్చు నమ్మకస్తుడిలా నటిస్తూ కోట్లు గడించినట్లు ఆరోపణలున్నాయి. అమాయకత్వాన్ని ఆస్కార్ స్థాయిలో నటిస్తూ సుల్తాన్ వద్ద భారీగానే దండుకున్నట్లు బచ్చు సన్నిహితులే చర్చించుకుంటున్న సందర్భాలున్నాయి. రాజకీయాల్లో పెద్దగా కాకలు తీరిన నాయకుడు కాకపోవడంతో బచ్చు ఎలా చెబితే సుల్తాన్ అలా "జీ హుజూర్" అన్నట్లు రాజకీయ చర్చ జరిగింది. ఫలితంగా ఆయన వద్ద ఉన్నన్ని రోజులు "బచ్చు" ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగిపోయినట్లు స్పష్టమవుతోంది. దీంతో ఎమ్మెల్యేగా సుల్తాన్ కొనసాగిన సమయంలో షాడోగా వ్యవహరిస్తూ కోట్ల రూపాయలు దండుకున్నట్లు గుసగుసలు వినిపించాయి.

### ఆనక పువ్వాడకు అత్యంత సన్నిహితుడిగా..

సుల్తాన్ ను పీల్చి పిప్పి చేసిన బచ్చు ఆ తర్వాత అధికార టీఆర్ఎస్ పార్టీలో చేరి ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్న పువ్వాడ అజయ్ కుమార్ కు జేబులో మనిషిలా అవతారమెత్తాడు. మంచి తనాన్ని, అమాయకత్వాన్ని కలబోసి నటించడంలో మెగాస్టార్ ను ఆశ్చర్యపరిచేలా మెలుగుతూ అజయ్ దగ్గర భారీగానే మార్కులు కొట్టేశాడు. ఈక్రమంలో "స్తంబాద్రి అర్బన్ డెవలప్మెంట్" ఏర్పడిన తర్వాత చైర్మన్ గా ఎవరిని నియమించాలన్న ప్రశ్న ఉత్పన్నం కాకముందే తనపైకి అమాత్యుని దృష్టి మళ్లేలా బచ్చు వేసిన కార్యాచరణ ఫలితాన్నిచ్చింది.

### మహా బ(రొ)చ్చు..

టీఆర్ఎస్ పార్టీ రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఆక్రమణలు, భూ కబ్జాలు, అక్రమ కేసులు, బెదిరింపులు, అన్యాయాలు పెచ్చురిల్లిపోయాయి. వీటికి కేర్ ఆఫ్ అడ్రస్ గా ఆ పార్టీ పాలన మారిపోయింది. ఈక్రమంలో ఖమ్మం నడిబొడ్డున జరగని అక్రమాలు అంటూ లేవు. క్షేత్ర స్థాయిలో కొందరు కార్పొరేటర్లు చేసిన ఆగడాలతో పార్టీ భ్రష్టు పట్టింది. వీటికి తోడు మంత్రి అనుయాయుడిగా పేరున్న బచ్చు విజయ్ కుమార్ సుడా చైర్మన్ హోదాలో కనిపించని సైలెంట్ దోపిడీకి పాల్పడ్డారు. ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల వద్ద కోటాను కోట్ల డబ్బులు గుంజినట్లు ఆరోపణలున్నాయి. ఎక్కడైనా కొత్త వెంచర్ ప్రారంభమవుతుందంటే ఈయనకు పండగే. తన అనుచరగణాలైన ఒకరిద్దరు సుడా డైరెక్టర్లను పంపించి వసూళ్లకు పాల్పడటం నిత్య కృత్యంగా మలచుకున్నాడు. అనుమతుల పేరిట ముక్కు పిండి మరీ వసూలు చేసే డబ్బులకు ఇక లెక్కేలేదు. ఏడాది కిందట ఖమ్మంలో ఓ రియల్టర్ ను ఏకంగా రూ.కోటి డిమాండ్ చేసినట్లు తెలిసింది. దీంతో అవాక్కయిన ఆ వ్యాపారి కళ్లావేళ్లా పడి రూ.80 లక్షలు ముట్టజెప్పినట్లు ప్రచారం జరిగింది. ఇలా వ్యాపారుల వద్ద అందినకాడికి దోచుకున్న బచ్చు పార్టీ పరువును నడి బజార్లో నిలబెట్టి రొచ్చు, రొచ్చు చేశారు. ఇవన్నీ మంత్రి అజయ్ కుమార్ దృష్టికి వచ్చినప్పటికీ ఎలాంటి మార్పు లేకపోవడం విస్మయం కలిగించింది. ఒక దశలో సుడా చైర్మన్ ను మారుస్తారన్న ప్రచారం జరిగినప్పటికీ మంత్రి అనుంగ నాయకుడు కావడంతో ఆరోపణలన్నీ గాలికొదిలేసి సర్దుకుపోయినట్లు తెలుస్తోంది.

### తిన్న డబ్బులు కక్కాల్సిందే..?

నాటి మంత్రి అజయ్ కుమార్ ఆత్మీయ నాయకుడిగా బ(రొ)చ్చు చేసిన అక్రమ వసూళ్లు అన్నీ ఇన్నీ కావు. కాగా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలవ్వడంతో బచ్చు ఆగడాలు ఒక్కొక్కటిగా బయటికి రావడం మొదలైంది. దీంతో బాధితులందరూ ఏకతాటిపైకి వచ్చి తాము చెల్లించిన సొమ్ము రికవరీకి పట్టు పట్టడం మొదలు పెట్టారు. గతంలో తన అక్రమాలు, ఆగడాలకు వెన్నుదన్నుగా నిలిచిన మంత్రి అజయ్ సైతం ఓడిపోవడంతో బచ్చు ఒంటరయ్యారు. ఇదే సరైన సమయంగా భావించిన వ్యాపారులు మింగిన సొమ్ములు కక్కాల్సిందేనని బచ్చుపై ఒత్తిడి పెంచారు. దీంతో చేసేదేమీ లేక కొందరికి ఎమౌంట్ సెటిల్ చేసినట్లు తెలుస్తోంది. కాగా ఇంకా రావాల్సిన సొమ్ములు కోట్లల్లోనే ఉన్నాయంటే వెంచర్ల అనుమతుల పేరుతో ఎన్ని సొమ్ములు గుంజారో అంతు చిక్కని పరిస్థితిగా మారింది. సుడా మాటున జరిగిన అక్రమాల్లో పై స్థాయి నేతల నుంచి కింది స్థాయిలో చోటామోటా నాయకుల వరకు ఎవరికి ఎంత మామూళ్లు అందాయో అనే అంశంపై నగరంలో చర్చ జరుగుతోంది.

# కాళేశ్వరం అవినీతిపై సీబీఐతో విచారణ జరపాలి

- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ డిమాండ్



**హైదరాబాద్, జనవరి 7 (జనంసాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐతో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలోనే అతిపెద్ద కుంభకోణం కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిందని, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు సీబీఐ విచారణ కోరిన కాంగ్రెస్.. ఇప్పుడెందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. జ్యూడిషియల్ ఎంక్వయిరీతో కాలయాపన చేయాలని చేస్తోందని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై లక్ష కోట్లకు అంచనాలు పెంచి... వేలకోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే గత ప్రభుత్వం తెచ్చిన జీవో రద్దుచేసి వెంటనే సిబిఐ తో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహార శైలి చూస్తుంటే కెసిఆర్ ను కాపాడాలని చూస్తున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. గతంలో సిబిఐ విచారణ జరిపించాలంటూ చెప్పి.. సీఎం కుర్చీ ఎక్కగానే మాట మార్చారని అన్నారు. ప్రాజెక్ట్ రీడిజైన్ పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా ప్రాజెక్ట్ వ్యయాన్ని సుమారు రూ.63,000 కోట్ల నుండి రూ.1.50 లక్షల కోట్లకు పెంచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జర్పించడం కంటే సిబిఐ విచారణ జరిపిస్తే నిజ నిజాలు బయటపడతాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దఎత్తున అవినీతికి పాల్పడిందని గతంలో రేవంత్ రెడ్డి ఆరోపించారని, కాళేశ్వరం ప్రాజెక్టు పైన అవినీతి జరిగిందన్న ఆరోపణల పైన సి.బి.ఐ విచారణ జరిపించాలని కోరుతూ గతంలో సీఎం రేవంత్ రెడ్డి అనేక మార్లు కోరారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర మంత్రులను విమర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు నిశ్శబ్దంగా ఎందుకున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ, కాళేశ్వరం నిర్మాణం తదితర కుంభకోణాలపై దర్యాప్తు చేయించడంలో కాంగ్రెస్ జాప్యం చేస్తోందని, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై 2019 జూన్ తరువాత ప్రాజెక్టులో లోపాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయని, 2020 జూలై 9న భూపాలపల్లి జిల్లాలోని గ్రావిటీ కెనాల్ గోడ సిమెంట్ పెచ్చులూడాయని, లక్ష్మీ పంపుహౌస్ నుంచి ఆరు కిలో మీటర్ల దూరంలో గ్రావిటీ కెనాల్‌కు ఎడమవైపు సిమెంట్ సీలింగ్ పెచ్చులు ఊడిపోయాయని తెలిపారు. 2022 జూలై 14న గోదావరిలో వచ్చిన భారీ వరదలకు కాళేశ్వరం సమీపంలోని లక్ష్మీ పంపుహౌస్, అన్నారం పంపుహౌస్ నీట మునిగాయని, పంపుహౌ స్‌ల నీట మునుగకు ప్రధాన కారణం నిర్మాణంలో నాణ్యత, డిజైన్ లోపమే అనే ఆరోపణలు ఉన్నాయని, వీటిన్నింటిపై సమగ్రంగా విచారణ జరగాలంటే సీబీఐకి అప్పగించాలని సూచించారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



- ఇందిరా పార్కు వద్ద ఆటో కార్మికుల ధర్నా
- ప్రతి ఆటో కార్మికునికి నెలకు రూ.15000 ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్, జనవరి 7 (జనంసాక్షి) :** ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని టిఏటియు రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ ఆటో కార్మికులు టిఏటియు ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద ధర్నా చేపట్టారు. బిఆర్టియు అనుబంధ తెలంగాణ ఆటో అండ్ మోటార్ ట్రేడ్ యూనియన్ (టిఏటియు) రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం వల్ల రాష్ట్రంలో 20 లక్షల మంది ఆటో డ్రైవర్లు జీవనోపాధి కోల్పోయారని తెలిపారు. ఆటో డ్రైవర్ ప్రతిరోజు వెయ్యి నుంచి 1500 రూపాయలు సంపాదించుకునేవారని పేర్కొన్నారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల ఆటోలలో ప్రయాణించడం లేదని, అందుకని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ డ్రైవర్ కు రోజుకు 500 చొప్పున నెలకు 15000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మోటార్ కార్మికులకు ఈఎస్ఐ తో కూడుకున్న సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రూప్ సింగ్, మాజీ కార్యదర్శి నారాయణ, ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం బాల నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ పాండు నాయక్, ఉపాధ్యక్షులు శాతం రమేష్, సిటీ అధ్యక్షులు నిరంజన్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ దయ్యాల దాసు, సహాయ కార్యదర్శి చంద్రమౌళి, స్కూల్ వ్యాన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ సాయి కుమార్ తదితులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల కష్టానికి ప్రతిఫలమే జిహెచ్ఎంసీకి జాతీయ అవార్డు గుర్తింపు

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 7 (జనంసాక్షి) :** స్వచ్ఛ సర్వేక్షణ్-2023 లో జాతీయ అవార్డుకు ఎంపిక కావడం హర్షణీయమని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. జనవరి 11న న్యూఢిల్లీలో కేంద్ర గృహ పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ ద్వారా జాతీయ స్థాయి అవార్డు ను ప్రకటించనున్న నేపథ్యంలో జిహెచ్ఎంసీకి ఇన్విటేషన్‌ను పంపించిందని ఆమె తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ -2023 అవార్డు లో భాగంగా ఒక లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరానికి (అంతర్జాతీయ స్థానం), ఒక లక్ష కంటే తక్కువ ఉన్న జనాభా సిటీ (నగర, జోనల్ ర్యాంకింగ్) లో ఎంపిక చేసి అవార్డు ప్రదానం చేస్తారని, జిహెచ్ఎంసి వాటర్ ప్లస డ్రైయిన్స్ నుండి వేస్ట్ వాటర్ పర్యావరణానికి హాని కలిగించకుండా ఎస్‌టిపిల ద్వారా శుద్ధి చేసి బయటకు పంపించనున్నారని ఆమె తెలిపారు. రెండు సంవత్సరాల నుండి వాటర్ ప్లస్ సిటీ గా మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ సర్టిఫై చేసి త్రీ స్టార్ హోదాను కల్పిస్తోందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సర్వేక్షణ్ -2023 లో గార్బేజ్ ఫ్రీ సిటీలో ఇదివరకు త్రీ స్టార్ సిటీ ర్యాంకింగ్ జాబితాలో ఉండగా తాజాగా 5 స్టార్ రేటింగ్ పొందనుందని వివరించారు. జిహెచ్ఎంసి స్వచ్ఛ సర్వేక్షణ్ కింద 2015 నుండి 2022 వరకు 10 లక్షల జనాభా కంటే ఎక్కువ సిటీ జాబితాలో ర్యాంకింగ్ సాధించిందని, స్వచ్ఛ సర్వేక్షణ్-2018 లో గ్రేటర్ హైదరాబాద్ కు బెస్ట్ స్టేట్ క్యాపిటల్ అవార్డు పొందిందని గుర్తు చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2019లో బెస్ట్ మెట్రో సిటీ అవార్డు దక్కిందని, ఇదే సంవత్సరంలో ఓడిఎఫ్ పొందిందని, 2019 సంవత్సరంలో జిహెచ్ఎంసి స్వచ్ఛత ఎక్సలెన్సీ అవార్డును పొందిందని, స్వచ్ఛ సర్వేక్షణ్-2020 లో బెస్ట్ మెగా సిటీ, ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ అవార్డు పొందిందని, 2021 సంవత్సరంలో బెస్ట్ సెల్ఫ్ సస్టైనబుల్ మెగా సిటీ అవార్డు ను పొందడం ద్వారా త్రీ స్టార్ హోదాను పొందిందని. ఇదే సంవత్సరంలో వాటర్ ప్లస్ సర్టిఫికెట్ ను మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ అఫైర్స్, హౌసింగ్ ద్వారా పొందిందని తెలిపారు. 2022 సంవత్సరంలో గార్బేజ్ ఫ్రీ సిటీ కింద త్రీ స్టార్ హోదా సాధించిందని, తిరిగి ఈ సంవత్సరం కూడా రీ-సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకుందని తెలిపారు. జిహెచ్ఎంసి కు జాతీయ అవార్డు రావడం చాలా సంతోషకరమని అలాగే పారిశుద్ధ కార్మికులు కష్టపడి నగరానికి పరిశుభ్రంగా ఉంచడం వల్లే వాళ్ల కృషికి ప్రతిఫలం అని అందుకు ఈ అవార్డు జిహెచ్ఎంసికి లభించిందని డిప్యూటీ మేయర్ హర్షం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసిలో పనిచేసిన శానిటేషన్ సిబ్బందికి, అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# బోరబండ ఇబ్రహీం ఖాన్ ఇంటికి కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 7 (జనంసాక్షి) :** తన ఇంటికి వచ్చి ఆతిథ్యం స్వీకరించాలని కోరిన బోరబండకు చెందిన ఇబ్రహీం ఇంటికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. జనవరి 2న నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బోరబండకు చెందిన ఇబ్రహీంఖాన్ కేటీఆర్‌కు ట్విట్టర్ వేదికగా జనవరి 2న శుభాకాంక్షలు తెలియజేశారు. పది సంవత్సరాలుగా భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఆధ్వర్యంలో పగలు రాత్రి అనే తేడా లేకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం అద్భుతమైన పని చేశారని ఇబ్రహీం ఖాన్ కేటీఆర్ కి తన ట్వీట్ లో తెలిపారు. దురదృష్టవశాత్తు టిఆర్ఎస్ ఎన్నికల్లో గెలవలేదని అయితే ఈ ఐదు సంవత్సరాల కాలం ఒక సినిమాలో ఇంటర్వెల్ మాదిరి గడిచిపోతుందని ఇబ్రహీం ఖాన్ పేర్కొన్నారు. 10 సంవత్సరాల పాటు రాష్ట్రానికి అందించిన సేవలకు ప్రతిగా తన ఇంట్లో ఆతిథ్యం స్వీకరించాలని కోరారు. బోరబండ లో గాజుల దుకాణం నడిపే ఇబ్రహీం ఖాన్ తన ఇంటికి విచ్చేయాలని కేటీఆర్ కి తన ట్వీట్ లో విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీం ఖాన్ శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపిన కేటీఆర్ తనకు ఆయన అందించిన ఆహ్వానానికి ధన్యవాదాలు తెలిపారు. ఇబ్రహీంఖాన్ ఇంటికి వస్తానని ఇచ్చిన మాట మేరకు ఆదివారం కేటీఆర్ బోరబండలోని ఇబ్రహీం ఖాన్ ఇంటికి వెళ్లారు. ఆయన ఇంటికి వెళ్లిన కేటీఆర్ కు ఇబ్రహీం ఖాన్ సాదరంగా కుటుంబ సమేతంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఇబ్రహీం ఖాన్ కుటుంబ సభ్యులతో కలిసి బిర్యానీ తిన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీం ఖాన్ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కేటీఆర్ తనకు ఆతిథ్యం ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇబ్రహీం ఖాన్ పిల్లలకు ఉన్న మూగ చెవుడు కోసం అవసరమైన చికిత్స అందించేందుకు కేటీఆర్ ముందుకు వచ్చారు. ఒక సాధారణ పౌరుడు తమ ప్రభుత్వ సేవలకు గుర్తింపుగా తన ఇంటికి ఆహ్వానించడం తనకు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. ప్రజా జీవితంలో ఇలాంటి సంఘటనలు మరింత నిబద్ధతతో ప్రజల కోసం కష్టపడేలా స్ఫూర్తినిస్తాయని కేటీఆర్ ఈ సందర్భంగా అన్నారు. మంత్రి కేటీఆర్ వెంట స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తో ఉన్నారు. కేటీఆర్ బోరబండ కి రావడంతో వందల మంది ప్రజలు, అభిమానులు పార్టీ కార్యకర్తలు ఇబ్రహీంఖాన్ ఇంటి వద్ద గుమికూడారు.

# ప్రతి పేదవాడి అండ కాంగ్రెస్ జెండా

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, జనవరి 07 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేద బడుగు బలహీన వర్గాలకు అండదండలందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేసేది కాంగ్రెస్ జెండా మాత్రమేనని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ మేరకు మియాపూర్ డివిజన్ పరిధి స్టాలిన్ నగర్ లో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, నియోజకవర్గంలో పరిధి ప్రతి నిరుపేదకు అన్ని రకాలుగా సహకరిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడతానని అన్నారు. తాను పుట్టి పెరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గమంటే తనకెంతో అభిమానమని, నియోజకవర్గ అభివృద్ధికి తన సర్వశక్తులు ఒడ్డి ముందుకు సాగుతానని వాలిదాసు ధీమాను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్టాలిన్ నగర్ లోని బస్తిపెద్దలు, స్థానిక ప్రజలతో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి ఆ ప్రాంత అభివృద్ధికై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజాపాలనకు నిదర్శనంగా, పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పరిపాలనను సాగిస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని తెలిపారు. స్టాలిన్ నగర్ బస్తీలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి ఒక్కోటిగా పరిష్కారం చూపే విధంగా ముందుకు సాగుతానని జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు. స్థానికంగా ఇళ్ల పట్టాలు, మంజీర పైప్ లైన్, నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలపై దృష్టిని సారించి ప్రభుత్వ పెద్దల ద్వారా వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి మార్గం కనుగొంటానని స్థానిక బస్తివాసులకు ఆయన హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఇలియస్ షరీఫ్, సాంబశివరావు, మడిమిట్టి కృష్ణ, భాస్కర్ గౌడ్, రామచందర్, రమేష్, ప్రభాకర్, శంకర్, సాయి, రమేష్, రవి కుమార్, ఆసిఫ్, అరుణ్, సాయి కుమార్ గౌడ్, వేణు, రాజు, ప్రదీప్, రాంబాబు, సురేష్, నవీన్, ప్రవీణ్ కుమార్, ఉదయ్, వెంకట్, మహిళలు కవిత, గీత, విజయలక్ష్మి, వాసవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగురు సభ్యుల కిడ్నాప్ ముఠా అరెస్ట్

- సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సంచలనం




**శేరిలింగంపల్లి, జనవరి 7 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఒక కిడ్నాప్ ముఠా అరెస్టు కావడం నగరంలో సంచలనంగా మారింది. సైబరాబాద్ కమిషనరేట్ మాదాపూర్ జోన్ అడిషనల్ డిసిపి నంద్యాల నరసింహారెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం... నగరంలోని అత్తాపూర్ లో నివాసముండే గంజి పోగుల సురేష్ అలియాస్ సూర్య అలియాస్ సూరి(31) 16 సంవత్సరాలప్పటినుండే జల్సాలకు అలవాటు పడి నేర ప్రవృత్తిని పెంపొందించుకున్నాడు. సులువుగా డబ్బు సంపాదించే క్రమంలో దొంగతనాలు, కిడ్నాప్ లను మార్గంగా ఎంచుకొని లావిష్ లైఫ్ ను అనుభవిస్తున్నాడు. ఈ క్రమంలో తాను ఎంచుకున్న నేర సామ్రాజ్యంలో తోడ్పాటు అందించడానికి మరో నలుగురి సభ్యులను సమీకరించి ముఠాగా ఏర్పాటు చేసుకున్నాడు. ఇందులో ప్రధానంగా కృష్ణాజిల్లా పెనమలూరు కు చెందిన చెఫ్ బల్లిపార వెంకటకృష్ణ (28), గుంటూరు జిల్లా మాచర్ల కు చెందిన గుర్రం నిఖిత, హైదరాబాద్ మెహిదీపట్నం ప్రాంతానికి చెందిన రామగల్ల రాజు అలియాస్ లడ్డు(20), మెహదీపట్నం లో నివాసం ఉంటూ కూరగాయల వ్యాపారం నిర్వహించే షిండే రోహిత్(19) ఉన్నారు. వీరంతా వ్యసనాలకు అలవాటు పడి జల్సా జీవితం గడపడానికి తెలిసిన వారిని కిడ్నాప్ చేయడం, వారి కుటుంబ సభ్యుల ద్వారా పెద్ద మొత్తంలో డబ్బులు గుంజడం అలవాటుగా మార్చుకున్నారు. ఈ క్రమంలోగంజి పోగుల సురేష్ కు కొంత డబ్బు అవసరమై బల్లిపార వెంకటకృష్ణను అప్పు అడగగా తాను కూడా సురేష్ కి బంధువైన గుర్రం నికితను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నానని, ఎందుకు తనకు కూడా పెద్ద మొత్తంలో డబ్బు అవసరం ఉందని మనసులోని మాటను చెప్పాడు. దీంతో సురేష్, వెంకటకృష్ణ గుర్రం నిఖితతో ఆలోచన చేసి ఆమె సమీప బంధువు గుర్రం సురేందర్ ను కిడ్నాప్ చేసి పెద్ద మొత్తంలో డబ్బులు ఆగాలనుకున్నారు. ఈ క్రమంలో ఈనెల 4వ తేదీన తనకు కొంచెం అత్యవసర పని పడిందని, మాట్లాడాల్సిన అవసరం ఉందని నమ్మించిన నికిత తన సమీప బంధువు గుర్రం సురేందర్ ను ఖాజాగూడ ప్రాంతానికి రప్పించి మాటలలో పెట్టి పథకం ప్రకారం కిడ్నాప్ చేయడం జరిగింది. అనంతరం సురేందర్ భార్యకు ఫోన్ చేసిన కిడ్నాపర్లు రెండు కోట్లు డిమాండ్ చేయడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. దీంతో వీరిపై నిగా పెట్టిన రాయదుర్గం పోలీసుల విషయాన్ని తెలుసుకున్న గంజి పోగుల సురేష్, వెంకటకృష్ణ, గుర్రం నికిత ఒక పథకం ప్రకారం గుర్రం సురేష్ కారును తీసుకొని కడ్తాల నుండి శ్రీశైలం వైపు వెళ్తుండగా మార్గమధ్యంలో ఆత్మకూర్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు కనిపించడంతో కంగారుపడి గుర్రం సురేందర్ వాహనంతో చెక్పోస్ట్ ను ఢీ కొట్టి కిడ్నాప్ అయిన సురేందర్ ను, అతని వాహనాన్ని అక్కడే వదిలి సురేష్, వెంకటకృష్ణ, నికితలు పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించడంతో తీగలాగితే డొంకంతా కదిలినట్టు విషయం మొత్తం బయటికి వచ్చింది. దీంతో రాయదుర్గం పోలీసులు శనివారం గంజి పోగుల సురేష్, బల్లిపార వెంకటకృష్ణ, గుర్రం నిఖిత, రామగల్ల రాజు, షిండే రోహిత్, వీరికి సహకరించిన కడ్తాల్ కు చెందిన చందు, అత్తాపూర్ కు చెందిన వెంకట్ లను అదుపులోకి తీసుకొని న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి ఆదివారం రిమాండ్ కు తరలించారు. వారి వద్ద నుండి రెండు కార్లను, రెండు ద్విచక్ర వాహనాలను, 7 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని అడిషనల్ డిసిపి నంద్యాల నరసింహారెడ్డి వివరించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105